వారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 170 పేజీలు: 12 వెల: 6.50

వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన!
హెచ్-1 బి వీసా జారీలో సవరణలు
9లో

# ఆగస్టు నుంచి కొత్త పట్టా పుస్తకాలు

## అభ్యంతరం లేని నివాసస్థలాలకు డిసెంబరులోగా క్రమబద్ధీకరణ

## 2027 డిసెంబరుకు రీ సర్వే 2.0

## అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు: సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,జూలై 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిపెడతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆ దిశలో చంద్రబాబు కీలకంగా రెవెన్యూ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజల నుంచి వచ్చే అభ్యర్ధన పత్రాల్లో భూసమస్యలు అధికారంగా ఉంటున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఆ పరిస్దితి ఇకపై ఉండకూడదని సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి రెవెన్యూ అంశాలపై సిఎం చంద్రబాబు కీలకంగా వర్చువల్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా నిర్వహించిన సమావేశంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయడు అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు.గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు.

సమస్యలు, ప్రజలఅర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కులధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్‌కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి" అన్నారు.. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను >>2



# నేటినుంచి వర్షాకాల పార్లమెంటు

## 8బిల్లులు ఆమోదించే అవకాశం

## సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్ర మంత్రుల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, జూలై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షం అధికారపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. ఇరువైపులా వాడివేడిగా విమర్శలుప్రతివిమర్శలతోనే సాగినక్రమంలో వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలని మంత్రి జెపినడ్డా కోరారు. అలాగే ఈపార్లమెంటు సమావేశాల్లోనే ఎనిమిది ప్రత్యేక బిల్లులను ఆమోదింపచేసుకునేందుకు ఎన్డీయే పక్షం కసరత్తులుచేస్తుంటే విపక్షాలు మాత్రం తమ >>2



# కృష్ణమ్మ పరవళ్లు

### శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద

### సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై20:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో శ్రీశైలం జలాశయం నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల,సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,38,841 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 67,488 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి పోతి రెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరద పోటు త్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కు వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు. శ్రీశైల జలాశయం ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అధికారులు తెలిపిన లెక్కల వివరాల ప్రకారం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం జలాశయంలో 882.70 అడుగులు ఉన్నాయి. జలాశయంలో నీటి సామర్థం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో >>2

# రాజమండ్రి జైలుకు మిధున్ రెడ్డి

## ఆగస్టు 1 దాకా రిమాండ్

## లిక్కర్ స్కాంలో ఎసిబి కోర్టు ఆదేశాలు

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించనున్నారు. ఇప్పటివరకు అరెస్టయిన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యంకేసులో ఇరువైపు న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి మిథున్ రెడ్డికి రిమాండ్ విధించారు. సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఎసిబి కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్ రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరఫు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై >>2





ఈ నెల 13న అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ

# రాక్ ఫిల్! ఎర్త్‌డ్యామ్?

- అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్
- నిపుణుల కమిటీ సిఫారసు
- 30 యేళ్ల క్రితం నిర్మించిన డయాఫ్రంవాల్ భద్రమేనా?

**రాజంపేట, జూలై 20, ప్రభాతవార్త:** నదీ గర్భంలో ఏనుగులు దూరే అంతటి సొరంగాలు ప్రాజెక్టు నిర్మాణానికి ఇది పెద్ద అవరోధం. దేశ విదేశాల నుంచి ఎందరో నిపుణులు వచ్చారు. అమెరికా నుంచి ఓ ఇంజనీరింగ్ నిపుణుడు కూడ ఈ ప్రాజెక్టును సందర్శించారు. అందరూ నిపుణులు పరిశీలించిన తర్వాతే సుమారు 52ఏళ్ల క్రితం ప్రాణం పోసుకున్న కడప జిల్లా రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టును ఎలాంటి సమస్య లేకుండా 1999నాటికి కేవలం 50కోట్ల వ్యయంతో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి చేశారు. ఆసియా ఖండంలోనే ఎర్త్ డ్యాంలో గ్యాలరీ ఉన్న ఏకైక ప్రాజెక్ట్ ఇదే. అలాంటి ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గత వైఎస్సార్సీ సర్కార్ హయాంలో పోలవరం ప్రాజెక్టు డయా ఫ్రం వాల్ దెబ్బతినడంతో ఇదే విధంగా జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ చేసినట్లుగానే ఇక్కడ కూడ అదే విధానాన్ని అమలు చేయడానికి అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నిపుణుల కమిటీలో సభ్యునిగా వచ్చిన పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రమేష్‌కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిపుణుల కమిటీ త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న నేపథ్యంలో 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.. ఉమ్మడి కడప జిల్లాలో చెయ్యేరు నదిపై అన్నమయ్య ప్రాజెక్టును 2.24 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. ఈ ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం నాటి డిజైన్ ప్రకారం 1.85లక్షలు. అయితే అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయినప్పుడు 2021 నవంబర్ 19న చెయ్యేరు నదికి భారీ వరదలు వచ్చినప్పుడు వచ్చిన ఇన్‌ఫ్లో 4 నుంచి 5లక్షలు అని అధికారులు చెబుతున్నారు. 2003లో కూడ ఒక ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడం, 2019లో కూడ ఇలాంటి ఘటనే చోటు చేసుకోవడం. 2021లో ఏకంగా అధికారుల నిర్లక్ష్యమో, ప్రకృతి వైపరిత్యమో తెలియదు కానీ ఏకంగా ఎర్త్ డ్యామే కొట్టుకుపోయింది. ఈ వరుస ఘటనల నేపథ్యంలో మరోసారి ఈ ప్రాజెక్టుకు ఇలాంటి ఉపద్రవం రాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీలో పోలవరం చీఫ్ ఇంజనీర్ (కేంద్ర జలసంఘం నిపుణుడు) రమేష్ కుమార్, విశ్రాంత హైడ్రోమెకానికల్ ఎక్స్‌పర్ట్ కే.సత్యనారాయణ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశ్రాంత డైరెక్టర్ జనరల్ >>2



# బంగాళాఖాతంలో అల్పపీడనం మరో ఐదు రోజులు భారీవర్షాలు

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఈ నెల 24వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్లవేగంతో ఈదురుగాలులు వీయొచ్చని పేర్కొంది. సముద్రం అలజడిగా మారుతుందనే అంచనాల నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ సూచించారు. రాష్ట్రంలో ఆదివారం, సోమవారం పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిల్చోవద్దని హెచ్చరించారు. నేడు అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో >>2

# విజయవాడ ఎయిర్‌పోర్టువద్ద ఎయిర్ ఇండియా విమానం చక్కర్లు

**విజయవాడ, జూలై 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణాజిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గన్నవరంలో దాదాపు రెండు గంటలుగా ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో స్థానిక వాతావరణం పూర్తిగా మారిపోయింది. దాంతో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో హైదరాబాద్‌నుంచివచ్చిన ఇండిగోవిమానం ల్యాండ్ కావాల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించక పోవడంతో.. సదరు విమానం గాలిలో చక్కర్లు కొట్టింది. ఢిల్లీ నుంచి గన్నవరంలో దిగాల్సిన ఎయిర్ ఇండియా విమానం సైతం తిరువూరు, విస్సన్నపేట పరిసర ప్రాంతాల్లో గాలిలో చక్కర్లు కొట్టింది. దీంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందారు. వాతావరణం అనుకూలించకుంటే.. సదరు విమానాలను విశాఖ లేదా రాజమండ్రిలో ల్యాండ్ అయ్యేలా పౌర విమాన యాన సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. అక్కడి వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై వారు ఆరా తీశారు. ఈ రెండు ఎయిర్ పోర్టుల్లో ఎక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నా.. అక్కడ వీటిని లాండింగ్ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. తిరుపతి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం నుంచి ఆదివారం ఉదయం హైదరాబాద్ బయలుదేరి వెళ్లాల్సిన ఇండిగో విమాన సర్వీసును సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సర్వీసు సాయంత్రం నడుపుతామని ప్రయాణికులకు హామీ ఇచ్చింది. ఆదివారం రాత్రి 7.40 గంటలకు ఇండిగో విమాన సర్వీసును సంస్థ ఏర్పాటు చేసింది. అయితే ఈ విమానం టేకాఫ్ అయిన వెంటనే వాతావరణ పరిస్థితులు ఏ మాత్రం అనుకూలించక పోవడంతో.. విమానాన్ని రేణిగుంట ఎయిర్ పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో ఇండిగో సంస్థపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# యాక్సిస్ బ్యాంక్‌లో భారీ స్కామ్

## 56 మంది పేర్లతో రూ. 10.6 కోట్లు దోపిడి

**ముత్తుకూరు (నెల్లూరు), జూలై 20, ప్రభాతవార్త:** ముత్తుకూరులో 10కోట్ల 60లక్షల రూపాయలు యాక్సిస్ బ్యాంకులో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో కేటుగాళ్లు కీలక పాత్ర వహించారు. అమాయక గిరిజనులకు లోన్లు ఇప్పిస్తామని సుమారుగా 56 మంది పేర్లతో రుణాలు తీసుకుని కాజేసారు. ఫేక్ కంపెనీ ఏర్పాటు చేసి అందులో గిరిజనులను ఉద్యోగులుగా చూపించి వారి పేరు మీద అప్పై చేయించి చేసినవ్యక్తులు ఫేక్ కంపెనీలో ఆరు నెలలు పాటు గిరిజనులకు >>2

# అన్యమత ఉద్యోగులపై ఏవీ చర్యలు?

## భగ్గుమంటున్న టిటిడి ఉద్యోగులు

## అన్యమతస్తులు వారి ప్రార్ధనా మందిరాలకు టిటిడి వాహనాల వినియోగం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నుదుటిన నామం పెట్టుకోరు...ఓమ్‌నమో వేంకటేశాయ అనే నామం పలకరు....దేవుని లడ్డూప్రసాదాన్ని కూడా తినరు.. ప్రసాదాలను తీసుకోరు.. నెలకు వేలల్లో, లక్షలాది రూపాయలు దేవుని సొమ్మును జీతంగా తీసుకుంటూ ఇతర మత సాంప్రదాయంతో దేవుని ప్రార్థనలు చేసుకొంటున్న అన్యమత ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అన్యమత ఉద్యోగులు పేరుకే హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కొనసాగుతూ ఆ మత దేవుడిని కొలుస్తుండటం ఎంతవరకు మంచిదనే ప్రశ్నలు టిటిడి ఉద్యోగుల్లోనే వినిపిస్తున్నాయి.

గత రెండు దశాబ్దాల కాలంలో అన్యమత ఉద్యోగులు యధేచ్ఛగా ప్రతి ఆదివారం ఏకంగా టిటిడి వాహనాల్లోనే ఆ మతానికి సంబంధించిన ప్రార్థనా మందిరాలకు వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయనేది ఇప్పుడు గుప్పుమంటోంది. ఇప్పటికే టిటిడిలో 6,700మంది శాశ్వత ఉద్యోగుల్లో 300మంది వరకు అన్యమత ఉద్యోగులు ఉన్నారనేది టిటిడి వర్గాల సమాచారం. వారిలో ప్రాధాన్యత పోస్టుల్లో ఉన్న 30మంది వరకు గుర్తించినా కేవలం ఐదుగురిపైనే వేటువేయడం ఇప్పుడు కలవరపరుస్తోంది. ఇంకా టిటిడిలో వేంకటేశ్వరస్వామి చెంత కొలువుల్లో కొనసాగుతూ అన్యమత ఆచరిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటే తప్ప మతమార్పిడిలను అరికట్టలేరనే వాదనలు వినిపిస్తున్నాయి. రెండు వారాల క్రిందట టిటిడి మార్కెటింగ్ విభాగంలో వేలం సెక్టార్‌లో విధులు నిర్వహించిన అసిస్టెంట్ కార్యనిర్వహణాధికారి (ఎఇఒ) రాజశేఖర్‌బాబు అన్య మత ప్రార్థనలకు ఆ ప్రార్ధనామందిరానికి వెళుతున్నాడనే ఆధారాలను ఫోటోలతో సహా టిటిడి విజిలెన్స్ సేకరించింది. దీంతో ఆయనపై సస్పెన్షన్ వేటువేశారు. తాజాగా శనివారం టిటిడిలో క్వాలిటీ కంట్రోల్ విభాగం డిప్యూటీ ఇఇ >>2



ఆదివారం తరువనంతపురం రాజ్‌భవన్‌కు వచ్చిన సిఎం విజయ్‌ను సత్కరిస్తున్న గవర్నర్

# కేరళలో రోబో టీచర్

**తిరువనంతపురం,జూలై 20:** ఆధునిక టెక్నాలజీలో కేరళ మరింత ముందడుగేసింది. కేరళ విద్యాశాఖ ఈ విభాగంలో అగ్రగామిగా నిలిచింది. దేశంలో మొట్టమొదటి కృత్రిమ మేధ అంటే ఎఐ టీచర్ 'ఐరిస్'ను స్కూలు తరగతుల్లోప్రవేశపెట్టింది. ఎఐ తొలిటీచర్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టిన తొలిరాష్ట్రంగా కేరళ రికార్డునమోదుచేసింది. మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్‌ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఎఐ రోబో ఐరిస్‌ను రూపొందించింది. విద్యారంగంలో కృత్రిమమేధస్సును ప్రవేశపెట్టడమే ఈ రోబో క్లాసుల లక్ష్యమని విద్యాశాఖప్రకటించింది. తిరువనంతపురంలోని కెటిసిటి మాధ్యమిక పాఠశాలలో ఈ ఐరిస్ రోబోను ఆవిష్కరించారు. విద్యార్థులకు అభ్యాసన శక్తి మరింత పెంపొందించేదిశగా ఈ ఎఐ రోబో పనిచేస్తుందని ఉపాధ్యాయులు చెప్పారు. ఐరిస్‌తో తాము విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామని మేకర్స్ ల్యాబక్ విడియో విడుదలచేసింది. ఐరిస్ రోబో ప్రతి ఒక్క విద్యార్థితో కరచాలనం చేయడంనుంచి వారు అడిగిన సందేహాలను కూడా నివృత్తిచేసింది.

# ఆగస్టునుంచి కొత్త పట్టా పుస్తకాలు

>> ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు....ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డుతో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారంపై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్‌లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలి. వారస త్వంగా వచ్చే భూములును పంచుకునే విషయంలో రూ.100 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఆ భూమి విలువ రూ. 10 లక్షల విలువైన ల్యాండ్ అయితే రూ. 100...ఆ పైన విలువైన ల్యాండ్ అయితే రూ. 1000 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ వార్డు సిబ్బందికి అవసరమైన అధికారాలు ఇవ్వాలి. అలాగే రీసర్వే 2.0కు ఆర్థిక సమస్య రాకుండా చూడండి. కేంద్రం ఇచ్చే నిధులను రీ సర్వేకే ఇవ్వండి. డిసెంబర్ 2027 రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రీ సర్వే 100 శాతం పూర్తి చేయాలి. రీ సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామ వార్డు సచివాలయాల్లో సర్వేయర్లను యథావిధిగా కొనసాగించాలి. ప్రతి మూడు నెలలకు దీనిపై సమీక్ష చేస్తాము. అదే విధంగా నాలా చట్టం రద్దుకు అవసరమైన కసరత్తు పూర్తి చేసి క్యాబినెట్ ముందుకు తీసుకురావాలి" అని సిఎం తెలిపారు.

**ప్రపంచం గుర్తించే స్థాయిలో రాజధాని అమరావతి నగరం**

అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ఇక్కడ ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. గ్రామానికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించే బాధ్యత మార్గదర్శులదే. ఒక నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుంది. ఒక నేత విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుంది. మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. డ్రైయినేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తా. భూగర్భ డ్రైయినేజీ నిర్మాణాలకు ఏర్పాట్లు చేస్తాం. అమరావతిని అద్భుతనగరం తీర్చిదిద్దుతున్నాం, ప్రపంచదృష్టి మన రాజధానిపైనే ఉంటుందన్నారు.



నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ విధానం ఇదే

# రాక్‌ఫిల్! ఎర్త్‌డ్యామ్?

>> ఎం.రాజుతో పాటు సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, కడప జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీరామ చంద్రమూర్తి ఈనెల 13న అన్నమయ్య ప్రాజెక్టును క్షున్నంగా పరిశీలించారు. ఇకపోతే అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం సంధర్భంగా నదీ గర్భంలో సొరంగాలు(క్యావిటీస్) బయటపడ్డాయి. చెయ్యేరు నదిలో ఎడమ వైపు కొండ ప్రక్కనే రెండు గేట్లను కుడివైపు కొండ ప్రక్కనే మూడు గేట్లను నిర్మించాలని అప్పటికే సిద్ధం అయిన డిజైన్లను పరిశీలించారు. అప్పుడే బయటపడిన సొరంగాలతో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు. ఎడమవైపునే 5గేట్లను ఏర్పాటుచేసి స్పిల్‌వే నిర్మించారు. 476మీటర్ల పొడవునా కుడివైపు కొండ వరకు ఎర్త్ డ్యాం నిర్మించారు. ఎర్త్ డ్యాం నిర్మాణానికి ముందే నీరు లీకేజ్ కాకుండా సొరంగాలలోకి డ్రిల్లింగ్, గ్రౌటింగ్ పద్ధతిలో కొన్ని వందల టన్నుల లిక్విడ్ సిమెంట్‌ను చొప్పించారు. డయాఫ్రం వాల్‌ను నిర్మించారు. ఎర్త్ డ్యాంలో గ్యాలరీ నిర్మాణం తర్వాత కేంద్ర జలసంఘం ఆదేశించిన మేరకు అబ్జర్వేషన్ పీరియడ్‌లో ఎక్కడ నీరు లీకేజీ కాలేదు. దీంతో నదీ గర్భంలో చేసిన డ్రిల్లింగ్, గ్రౌటింగ్ సక్సెస్ అయినట్లు భావించి క్రమేణా నీటి నిల్వను చేపట్టారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసిన తర్వాత కూడ ఎలాంటి లీకేజీ కనిపించలేదు. దీంతో ఇంజనీర్లు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి ప్రాజెక్టుకు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయి గండం వచ్చి పడింది. అసలు ప్రాజెక్టు పునర్నిర్మించాలంటే మరళా ఎర్త్ డ్యాం(మట్టి కట్ట) నిర్మించాలా లేక రాక్‌ఫిల్ డ్యాం కట్టాలా అదీ కాదంటే పూర్తిగా కాంక్రీట్ డ్యాం కట్టాలా అన్నది ఇంజనీర్ల ముందున్న ప్రత్నామ్యాయాలు. కాంక్రీట్ డ్యాం నిర్మించేందుకే గత ఏడాది ఇంజనీర్లు అంచనాలు రూపొందించి 787కోట్ల వ్యయంతో టెండర్లు పూర్తి చేశారు. ప్రాజెక్టు ఇంజనీర్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 2డిజైన్లను సిద్ధం చేసి పంపింది. ఇక డిజైన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు ఏర్పాటుచేసి కాంక్రీట్ డ్యాం నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. మరోక డిజైన్ ప్రకారం రాక్‌ఫిల్ డ్యాం నిర్మించి కుడివైపున ఉన్న కొండ ప్రక్కన అవసరం అయిన గేట్లను ఏర్పాటుచేయాలని డిజైన్ సిద్ధం చేశారు. తాజాగా నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా నదీ గర్భంలో ఉన్న భౌతిక పరిస్థితిని తెలుసుకోవాల్సి ఉంది. నదీ గర్భంలో డయా ఫ్రం వాల్‌ను 45మీటర్ల ఎత్తున నిర్మించి ఉన్నారు. ఈ కట్టడాల భౌతిక పరిస్థితి తెలుసుకునేందుకే జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్‌ను చేయనున్నారు. ఇకపోతే కాంక్రీట్ డ్యాం నిర్మాణం ఇసుక సుమారు 40మీటర్ల లోతు వరకు నదీ గర్భంలో ఉన్న నేపథ్యంలో నిపుణులు అంగీకరించే అవకాశాలు తక్కువే. ఇసుక ఎక్కువగా ఉన్న ఏ నదిలో అయినా ఎర్త్ డ్యాంను లేదా రాక్ ఫిల్ డ్యాంనే నిర్మించేందుకు సిఫార్స్ చేస్తారు. ఈ పరిస్థితిని పరిశీలిస్తే చెయ్యేరు నదిలో ఇసుక 40మీటర్ల లోతు వరకు నిక్షిప్తమై ఉండటం, సొరంగాలు కూడ ఉన్నందువల్ల కాంక్రీట్ డ్యాం నిర్మాణం అనుమానమే. ఎందుకంటే ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం సమయంలో కుడి వైపు 3గేట్లు నిర్మించి, ఎడమవైపు 2గేట్లు ఏర్పాటుచేసి మధ్యలో ఎర్త్ డ్యాం నిర్మించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకున్న నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ప్రభుత్వానికి ఎలాంటి సిఫార్సులు చేస్తుందో వేచి చూడాల్సిందే.

# రాజమండ్రి జైలుకు మిథున్ రెడ్డి

>> స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు. ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చిట్లు సిట్ వెల్లడించింది. మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్ రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు.

**అంతకుముందు వైఎస్సార్సీ ఎంపీ మిథున్**

రెడ్డికి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఇసిజి వంటి సాధారణ వైద్యపరీక్షలను చేపట్టారు. సుమారు అరగంటపాటు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టులు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డిని కోర్టుకు తరలించారు. మిథున్ రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. క్యాజువాల్టీ వార్డులోకి ఎవరినీ అనుమతించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయస్థానానికి తరలించారు.మద్యం ముడుపుల కేసులో ఏ4గా మిథున్ రెడ్డి అరెస్టు కాగా, ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారిలో 12వ నిందితుడు. మద్యం పాలసీ రూపకల్పన, మద్యం ముడుపుల నెట్ వర్క్‌ను అమలు చేయడంలో మిథున్ రెడ్డిది కీలకపాత్ర అని సిట్ భావిస్తోంది. పేరున్న కంపెనీల బ్రాండ్లను తరిమేసి సొంత డిస్టిలరీలతో నాసిరకం బ్రాండ్ల తయారీ ద్వారా మిథున్ రెడ్డి లబ్ధి పొందారనేది మరో ఆరోపణ. మొత్తం మీద ఈ కేసులో ఎంపీ స్థాయి వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించడంతో, మద్యం ముడుపుల కేసు దర్యాప్తు మరింత ఊపందుకునే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో ఒకరు, ఈ కేసులో కీలక నిందితుడైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో అరెస్టు చేసారు.మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 వరకు గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు, విచారణకు ఆయన ఏమాత్రం సహకరించకపోవటంతో నిర్బంధం లోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. జగన్ సర్కార్‌హయాంలో నూతన మద్యంవిధానం ముసుగులో దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, వైఎస్సార్సీ ముఠాసభ్యులకు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే´మాస్టర్ మైండ్ట అని సిట్ దర్యాప్తులో గుర్తించింది.

## ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌చేపడుతున్న చైనా

### రూ.14 లక్షలకోట్లతో టిబెట్‌లోని బ్రహ్మపుత్రనదిపై నిర్మాణం

**నైంగ్చీ(టిబెట్),జూలై 20:** ప్రపంచంలోనే అత్యంత భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం చైనా సుమారుగా 14 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్ బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ చైనా మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు తెలుస్తోంది. చైనా యాజియాంగ్ గ్రూపు పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటుచేసి ఈ జలవిద్యుత్ ప్రాజెక్టు బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి.

## భారీ స్కామ్

>> జీతాలు ఇస్తున్నట్లు స్టేట్మెంట్ క్రియేట్ చేసి లోన్లు తీసుకున్నారు. అయితే ఈ స్కామ్ 2022 - 24 మధ్య జరిగింది. గిరిజనులను యాక్సిస్ బ్యాక్ యాజమాన్యం లోను కట్టమని నోటీసులు జారీ చేసింది. 2024లో నలుగురి పేరు మీద యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేసారు. ఈ స్కామ్‌లో బ్యాంకు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు వ్యక్తమౌతున్నాయి.

## వారం - వర్జ్యం

21-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి ఉ.9.39
రోహిణి రా.9.07
వర్జ్యం : రా.2.19-3.49
దు.ము.12.40-1.32, 2)మ.3.16-4.08
శుభసమయం: ఉ.9.15-10.00, సా.6.45-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి.

**వృషభం :** వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. ఎంత కష్టించినా ఫలితం ఉండదు.

**మిథునం:** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా వుంటుంది.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు. తొందరపాటు నిర్ణయాలు వద్దు.

**సింహం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య :** నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సంతానం నాకు సాంకేతికావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. కళా, రాజకీయరంగాలలో వారికి అనుకోని అవకాశాలు పొందుతారు.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**కుంభం:** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**మీనం :** వాహనాల విషయాలలో మెలకువ ఉండండి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురైనా చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్యమత ఉద్యోగులపై ఏవీ చర్యలు?

>> బి.ఎలిజర్,బర్డ్ ఆస్పత్రి స్టాఫ్ నర్స్ ఎస్.రోషి,గ్రేడ్ 1 ఫార్మాసిస్ట్ ఎం.ప్రేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీకి చెందిన డాక్టర్ జి. అసుంతలు అన్యమతం ఆచరించడం, ఆ ప్రార్థనామందిరాలకు వెళ్లడంతో టిటిడి సస్పెండ్ చేసింది. ఇలా ఇంకా కొనసాగుతున్న అన్యమత ఉద్యోగులను సాగనంపాలని గతంలోనే ప్రస్తుత టిటిడి బోర్డు నిర్ణయం తీసుకున్నా అమలుచేయడంలో వెనుకడుగువేస్తోందనేది ప్రధాన విమర్శ. గత రెండు దశాబ్ధాలుగా టిటిడిలో అన్యమత ఉద్యోగులు యధేచ్ఛగా వారివారి మతాలను ఆచరిస్తూ ప్రతి ఆదివారం ఆ ప్రార్థనామందిరాలకు వెళుతున్నారనేది ప్రస్ఫుటమైంది. కొందరు అధికారులు ఏకంగా టిటిడి వాహనాల్లోనే ప్రతి ఆదివారం ఆ ప్రార్థనామందిరానికి వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిపై అప్పట్లోనే ఉద్యోగులు పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం చేసినా పట్టించుకున్న వారే లేకపోయారు. ఆ తరువాత అప్పటి బోర్డుకూడా అన్యమత ఉద్యోగులకు వంతపాడుతూ వారిపై చర్యలు తీసుకోలేకపోయింది. టిటిడిలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలకమండలి తొలిరోజే తిరుమల పవిత్రతకు ప్రాధాన్యతనిచ్చి,శ్రీవారి ఆలయంలో హిందూ ఉద్యోగులే పనిచేయాలని కూడా స్పష్టం చేశారు. అయినా బోర్డు కొలువుదీరి ఏడాది కావస్తున్నా తీసుకున్న చర్యలు మాత్రం నామమాత్రమే. గత టిటిడి బోర్డు సమావేశాల్లోనూ అన్యమత ఉద్యోగులపై చర్యలుతీసుకునే దిశగా ప్రభుత్వ సలహాలు తీసుకున్నారు. అన్యమత ఉద్యోగులు స్వచ్ఛంద పదవీవిరమణ చేయడంగానీ, ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీపై వెళ్లడంగానీ నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అయినా ఇప్పటివరకు టిటిడిలో కీలకపోస్టుల్లో ఉన్న అధికారులు కొందరు, ఉద్యోగులు సిబ్బంది కూడా టిటిడిని వదలివెళ్లడానికి విముఖత చూపుతున్నారనేది పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా కొందరు ప్రజలు, శ్రీవారిభక్తులు అన్యమత ఉద్యోగులపై ఆధారాలతో టిటిడికి ఉప్పందిస్తుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో చర్యలు తీసుకుంటున్నారు..

**అన్యమత ఉద్యోగుల సెర్చ్ ఏదీ!?:**

హిందూ ధార్మిక సంస్థ టిటిడిలో తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు పలుచోట్ల హిందూ ఉద్యోగులు మాత్రమే ఉండాలని, ఇతర మతస్థులు ఉండటానికి వీలులేదని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడాది క్రిందటే గత బ్రహ్మోత్సవాల సమయంలో స్పష్టమైన ప్రకటన చేశారు. అయినా టిటిడి పాలకమండలిగానీ, అధికారులుగానీ ధైర్యంగా ఆ దిశగా తీసుకున్న చర్యలు మాత్రం లేవనేది ఉద్యోగవర్గాల్లో అసహనం. అన్యమతస్థులను గుర్తించి వారిని ఇతర శాఖలకు బదిలీ చేయడమో.లేక విఆర్ఎస్ ఇవ్వడమా అనేది చూడాలని సిఎం ఆదేశించినా టిటిడి అధికారులు ఆచరణలో పెట్టలేదు. ఇప్పటికీ అన్యమతస్థులుగా ముద్రపడిన అధికారులు, ఉద్యోగులు యధాతధంగా ఆయా కుర్చీల్లోనే కొనసాగుతున్నారని చెబుతున్నారు.ముఖ్యమంత్రి సైతం గతంలోనే స్పష్టమైన విషయాలు వెల్లడించారు. క్రైస్తవులు, ముస్లింలు ఆయా సంస్థల్లో,ఆయా మతాలకు సంబంధించిన కార్యాలయాల్లో వారే పనిచేస్తున్నారని, ఇతర మతస్థులను అనుమతించరనే విషయం తెలియజేశారు. అన్యమతస్థులు వివిధ కేడర్‌లలో ఇంకా పనిచేస్తుండటం, వారి సేవలను టిటిడి వినియోగించుకొంటుండటం కొసమెరుపు. దీనిపై గతంలోనే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసిన టిటిడి పాలకమండలి రాష్ట్ర దేవాదాయశాఖ చట్టం 1060, 24-10-1989 ప్రకారం హిందుమత సాంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టిటిడిలో ఉద్యోగం పొందిన తరువాత కూడా నిబంధనలకు విరుద్ధంగా, దేవుని పవిత్రతను దెబ్బతీస్తున్న కొందరు ఉద్యోగులను సాగనంపడంలో మీనమేషాలు వేస్తోంది. టిటిడి పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69మందితో ఓ జాబితాను కూడా రూపొందించింది.

# నేటినుంచి వర్షాకాల పార్లమెంటు

>> అస్త్ర శస్త్రాలను సిద్ధంచేస్తున్నాయి. ఆదివారం కేంద్ర మంత్రి బిజెపి రాజ్యసభా పక్ష నాయకుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు పలు అంశాలు లేవనెత్తాయి. బీహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునఃపరిశీలన ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్ పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను ప్రస్తావించాయి. కాంగ్రెస్,బిజెపి, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. బీహార్‌లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుకు పోల్ స్కామ్, భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకు మాత్రమేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి, బీహార్‌లో ఎస్ఐఆర్, భారత్ పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు. ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బిజెపి సర్కార్ పూర్తిగా విఫలమైందని బిజెడి ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. ఒడిశాలో బిజెపి సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బిజెపిని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బిజెపి అరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని సస్మిత్ పాత్రా తెలిపారు. భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్‌కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పడం, భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రపంచంలో ఏ దేశం భారత్‌కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్‌తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిందేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండోపాక్ యుద్ధం, కార్గిల్‌వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్‌కు వ్యతిరేకంగా లేదు. బీహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గోగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్రమంత్రి అనుప్రియ పటేల్, ఎన్‌సిపి (ఎస్‌పి) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎస్‌పీ,వైసిపి జెడియూ, ఎఐఎడి ఎంకే, సిపిఎం, డిఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఝూర్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఎంపీ మహువా మాఝీ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు.రాబోయే వర్షాకాల సమావేశాల్లో, మణిపూర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

# కృష్ణమ్మ పరవళ్లు

>> నీటి సామర్థం 202.9673 టీఎంసీలుగా నమోదయి ఉంది. విద్యుత్ ఉత్పత్తికి కుడి ఎడమల నుంచి 67,488 క్యూసెక్కుల నీటిని సాగరకు విడుదల చేస్తున్నారు. ఏపీ జల విద్యుత్ కోసం32,173 క్యూసెక్కుల నీటిని వాడుతుండగా, తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్ఎస్‌పి అధికారులు ఆదివారం ఉదయం ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయం నీటిమట్టం 565 అడుగులకు చేరుకోవడంతో అధికారులు తాగు నీటి అవసరాల కోసం 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. క్రమంగా 2 వేల క్యూసెక్కులకు పెంచుతూ నీటి విడుదల కొనసాగించనున్నారు. ఎడమ కాలువ కింద ఆయకట్టు రైతులు నీటి విడుదల కోసం చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. తాగునీటి కోసమే కాకుండా పంటలకు సాగు నీటిని విడుదల చేయాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మేటి ఐటి కేంద్రగా విశాఖ

## రాష్ట్రంలోని ద్వితీయశ్రేణి నగరాల్లోనూ ఐటి హబ్‌లు

**గన్నవరం, జూలై 20, ప్రభాతవార్త :** ప్రపంచస్థాయి ఐటి కేంద్రంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తామని ఈదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరం ఐటిపార్క్ మేధాటవర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కోడింగ్ కార్యకలాపాలు నిర్వహించే ఈక్లాట్ ఐటి సంస్థను ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశాఖపట్నం ఐటికి చిరునామాగా మారతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలతోపాటు ద్వితీయశ్రేణి నగరాల్లోనూ ఐటి హబ్‌లు ఏర్పాటు కావాలని ఇందుకోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఒకే రాజధాని అమరావతి అభివృద్ధి వికేంద్రీకరణ తమ కూటమి ప్రభుత్వ నినాదం అన్నారు. ఈదిశగా రాష్ట్రంలోని అని న్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు లోకేష్ చెప్పారు. ఇందులో భాగంగా అనంతపురంలో కియాను ఏర్పాటు చేయగా, కర్నూలులో రిన్యూవబుల్ ఎనర్జీసంస్థలు, కడప, చిత్తూరులో ఎలక్ట్రానిక్ తయరీ సంస్థలు వచ్చాయన్నారు.

నెల్లూరుకు ఎల్జీతో డైకిన్ సంస్థ ఏర్పాటు కానుందని తెలిపారు. ఆసియాలోనే మొదటి 156 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు. ఉత్తరాంధ్రలో దేశంలోనే అతిపెద్దదైన ఆర్సెల్ మిత్తల్ స్టీలు కంపెనీ ఏర్పాటు కానుందని, దీనికితోడు ఔషదపరిశ్రమలు వస్తాయని, గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇదీ రీతిలో రాష్ట్రం మొత్తం అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. తాను పాదయాత్ర చేస్తున్నప్పుడు మధ్యం కారణంగా భర్తను కోల్పోయి బడ్డికొట్టు నడుపుతూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్న మహిళను ప్రభుత్వం నుండి ఎమి కావాలని అడిగితే చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించమని కోరిందని, దీంతో తాను ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఆదిశగా ప్రయత్నాలు చేయటంతో ఇప్పటికే 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా యంఒయులు కుదుర్చుకోవటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందంటే ముందుచూపు ఉన్న చంద్రబాబు వల్లే సాధ్యమైందన్నారు. ఆయన 20 ముందు ఏంజరుగబోతుందో, అప్పటి అవసరాలు ఏమిటో ఇప్పుడే ఆలోచించి అడుగులు వేస్తారని ప్రశంసించారు.

# ఐదు రోజులు భారీవర్షాలు

>> పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.

**జలమయమైన రహదారులు:**

శనివారం విజయవాడ, అనంతపురం, కర్నూలు జిల్లాలో వర్షం కురిసింది. విజయవాడలో వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. అనంతపురంలో దాదాపు గంటపాటు మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం వేళ వర్షం పడటంతో ఆఫీసులు, పాఠశాలల నుంచి ఇంటికి వెళ్లే ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్డుపై మురుగునీరు నిలిచిపోయింది. కర్నూలు జిల్లా ఆదోనిలో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. ప్రధాన రహదారులపైకి వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఆదివారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనాలకు తగినట్లుగా ఈ ప్రాంతాల్లో వానలు పడ్డాయి.

సోమవారం అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, బాపట్ల, పల్నాడు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో అత్యధికంగా 95.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శనివారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, తూర్పుగోదావరి, కర్నూలు, విజయనగరం, నంద్యాల తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి.

# అమరావతి రైల్వే లైన్ భూసేకరణ కోసం రైతులకు నోటీసులు

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతిలో రైల్వే లైన్ ఏర్పాటుకు పనులు వేగవంతమయ్యాయి.. తొలి దశలో 27 కిలో మీటర్ల మేరకు రైల్వేలైన్ పనులు చేపడుతున్నారు. ఇప్పటికే 12 గ్రామాల పరిధిలో రైల్వే లైన్ వెంబడి మార్కింగ్ కూడా వేశారు. ఈ మేరకు రైతుల నుంచి భూమి తీసుకునేందుకు అధికారులు కసరత్తులు చేపట్టారు. కొప్పరావూరులో 2.57 కిలో మీటర్ల మేర రైల్వేలైన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 27 ఎకరాల 43 సెంట్లు సేకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామంలో భూసేకరణ చేయనున్నారు. ఇందుకోసం రైతులకు నోటీసులు జారీ చేశారు. భూసేకరణపై అభ్యంతరాలుంటే తెలపాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 22న 3 గంటలకు ధ్రువపత్రాలు తీసుకురావాలని రైతులకు గుంటూరుజిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ సూచించారు. అమరావతి మీదుగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య చేపడుతున్న కొత్త రైల్వే లైన్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు రైల్వే అధికారులుచెబుతున్నారు. 56 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు 2వేల 545 కోట్లు వ్యయమవుతుందని అంచనా. ఈ రైల్వే లైన్ కోసం 8 మండలాల్లోని 22 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నారు. ఇందుకోసం రైతులకు నోటీసులు జారీ అయ్యాయి.

# లిక్కర్ స్కాం సూత్రధారి జగన్

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్



**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కుంభకోణానికి అసలు మాస్టర్ మైండ్ జగన్ ఆయన సతీమణి భారతీ అని ఏపి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. జగన్ లిక్కర్ మాఫియా కోటి కుటుంబాలను నాశనం చేసిందని అన్నారు.నాసిరకం మద్యంతో రూ.3,200 కోట్లు కొల్లగొట్టారని చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో మిథున్‌రెడ్డి కేవలం పావు మాత్రమేనన్నారు. ఈ కుంభకోణానికి అసలు మాస్టర్ మైండ్ జగన్, భారతిలేనన్నారు. లిక్కర్ స్కామ్ సొమ్మును ఎన్నికల్లో ఖర్చుచేశారనీ, దానితో ఓట్లు కొన్నారు అని మాణికం ఠాగూర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ పనితీరు బాగోలేదన్నారు.అన్ని రంగాల్లో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు.

# యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ

## మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

**విజయవాడ, జూలై 20,ప్రభాతవార్తప్రతినిధి:** డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాల ద్వారా పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆదివారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి కేంద్రాలుగా బ్యాంక్ శివీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రైల్వే రిక్రూట్మెంట్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి త్వరలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ ఎస్సి,ఎస్టీ యువత వినియోగించుకోవాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.

# అదృశ్యమైన ఎఇ కిషోర్ ఆచూకీ లభ్యం

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** మరో ప్రాంతానికి తనను బదిలీ చేసినా రిలీవ్ ఆర్డర్ ఇవ్వలేదని ఆత్మహత్య చేసుకుంటునట్లు లేఖ రాసి అదృశ్యమైన ఎన్టీఆర్‌జిల్లా తిరువూరు ఇరిగేషన్ ఎఇ కిషోర్ ఆచూకీ లభ్యమైంది. ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.తన కార్యాలయంలో ఉన్నతాధికారులు, స్థానిక ఎంఎల్ఏలు ఉద్దేశపూర్వకంగా తాను రిలీవ్ కాకుండా అడ్డుకుంటున్నారని ఎఇ కిషోర్ ఆరోపణ,ఆయన లేఖ రాసి అదృశ్యం కావడంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఈ క్రమంలో పోలీసులు ఎఇ కదలికలను ఫోన్ ద్వారా ట్రాక్ చేసారు. మొదట తెలంగాణలో కిషోర్ ఆచూకీ లభ్యమైందని అక్కడ నుండి వైజాగ్, చివరకు రాజమండ్రిలో గోదావరి ఒడ్డున ఆత్మహత్యకు యత్నిస్తున్న క్రమంలో అతని బంధువులతో కలిసి పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం నుంచి తిరువూరుకు తీసుకొస్తున్నారు.

# తిరుమల సమాచారం

# 29న మలివిడత గరుడసేవ



**తిరుమల,జూలై20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి ఈ నెలలో రెండవసారి 29వతేదీ గరుడపంచమి సందర్భంగా గరుడసేవ జరగనుంది. సాధారణంగా ప్రతినెలాలో పౌర్ణమి రోజు గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెలలో 10వతేదీ పౌర్ణమిరోజు గరుడసేవను భక్తులు వీక్షించారు. మళ్ళీ 29వతేదీ మంగళవారం గరుడపంచమి పురస్కరించుకుని ఆ రోజు సాయంత్రం 7గంటలకు మలయప్పస్వామి విశేషఅలంకారభూషితుడైన తరువాత గరుడవాహనంపై కొలువుదీరి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. ప్రతి ఏడాది తిరుమలలో గరుడపంచమిని వేడుకగా జరిపిస్తారు. నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందాయకంగా ఉండాలని, తమకు పుట్టే సంతానం గరుడునిలాగా బలశాలిగా,మంచి వ్యక్తిత్వంతో ఉండాలని పూజ చేస్తారు.

# తిరుపతి మోడరన్ సిటీగా అభివృద్ధి



**తిరుమల,జూలై 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిని దేశానికి మోడరన్‌సిటీగా అభివృద్ధి చేస్తానని, ఇదీ నా బాధ్యత అని సిఎం చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. 100 కోట్ల నుండి 150కోట్లరూపాయలు తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. పారిశ్రామిక హబ్‌గా, విద్యాకేంద్రంగా, ఆధ్యాత్మికనగరంగా మారుస్తామన్నారు. డెస్టినేషన్ మ్యారేజీలన్నీ తిరుపతిలో జరిగేలా చూస్తా నా బాధ్యత అన్నారు. పలు పథకాల ద్వారా తిరుపతిని అభివృద్ధి చేస్తానన్నారు. సిఎం చంద్రబాబును టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రూ.44లక్షలు విరాళమిస్తే దాతపేరున అన్నప్రసాదాలు వడ్డింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలకు అవకాశం కల్పించారు. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 44లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసా దాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో నేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 11.30 గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు, రసం,మసాలవడ మజ్జిగతో భక్తులకు వడ్డి స్తు న్నారు. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలు కూడా 2,200కోట్ల రూపాయలకు చేరిన విష యం విదితమే. ఈ ఆదాయంపై వచ్చే వడ్డీతోనే ఇప్పుడుఎంతో నాణ్యతతో, రుచిగా అన్నప్రసా దాలు భక్తులకు వడిస్తున్నారు. రోజుకు లక్షమం దివరకు భక్తులు అన్నప్రసాదాలను భక్తితో స్వీకరిస్తున్నారు.

# ఆర్టీసీ ప్రైవేటీకరణకు కుట్ర: సిహెచ్.బాబూరావు

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో రూ. 400 కోట్ల రూపాయల విలువైన, ఐదు ఎకరాల పాత బస్టాండ్ ఆర్టీసీ స్థలాన్ని బడా కంపెనీ లూలూ మాల్ కి కట్టబెట్టడానికి నిరసనగా విజయవాడలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్ మాట్లాడుతూ ఆంధ్రులను దెబ్బతీసి విదేశీ సంస్థలకు భూములు, ప్రజల ఆస్తులు పందారం చేయటం నమ్మక ద్రోహమేనన్నారు. 25 దేశాలలో వేలకోట్ల రూపాయలు వ్యాపారం చేసే బడా సంస్థ లులుకి ప్రభుత్వం దాసోహం అనడం భారీ కుంభకోణానికి దారితీస్తుందన్నారు. ఆర్టీసీని కాపాడవలసిన పాలకులే, ఆర్టీసీ ఆస్తులను బడా సంస్థలకు రాసి ఇవ్వటం గర్హనీయమన్నారు. ఆర్టీసీ బస్సులు, డిపోలకు నిలువ నీడ లేకుండా చేస్తూ, విదేశీ సంస్థలకు ఊడిగం చేయటం చంద్రబాబు, పవన్‌కు తగునా? అని ప్రశ్నించారు. కాలవ కట్టలపై పేదలు నివసించడానికి వీలు లేకుండా తరిమేస్తూ, రైవాస్ కాలవ ఒడ్డున బడా కంపెనీల మాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వటం, భూములు కట్టబెట్టడం తగునా? అని అడిగారు. లులుమాల్ వలన వందలాది మందికి ఉపాధి వస్తుందని నమ్మిస్తూ, వేలాదిమంది చిరు వ్యాపారుల పొట్ట గొట్టడం అమానుషమన్నారు. విశాఖలో 13 ఎకరాలు, విజయవాడలో ఐదు ఎకరాలు లులు సంస్థకు ధారాదత్తం చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల ఆస్తులను విదేశీ బడా కంపెనీలకు కట్టబెట్టే నైతిక అధికారం పాలకులకు లేదు అని స్పష్టం చేశారు. పి ఫోర్ అంటే పేదరిక నిర్మూలన అంటే లులు సంస్థకు దాసోహం అనటమేనా? అని ప్రశ్నించారు. చిన్నా, మధ్యతరగతి వ్యాపారులపై పన్నుల భారాలు వేస్తూ, వారిని వేధిస్తూ, బడా సంస్థలకు మాత్రం రాయితీలు ఇవ్వడం శోచనీయమన్నారు. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నిర్మాణానికినాడు పేదలు తమ ఇళ్లను కోల్పోయి సహకరిస్తే, నేడు బస్సు డిపోలను ప్రభుత్వాలు విదేశీ సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు. బృందావన్ కాలనీలోని 25 కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ స్థలాన్ని రాఘవేంద్ర మఠానికి ఇస్తూ విజయవాడను క్రమంగా అమ్మకానికి పెడుతున్నారని అన్నారు. సంపద సృష్టి అంటే ప్రభుత్వ, ప్రజల సంపదను విదేశీ బడా కంపెనీలకు కట్టబెట్టటమేనా? అని అడిగారు. ఇప్పటికే లక్షలాదిమందికి ఉపాధి చూపుతున్న చిన్నా, మధ్యతరగతి వ్యాపారులు, పరిశ్రమల నుండి పన్నులు, విద్యుత్ చార్జీల రూపంలో పీక్కుతింటూ, బడా సంస్థలకు మాత్రం భూములు, రాయితీలు ఇస్తూ నెత్తిన పెట్టుకోవడం సమంజసమా? అని అడిగారు. ఆర్టీసీ బస్టాండ్ స్థలం పక్కనే ఉన్న పార్కును సైతం దాఖలు పరిచే ప్రయత్నాలు సరికాదు అని చెప్పారు. ఇప్పటికే లులు సంస్థపై కోర్టులలో అనేక కేసులు నడుస్తుండగా, పాలకులు నిసిగ్గుగా ఆ సంస్థకు దాసోహం అనటం బాధాకరమన్నారు.

# తవణంపల్లె మాజీ వైస్ ఎంపిపి దారుణ హత్య

## కాళ్లు, చేతులు బంధించి ఉరివేసిన దుండగులు

**తవణంపల్లె, జూలై 20 ప్రభాతవార్త:** మండల మాజీ వైస్ ఎంపీపీ, టీడీపీ నాయకుడు తెల్లగుండ్లపల్లె రంగయ్యానాయుడు శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు రంగయ్యానాయుడు కాళ్ళు చేతులను తాళ్ళతో బంధించి ఇంటి ముందు వున్న ట్రాక్టర్ షెడ్డు వద్ద తాడుతో ఉరివేసి హత్య చేశారు. ఈసంఘటన చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలో సంచలనం రేపింది. స్థానిక పోలీసుల కథనం మేరకు గత 15 సంవత్సరాల క్రితం మండల వైస్ ఎంపీపీగా పనిచేసిన తెల్లగుండ్లపల్లె రంగయ్యానాయుడు ప్రస్తుతం స్వగ్రామం తెల్లగుండ్లపల్లెలో భార్యతో కలసి నివాసముంటున్నారు. ఈనేపథ్య ంలో భార్యకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని కుమారుడు వద్దకు వెళ్ళింది. దీనితో కుమార్తె, అల్లుడు రంగయ్యానాయుడుకు తోడుగా ఇంటిలో వుంటున్నారు. శనివారం రాత్రి భోజనం అనంతరం కుమార్తె, అల్లుడుతో కలసి రంగయ్యానాయుడు ఇంటిలో నిద్రించారు. అయితే ఆదివారం వేకువజామున సుమారు 5.45 గంటలకు ఇంటి ముందు ట్రాక్టర్ షెడ్డు వద్ద హత్యకు గురై వేలాడుతుండడాన్ని పక్క ఇంటివారు గమనించి రంగయ్యానాయుడు కుటుంబసభ్యులకు తెలపగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, రూరల్ వెస్ట్ సిఐ శ్రీధర్‌నాయుడులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అలాగే చిత్తూరు నుండి పోలీసు జాగిలాలు, క్లూస్ టీం సంఘటనా స్థలంలో వేలిముద్రలను, ఆధారాలను సేకరించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీధర్‌నాయుడు తెలిపారు. ఇదిలా వుండగా గ్రామంలో కొంత మంది యువకులతో జరిగిన చిన్నపాటి గొడవల వల్లే రంగయ్యానాయుడు హత్యకు గురై వుంటారనే కోణంలో పోలీసులు గ్రామానికి చెందిన కొంత మంది యువకులను అదుపులోకి తీసుకుని విచారి స్తున్నట్లు తెలుస్తోంది. వివాద రహితుడు అయిన రంగయ్యానాయుడును ఎవరు? ఎందుకు హత్య చేశారనే విషయం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# పేదరికంలేని సమాజ నిర్మాణానికే పి-4: కలెక్టర్ లక్ష్మీశ

## అమ్మ అసోసియేషన్ సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికంలేని సమాజ నిర్మాణానికే పీ4 విధానమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. వ్యాపారం, వాణిజ్యం, కళలు వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన విజయవాడలో పేదకుటుంబాల పిల్లలు బాగా చదువుకొని, ఉన్నతంగా ఎదగడానికి ఆర్థిక సమస్యలు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో అమ్మ అసోసియేషన్ అందిస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిదని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అన్నారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం మొగల్రాజపురం అమ్మ కళ్యాణమండపంలో పేదకుటుంబాల విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ఆటోమొబైల్ రంగంలో పనిచేసే కుటుంబాలను అమ్మలా ఆదరిస్తోందన్నారు. ఈ ఏడాది 408 మందికి రూ. 16.50 లక్షలు ఉపకారవేతనాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దాదాపు 300 బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా వ్యవహరించి, ఆ కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు అమ్మ అసోసియేషన్ ముందు కురావడం అభినందనీయమని, జిల్లాలో 86వేల బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఈ కుటుంబాలే భవిష్యత్తులో ఏదో ఒక రోజు మార్గదర్శులు స్థాయికి ఎదిగేలా చేయూతనివ్వాలన్నారు. ఈ నేపథ్యంలో అమ్మా అసోసియేషన్ ద్వారా మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్‌బాబు మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కానూరులో రూ.60లక్షలతో వృద్ధాశ్రమాన్ని నిర్మించి అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నామన్నారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన డా. జి.లక్ష్మీశ ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవల చేసే స్థాయికి ఎదగడం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకట సుబ్బారావు, దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.దుర్గామల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులతోపాటు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా.వెలగా జోషి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 9, 10 తరగతులు, ఇంటర్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం టీడీపీ నేతృత్వం కూటమి ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ ముందుకెళ్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్‌తోపాటు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9, 10 విద్యార్థులకు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎస్సీ) విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ పథకం ద్వారా 3.93 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంలో 40 శాతం వాటాగా.. రూ.382.66 కోట్లను తల్లుల ఖాతాలకు చంద్రబాబు సర్కార్ జమ చేసింది. 9, 10 తరగతుల ఎస్సీ డే స్కాలర్ విద్యార్థులకురూ.10,900 మొత్తాన్ని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసింది. ఇక 9, 10 తరగతుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రూ.8,800, అదే విధంగా ఇంటర్మీడియట్ 1,2వసంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు మొత్తం ర్యాంకింగ్ ఆధారంగా రూ. 5,200నుంచి రూ.10,972 వరకూ పిల్లల తల్లుల ఖాతాలో నగదువేసింది. ఎన్నికల సమయంలో కూటమిపార్టీలు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాయి. ఆఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికి తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈపథకం ద్వారా 42,69,459 మంది తల్లులఖాతాల్లో 67,27,164 మంది విద్యార్థులకు రూ.15వేలు జమ చేస్తున్నారు.

# ప్రమాదవశాత్తు ఎల్ఎల్‌సి కాలువలో పడిపోయిన కారు

## ఒకరు మృతి, మరొకరు గల్లంతు, నలుగురు భక్తులు సురక్షితం



కాలువలో పడిపోయిన కారును తీస్తున్న దృశ్యం

**కౌతాళం, రూరల్/జూలై20, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు ఒకారు ఎల్ఎల్‌సీ కాలువలో పడిపోయిన ఘటనలో ఒకరు మృతిచెందారు. మరొకరు గల్లంతు అయిన ఘటన కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలంలో చోటు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నుంచి దారువాడ జిల్లా హిడికట్టే గ్రామానికి చెందిన భక్తులు ఎర్టీగా కారు (కేఏ 63 ఎన్6642)లో హుబ్లీ నుంచి మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శన నిమిత్తం ఆదివారం వచ్చారు. దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఊరికి బయలుదేరగా కర్నూలు జిల్లా కౌతాళం మండలం పెద్ద కాలువ (ఎల్ఎల్‌సీ)వద్ద కుక్క అడ్డు రావడంతో తప్పించే ప్రయత్నంలో కారు కాలువలో పడిపోయింది. ఇందులో డ్రైవర్‌తో సహా ఆరు మంది ప్రయాణిస్తున్నారు. నలుగురు క్షేమంగా బయటపడ్డారు. ఒకరు మాత్రం మరణించారు. ఇంకొకరు గల్లంతయ్యారు. సునీల్ అనే ప్రయాణికుడు మరణించాడు. మణికంఠ అనే ప్రయాణికుడు గల్లంతయ్యాడు. ఈ ప్రమాదం నుంచి కారులో ప్రయాణిస్తున్న భక్తులు అభిషేక్, అంపయ్య, హైదర్, మంజునాథ్‌లు క్షేమంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, కౌతాళం సీఐ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో కారును, కారులో ప్రయాణిస్తున్న వారిని క్షేమంగా బయటకు తీశారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

# మిథున్‌రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య: మేకపాటి విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు (నెల్లూరు), జూలై 20, ప్రభాతవార్త :** రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని , వైఎస్ఆర్‌సిపిని ఇబ్బందిపెట్టడమే ప్రభుత్వ లక్ష్యంగా, రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు, లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇది ఇంకా కొనసాగితే ఏమాత్రం సహించమన్నారు. ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండగడతామన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయన్నారు. అవినీతి జరిగిందా లేదా అనేది ప్రజలకు తెలుసని ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది, ఏమీ లేని కేసులు ఇప్పుడు అందరిన్ని అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చుట్టూ ఉన్నవారందరినీ అరెస్ట్ చేసి భయపెటాలని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. నిజాలు నిదానంగానైనా బయటకు రాకమానదన్నారు. త్వరలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.


**RELIANCE Asset Reconstruction**

**రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**

11వ అంతస్తు, ఉత్తరం వైపు, R-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈస్ట్), ముంబై-400063

**సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయం కొరకు ప్రకటన [(నిబంధన 8(6)తో చదువబడే నిబంధన 6(2) చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/కుదువ పెట్టబడిన క్రింద వివరింపబడిన స్థిర/చర ఆస్తులు ఏవైతే సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే తీసుకోబడి భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినవి. రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రెండు వేర్వేరు అసైన్‌మెంట్ ఒప్పందం తేదీ 29.03.2019 మరియు 29.03.2023 ప్రకారం క్రింద పేర్కొనబడిన రుణఖాతాలు దాని హక్కు, టైటిల్ మరియు వడ్డీ కలిపి వాటి యొక్క ఆర్థిక ఆస్తులు/ రుణాలు అసైన్ అయివున్నవి. వాటి అంతర్గత సెక్యూరిటీలతోసహా రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC) RARC 059 (RH DFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RH DFCL HL) యొక్క ట్రస్టీ పేరిట అసైన్ అయివున్నవి. ఆ సదరు అసైన్‌మెంట్ మేలిమి కారణంగా మేము మీ సెక్యూర్డ్ క్రెడిటార్ అయి మరియు మొత్తం కాంట్రాక్చువల్ రుణ బకాయిలు రికవరీ చేసుకోవడానికి చట్టబద్ధంగా హక్కు కలిగి ఉన్నాము. అందువలన దిగువ సంతకందారులు, రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ఇందుమూలముగా మీరు 15 రోజుల యొక్క నోటీస్‌లో క్రింద పేర్కొనబడిన తనఖాపెట్టబడిన ఆస్తులు దిగువ సంతకందారునిచే ఇ-వేలం ద్వారా అమ్మి వేయబడతాయని "ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా", ఏవి ఎలా ఉన్నదీ, అక్కడ అలా" ప్రాతిపదికన 20.08.2025 తేదీన ఇ-వేలం ద్వారా 13(2) సెక్షన్ క్రింద, డిమాండ్ నోటీస్‌లో పేర్కొనబడిన రుణ బకాయి మొత్తం రికవరీ కొరకు విక్రయించబడతాయని మరియు భవిష్యత్ వడ్డీ మరియు ధర కలిపి రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ RARC 059 (RH DFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RH DFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీగా పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు/తనఖాదారులు నుండి రుణ బకాయి మొత్తం వసూలు చేయబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది. రిజర్వ్ ప్రైస్ మరియు బయానా (EMD) ఈ క్రింది విధంగా:

**తనఖాపెట్టబడిన ఆస్తి వివరణ**

| లాట్ నం. | రుణగ్రహీతల పేరు, ఆస్తి వివరాలు, డిమాండ్ నోటీస్ మరియు స్వాధీనతా తేదీ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| **RARC 059 (RHDFCL HL) ట్రస్ట్** | | | |
| 1. | వెంకటహరచంద్రరవి కుమార్ చౌదరి అరికట్ల S/o రామానాయుడు మరియు సునీల అరికట్ల ఇద్దరూ R/o 4-4-81/A చంద్రమౌళినగర్, ఫస్ట్ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, వద్ద కూడా-ఇ.నం.5-25-17, ఫ్లాట్ నం.4, మూడవ అంతస్తు, గండికోట అపార్ట్‌మెంట్స్, వార్డ్ నం.5, బ్లాక్-25, గ్రామం గుంటూరు, సర్వే నం.610 & 611, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **ఆస్తి:** ఆంధ్రప్రదేశ్-522006, గుంటూరు, సర్వే నం.610 & 611, గుంటూరు గ్రామం, బ్లాక్-25, వార్డ్ నం.5, గండికోట, అపార్ట్‌మెంట్స్‌గా తెలిసిన అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తు, ఫ్లాట్ నం.4, ఇ.నం.5-25-17 యొక్క మొత్తం అదంతా. (సుమారు 25 చ.గజాల కొలతలతో) సరిహద్దులు: తూర్పు: బహిరంగ ప్రాంతం, పడమర: బహిరంగ ప్రాంతం, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: బహిరంగ ప్రాంతం. **డిమాండ్ ప్రకటన:** రూ.42,65,268.57/- (రూపాయలు నలభై రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై ఎనిమిది మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) 13.06.2018 నాటికి ప్లస్ భవిష్యత్ వడ్డీ మరియు ధరలు కలుపుకొని, **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తేదీ:** 19.11.2024 | రూ. 31,34,700/- | రూ. 3,13,470/- |
| **RARC 080 (RHDFCL HL) ట్రస్ట్** | | | |
| 1. | కోటేశ్వరరావు మోర్ల S/o M. వసంతరావు R/o RS నం.42/10, DND 7-78, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. వద్దకూడా: 2/100 వద్ద హైటెక్ రెస్టారెంట్, VALLATURU, బాపట్ల, మెయిన్ రోడ్ భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256 మరియు రజని మోర్ల, R/o RS నం.42/10, DND 7-78, భట్టిప్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. **ఆస్తి:** ఆంధ్రప్రదేశ్-522256, గుంటూరు జిల్లా, భట్టిప్రోలు గ్రామం వద్ద ఉన్న సర్వే నం.424/10, ఇ.నం.7-78 కలిగి ఉన్న 129 చ.గ. లేదా 160.53 చ.మీ. యొక్క విస్తీర్ణం ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులచే: తూర్పు: పంచాయతీ బజార్, పడమర: మారుటోరి రామారావు స్థలం, ఉత్తరం: వాసవీ ఆర్య వైశ్య కల్యాణ మండపం యొక్క ఆస్తి, దక్షిణం: నల్లపాటి శ్రీమన్నారాయణ యొక్క స్థలం. **డిమాండ్ ప్రకటన:** రూ.16,95,519.31/- (రూపాయలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల పందొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) 22.12.2021 నాటికి భవిష్యత్ వడ్డీ మరియు ధరలు కలుపుకొని, **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తేదీ:** 20.11.2024 | రూ. 18,11,453/- | రూ. 1,81,145/- |

**ఆస్తి యొక్క తనిఖీ** : 18.08.2025 ఉ.11.00 గం. నుండి మ.02.00 గం.కు
**బిడ్ దాఖలుకు చివరి తేదీ** : 19.08.2025 సా.5.00 గం. వరకు
**ఇ-వేలం యొక్క తేదీ** : 20.08.2025 ఉ.11.00 గం. నుండి మ.1.00 గం.మధ్యలో. ఒక్కొక్క 5 నిమిషాల యొక్క పొడిగింపుతో

**అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు:**

1) ఆస్తి, రిజర్వ్ ధర కంటే కిందకు తక్కువకు అమ్మబడదు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా RARCచే, అమ్మకం ధ్రువపరచబడవలెను.
2) ఇ-వేలం ఆన్‌లైన్ M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.68, గుర్‌గావ్, హర్యానా పిన్ కోడ్ 122003 ద్వారా నిర్వర్తించబడుతుంది.
3) ఇ-వేలంలో పాల్గొనే ముందు, కాగోరు బిడ్డర్లు చెల్లుబాటు కలిగిన ఇ-మెయిల్ ఐడి కలిగి ఉండి మరియు పోర్టల్ www.bankeauction.com వద్ద వారి పేర్లు నమోదు చేసుకొని మరియు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొంది ఉండవలెను.
4) కాగోరు బిడ్డర్లు ఇ-వేలం గురించిన ఆన్‌లైన్ శిక్షణను, M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి పొందవచ్చును (సంప్రదించవలసిన వ్యక్తి: ధరణి కృష్ణ మొబైల్ +91 9948182222 Delhi@c1india.com లేదా Support@bankeauctions.com (హెల్ప్‌లైన్ నం.7291981124, 25, 26)
5) RARC 059 (RH DFCL HL) ట్రస్ట్ కొరకు ఆస్తి బయానా (EMD)ను RTGS/NEFT ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కరంట్ అకౌంట్ నం.6742557088కు బయానా డిపాజిటెడ్ చేయవలెను. బ్యాంక్ యొక్క పేరు: ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్: శాంతాక్రజ్ వెస్ట్ బ్రాంచ్, ముంబై 400054, లబ్ధిదారుని పేరు: RARC 059 (RH DFCL HL) ట్రస్ట్, IFSC కోడ్: IDIB000S010. EMD నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరింపబడవని దయచేసి గమనించండి.
6) RARC 080 (RH DFCL HL) ట్రస్ట్ కొరకు ఆస్తి బయానా (EMD)ను RTGS/NEFT ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కరంట్ అకౌంట్ నం.122505002146కు బయానా డిపాజిటెడ్ చేయవలెను. బ్యాంక్ యొక్క పేరు: ICICI బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: వీరా దేశాయ్ బ్రాంచ్, ముంబై 400058, లబ్ధిదారుని పేరు: RARC 080 (RH DFCL HL) ట్రస్ట్, IFSC కోడ్: ICICI0001225. EMD నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరింపబడవని దయచేసి గమనించండి.
7) రిజర్వ్ ధర కంటే తక్కువనున్న బిడ్స్ మరియు లేదా EMD సొమ్ము లేకుండా అంగీకరించబడవు. బిడ్డర్లు వారి తదుపరి బిడ్ సొమ్మును మల్టీపుల్‌లో లాట్ ఒక్కొక్కటికి రూ.5000కు పెంచుకొని చేసుకోవచ్చును.

వార్త

అందరికి కంటే ఆనందం పొందే వ్యక్తి ఎవరు? ఇతరుల సుగుణాల్ని మెచ్చుకోగలిగి, ఇతరుల సుఖం చూసి ఆనందించగల మనిషి.

-గెథే

# స్థానిక ఎన్నికలు బిజెపి సారథికి అగ్నిపరీక్ష?

ఏ పార్టీ లోనైనా 'కత్తి మీద సాము' లాంటి ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యం అన్నట్లు రాజకీయ నాయకులు భావించినా, ఏ వర్గానికీ చెందని నాయకుడిగా ఎన్నికయిన కొత్త తెలంగాణ బిజెపి అధ్యక్షుడు అందరినీ కలుపుకొనిపోవటానికి కృషి చేస్తున్నట్లు ఒక నమ్మకాన్ని పార్టీలో కలిగిస్తే చాలు! పరిస్థి తులతోపాటు వర్గాలు కూడా సర్దుకుంటాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు రాంచంద్రరావుకు మొదటి అగ్నిపరీక్ష అనుకోవాలి.ఆయన పనితీరు, కాండిడేట్ల ఎంపికలో ఆయన పాత్ర, శైలీ, అందరిని కలుపుకొని పోగలడు అన్న నమ్మకం ఈ మొదటి పరీక్షలో ప్రదర్శించగలుగుతే రాంచంద్రరావు పార్టీలో ఇన్నేళ్లు చేసిన కృషి ఫలించినట్లవుతుంది. ఆయన ఎంపిక సహేతుకమే అన్న పేరు కూడా హైకమాండ్‌కు వస్తుంది. ఎన్నో సలహాలూ, ఆలోచనలూ పార్టీలతో నిమిత్తం లేనివారు చెప్పటం సహజమే కానీ క్షేత్రస్థాయిలో పార్టీ అగ్రస్థాయిలో పనిచేసే నాయకుడు ఆచితూచి అడుగేసినప్పుడే అన్నిట్లోనూ విజయం పొందలేకపోయినా పార్టీ కోసం శ్రమించిన మంచి నాయకుడు అన్న పేరు తెచ్చుకుంటే చాలు! అదే పదికాలాలపాటు రాజకీయాల్లో సేవ కోసం ఉండేట్లు చేస్తుంది.



రావులపాటి సీతారాం రావు

తెలంగాణ బిజెపి కొత్త సారథిగా నారపరాజు రాంచంద్రరావు నియామకం కొందరికి ఆశ్చర్యం కలిగించినా ఆయన గత చరిత్ర పార్టీలో ఒక్కొక్క మెట్టు నిదానంగా ఎక్కుతూ పైకి వచ్చిన తీరు బహుశా ఢిల్లీలోని బిజెపి నాయకత్వానికి నచ్చి ఉండొచ్చు. అందుకే కాబోలు చాలా సార్లు వాయిదాలు పడ్డా ఎంపిక చివరకు రామచంద్రరావును వరించింది. కొత్తగా బలం కోసం బిజెపి,తెలంగాణ ఇతర పార్టీల నుంచి పేరున్న నాయకులను చేర్చుకొని కొందర్ని ఎంపిలుగా గత సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకుంది. అందుకే ఈ పార్టీ పగ్గాలు తమకు దక్కుతాయని బిజెపి తీర్థం పుచ్చుకున్న కొందరు ఇతర పార్టీల ప్రముఖులు ఆశపడ్డారు కానీ రాంచంద్రరావును అధ్యక్షుడిగా ప్రజాస్వామ్య పద్ధతులతో ఎన్నిక అయినట్లు ప్రకటించినా హైకమాండ్ మాటే ఎంపిక రూపంలో జరిగినట్లు అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రలో మాధవ్ ఎన్నిక కూడా సాంప్రదాయ పద్ధతులలో, బిజెపి నమ్ముకున్న ఆశయాల మేరకు జరగడం అందరూ గమనించారు. రాంచంద్రరావుకు అనేక విషయాలు కలిసి వచ్చాయి. మొదటిది ఆయనఆర్.యస్.యస్ బాక్‌గ్రౌండ్, రెండవది విద్యార్థి దశ నుంచీ బిజెపిని నమ్ముకున్న తీరు, మూడవది వివాదరహితంగా ఉంటూ ఎవరినీ నొప్పించని మనస్తత్వం, నాలుగవది పేరున్న లాయర్‌గాఢిల్లీ వర్గాలలో కూడా తెలిసిన విషయం. రాంచంద్రరావులోని ప్రత్యేకత ఏమిటంటే తన పార్టీలో మొదటి నుంచీ తనతో పాటు ఉన్న వారిలో కొందరు అనేక కారణాల వల్ల ఏ అవకాశం వచ్చినా, అందిపుచ్చుకొని, రాంచంద్రరావు పేరు తెర మీదికి వచ్చినప్పుడు మాత్రం నాజుగ్గా పక్కకు నెట్టివేసేట్లు చేసినా, వీరితో విభేదించలేదు. ఆ కారణంతో వారితో వ్యక్తిగతంగా పార్టీలో శత్రుత్వం పెంచుకోలేదు. మరీ ముఖ్యంగా సమయం వచ్చినప్పుడు ఆలస్యమైనా తనకు రావాల్సిన పదవి వస్తుందన్న ప్రగాఢ నమ్మకం. అన్నిటినీ మించి తన కొక వర్గాన్ని ఏర్పరుచుకోకపోవటం. ఇవన్నీ ఆయనను అధ్యక్ష పదవికి అర్హుడిని చేశాయి. పదవుల దృష్ట్యా ప్రత్యక్ష ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీని తక్కువ ఓట్లతో ఆయన గెలవకపోవడం, అటు తర్వాత ఒక దశలో ఎమ్మెల్సీగా గెలవడం కలిసి వచ్చాయి. అన్నిటిని మించి పార్టీ పట్ల ఆయనకున్న 'లాయల్టీ' రాష్ట్రంలోని ఏ వర్గానికి చెందని నాయకులతోపాటు ఢిల్లీలోని బిజెపి ప్రముఖులను కూడా ఆకర్షించటం వల్ల గట్టిపోటీ ఉన్నా రాంచంద్రరావుకు అరుదైన అధ్యక్ష పదవి లభించింది. తెలంగాణలో సోషియో ఎకనామిక్, ఎడ్యుకేషన్ ఎంప్లాయి మెంట్ పొలిటికల్ కాస్ట్ సర్వే ప్రకారం దాదాపు 3,54, 77,554 ప్రజలల్లో 1,12,15,134 కుటుంబాలలో వెనుక బడిన తరగతుల వారు 56.33శాతం తెలంగాణా జనాభాలో ఉంటే (10.08 శాత బి.సి ముస్లింలను కలుపుకొని) ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ముస్లిలు 12.56శాతం (అందులో 2.48శాతం ఓ.సి ముస్లింలు) అగ్రకులాల వారు 13.3 శాతం జనాభా లెక్కల ప్రకారం ఉన్నారు. రాంచంద్రరావు వెనుకబడిన తరగతుల వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తే మెరుగైన అధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకోవచ్చు.




రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో ఆ లక్ష్యాన్ని ప్రధానంగా పెట్టుకోవల్సిన అవసరం ఈ కొత్త అధ్యక్షుడికి ఉంది. తెలంగాణ గ్రామ ప్రాంతాలలో ఇంత వరకూ బిజెపి చొచ్చుకొని పోయిన దాఖలాలు లేవు. గ్రామం నుంచి వచ్చినవాడిగా రూరల్ ప్రాంతాలలోని కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ఇప్పుడున్న పరిస్థితులలో బాగా తిరుగుతూ, ఆ టాస్క్‌ను గుర్తించటమేకాకుండా వారిని లోకల్ బాడీ ఎన్నికలలో పార్టీకి ఓట్లు ఆకర్షించుకొనే విధంగా కృషి చేస్తే అతని ఎంపికకు న్యాయం చేకూర్చినట్లవుతుంది. అగ్రవర్ణాలకు చెందిన వాడిగా, బిజెపికి సానుకూలంగా ఉన్న ఆ వర్గాల వారితో పాటు మరికొందరిని కూడా తన నాయకత్వంలో ఆకర్షించగలిగితే ఆ వర్గాలు కూడా ఆసరా దొరికిందని భావిస్తాయి. అధ్యక్షుడిగా ఎన్నికయిన తర్వాత రాంచంద్ర రావు మాట తీరు మార్చుకున్నట్లుంది. యుద్ధానికి 'సై' అన్న రీతిలో ప్రకటనలు చేయడం రాంచంద్రరావుకున్న పాత ఇమేజిని అంటే 'నిదానస్థుడు' అన్న పేరును పక్కకు తొలగించినట్లయింది. ప్రస్తుత రాజకీయాల్లో సాదాసీదాగా ఉంటే ప్రజలకు ముఖ్యంగా ఓటర్లకు నచ్చదు. ఢీ అంటే ఢీ అన్నట్లుగానే ఉండాలి. తెలంగాణలో ఉన్న ముఖ్యమైన పార్టీలను విమ ర్శించటంలో వెనుకడుగు వేయటం లేదు. అయితే హద్దు విడిలో 'రాజకీయ గ్రామర్'ను విస్మరించకూడదు. పరుష పదాలు వాడొచ్చు కానీ వ్యక్తిగతంగా, ప్రత్యర్థులను నొప్పించే విధంగా పరుషత్వం రాజకీయాల్లో పనికిరాదు. కొందరికి ఆ పోకడ 'భలే' అనిపించేట్లు ఉన్నా సామాన్య జనానికి అలాంటి తీరు నచ్చదు అని అనేక ఎన్నికలు నిరూపించాయి. ఆ సంగతి గమనంలోకి తీసుకొని పోకడలో 'ఎగ్రెసివ్'గా కనపడినా మాటలోని మంచితీరును ఆవేశంలో విస్మరించకూడదు. అధ్యక్షుడిగా ఎంపికకాగానే రాంచంద్రరావు మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్తలను తనే అధ్యక్షుడిగా ఎన్నికయినట్లు భావించమని అడగడం, కార్యకర్తలను కలుపుకొనిపోయే మనస్తత్వాన్ని ప్రతిబింబించినట్లయింది. కార్యకర్తల బలమే నాయకుడి బలం. ఆ విధంగా అనటం వల్ల ఆయన కార్యకర్తలతో మమేకం అయినట్లుగా రాజకీయాలు తెలిసిన వారు భావిస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలను ప్రభావితం చేసే అగ్రవర్ణాల వారిని ముఖ్యంగా రెడ్లనూ, వెలమలనూ, కమ్మవారిని రాంచంద్రరావు బిసిలకు మరింత దగ్గరకావటం కోసం వారిని దూరం పెట్టకపోయినా, ఎట్టి పరిస్థితులలో ఆ వర్గాలకు అలాంటి భావన కలిగించకుండా, చాకచక్యంగా అందరినీ కలుపుకొనిపోయే ఎజెండాను రూపొందించుకుంటే బిజెపి పెద్దలు ఆశించినట్లుగా ఆయన నాయకత్వం కొన్నాళ్లపాటు తెలంగాణ బిజెపిలో మనగలుగుతుంది, వర్ధిల్లుతుంది కూడా. ఆ ప్రయత్నం నిజాయితీగా చేయగలిగినప్పుడే కొత్త అధ్యక్షుడు అందరివాడే అన్న విశ్వాసం కార్యకర్తలకే కాకుండా తెలంగాణలోని బిజెపి నాయకులకు కూడా క్రమంగా ఏర్పడుతుంది.ఏ పార్టీలోనైనా 'కత్తి మీద సాము' లాంటి ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యం అన్నట్లు రాజకీయ నాయకులు భావించినా, ఏ వర్గానికీ చెందని నాయకుడిగా ఎన్నికయిన కొత్త తెలంగాణ బిజెపి అధ్యక్షుడు అందరినీ కలుపుకొనిపోవటానికి కృషి చేస్తున్నట్లు ఒక నమ్మకాన్ని పార్టీలో కలిగిస్తే చాలు! పరిస్థితులతోపాటు వర్గాలు కూడా సర్దుకుంటాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు రాంచంద్రరావుకు మొదటి అగ్ని పరీక్ష అనుకోవాలి.ఆయన పనితీరు, కాండిడేట్ల ఎంపికలో ఆయన పాత్ర, శైలీ, అందరిని కలుపుకొని పోగలడు అన్న నమ్మకం ఈ మొదటి పరీక్షలో ప్రదర్శించగలిగితే రాంచంద్రరావు పార్టీలో ఇన్నేళ్లు చేసిన కృషి ఫలించినట్లవుతుంది. ఆయన ఎంపిక సహేతుకమే అన్న పేరు కూడా హైకమాండ్‌కు వస్తుంది. ఎన్నో సలహాలూ, ఆలోచనలూ పార్టీలతో నిమిత్తం లేనివారు చెప్పటం సహజమే కానీ క్షేత్రస్థాయిలో పార్టీ అగ్రస్థాయిలో పనిచేసే నాయకుడు ఆచితూచి అడుగే సినప్పుడే అన్నిట్లోనూ విజయం పొందలేకపోయినా పార్టీ కోసం శ్రమించిన మంచి నాయకుడు అన్న పేరు తెచ్చుకుంటే చాలు! అదే పదికాలాలపాటు రాజకీయాల్లో సేవ కోసం ఉండేట్లు చేస్తుంది. ●

# బదలీ వివాదాల్లో 'గ్రామాలు'

ప్రజామోద యోగ్య నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఎప్పుడూ ఆపసోపాలు పడుతుంటాయి. ఒక్కోసారి అనవసర బేషజాలకు పోయి ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజామోద యోగ్యం కాకపోవచ్చు. అయినా కొన్నిటిలో తలదూర్చి మంచి నిర్ణయాలు తీసుకునే విషయంలో 'తప్పు'లో కాలు వేస్తుంటాయి. వాటిని సరిచేయడంలో ఎటూ తెగక ప్రజలకు తామేం చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడ్తుంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వానికి తీరని కష్టం వచ్చింది. ఒకపక్క రాష్ట్రాల పునర్విభజనలో తెలంగాణ ప్రాంతంలోని కొన్ని గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపారు. వాటిపై ఇరు రాష్ట్రాలూ తమకే కావాలని పట్టుపడుతున్నాయి. ఎవరివాదన వారికుంది. అలాగే భద్రాచల శ్రీ రామచంద్రుని ఆలయం, అక్కడి ప్రజలు ఖమ్మం జిల్లాలోనూ, వారి భూములు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నాయి. రాముడు అందరివాడూ కనుక పెద్దగా ఇబ్బందులేమీ ఉండకపోవచ్చు. కానీ భద్రాచలం వాసుల భూములు 'సమీప ఆంధ్రప్రదేశ్‌కు మారిన గ్రామాల్లో ఉన్నప్పుడు భూములకు సంబంధించిన సాగు ప్రణాళికలు, వ్యవసాయ విధానం, సమగ్ర నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. గోదావరికి వరదలొచ్చినప్పుడు వాటి నిర్వహణలో కూడా ఇరు ప్రభుత్వాలలో ఆంధ్రప్రదేశ్ ఇటీవలి వరదల్లో తెలంగాణ నుంచి తీసుకున్న గ్రామాల అవసరాల నిర్వహణ, 'బాధితుల సంరక్షణ'లో విపరీతమైన ఇబ్బందులేర్పడిన విషయం తెలిసిందే. ప్రకృతి బీభత్సాలను ఆపడం, రాకుండా నిరోధించడం మానవుని చేతిలో లేని విషయం. కావున సమగ్ర యాజమాన్య నిర్వహణ ఒక్కటే మార్గం. ఈ పదేళ్లలోనూ ఆంధ్రప్రదేశ్‌లో చేరిన తెలంగాణ గ్రామాల సమస్యలు ఎటూ తీరలేదు. పోలవరం ముంపు గ్రామాలు వాటి బాధ్యతల రీత్యా ఆయా గ్రామాలు తమకే కావా లని పోరాడి మరీ ఆంధ్రప్రదేశ్ వాటిని 'ప్రత్యేక చట్టం' ద్వారా తనలో ఇముడ్చుకుంది. అంతా జరిగాక అక్కడి వారి భాష, యాస, జీవన విధానం మాది కనుక వారి పర్యవేక్షణ మాకే కావాలి ఆయా గ్రామాలను మాకే కలిపే యండని ఇప్పటికీ తెలంగాణ వాదిస్తోంది. అడపాదడపా ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించింది కూడా. మరో విషయంలో కూడా తెలంగాణ గ్రామవాసుల ఆవే దన పట్టించుకోకుండా చాపకింద నీరులా ఆదిలాబాద్ ప్రాంతంలోని 14 గ్రామాలను సొంతం చేసుకోవాలన్న పూనికతో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. రేపోమాపో తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలు తమవేనంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ప్రకటనతో ఆయా గ్రామాల వారు ఆందోళన బాటపట్టారు.ఆదిలాబాద్ కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకున్నారు. తమ ప్రాంతంలో ఎన్నికలు జరుగుతాయా లేక 'జరుగుతున్న తంతు' రావణకాష్టంలా సాగుతుందా అనే మీమాంస వారిలో ఏర్పడింది.దశాబ్దాల క్రితం సమసిపోయి తెలంగాణ ప్రభుత్వంతో మమేకమై సజావుగా జీవనం సాగిస్తున్న గ్రామీణులకు నిద్రపట్టడంలేదు. భౌగోళికంగా కొన్ని సమస్యలుండొచ్చు. కానీ వాటి పరిష్కారం ప్రజలకు ఆమోదయోగ్యంగా జరగాలి,తప్ప ఆయా ప్రభుత్వాల సొంత నిర్ణయం కాకూడదు. సరిహద్దు రాష్ట్రాల మధ్య మిశ్రమ భాషల వాడకం ఉన్నట్లే, నీటి పంపిణీలు ఉంటాయి. వాటి వ్యత్యాసాల తీరుతెన్నులను క్రమబద్ధీకరించుకోకుండా భూభాగాలను ఇటూ అటూ కలుపుకోవాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఇదేదో రెండు రాష్ట్రాల వాదనతోనే కాదు అక్కడ ఉన్న ప్రజల ఆమోదంతో జరగాలి. ఇలాంటి సమస్యలను సున్నితంగా డీల్ చేయాలి. సంక్లిష్టం చేయరాదు.భారతదేశంలో ఏ భూభాగాన్ని ఎటు కలపాలన్నా, రాష్ట్ర సరిహద్దులు మార్చాలన్నా స్థానిక ప్రభుత్వాల అభిప్రాయంతోపాటు జనాభిప్రాయం సమగ్ర సర్వే నివేదికలతో పార్లమెంటులో చర్చ జరగాలి. ఏకాభిప్రాయం రావాలి. గతంలో రాష్ట్రాల విభజనలన్నీ ఆ మేరకే జరిగాయి. ఇప్పుడైతే స్థానిక పాలకులు అవేమీ లేకుండా తమ సొంత అభిప్రాయాలను ప్రజలపై రుద్ది తమ అనుచిత ప్రసంగాల ద్వారా సమస్యను సంక్లిష్టం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. భౌగోళిక సరిహద్దులు మార్చాలనుకున్నప్పుడు తీసుకోదగిన చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందితే మొత్తం పాలనలోనే ఏలికలు వైఫల్యం చెందినట్లు. ఈ విషయాన్ని తెలుసుకోలేక ప్రజాబాహుళ్యంలో ప్రభుత్వాలు చులకన అయిపోతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని చంద్రపూర్ జీవతీ తహశీల్‌లోని గ్రామాల బదలీ అంశం ఈనాటిది కాదు. 1987 నాటిది. ఆయా గ్రామాల్లో ఇరు రాష్ట్రాలు వారి వారి పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ విషయం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అంతకు ముందే కెకె నాయుడు కమిటీ వేసినా ఫలితం లేకపోయింది. తాజాగా మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ భవాంకులే ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలనూ తమ రాష్ట్రంలో కలుపుకునే విలీన ప్రక్రియను ప్రారంభించినట్లు ప్రకటించారు. చిత్రమేమిటంటే మహారాష్ట్ర రెవిన్యూ సరిహద్దుల్లో ఉందని ఆ రాష్ట్రం రోడ్లు, నీటి పథకాలు, పాఠశాలల నిర్వహణ చూస్తుంటే విద్యుత్ సరఫరా చేస్తున్న తెలంగాన పాలనా పెత్తనం చేస్తోంది. ఒకపక్క ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య జలజగడాలతోనే సతమతమవుతున్న రాష్ట్రాలకు 'గ్రామాల బదిలీ' వివాదాలు కొత్త తలపోటు. వీటిని జనాంతికంగా కాకుండా జనాభిప్రాయ సేకరణతో సామరస్యంగా పరిష్కరించుకోవడం సర్వశుభప్రదం.

ధమనులు గట్టి పడటం ద్వారా కంటే గుండె రాయి అయినప్పుడే, మనిషి వయస్సు మళ్లిన వాడవుతాడు.



సెనెకా

సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.



అబిగైల్ ఆడమ్స్

# ప్రజావాక్కు



### చిరు వ్యాపారులకు జి.ఎస్.టి నోటీసులా?

గత రెండు రోజులుగా కర్ణాటక రాజధాని బెంగళూరు లోని కొన్ని ఏరియాల్లో చాలా మంది వీధి వ్యాపారులు, చిరువ్యాపారులు యుపిఐ క్యూఆర్ కోడ్ స్కానర్ల ప్రక్కన పడేసి నగదుఇవ్వాలని వినియోగదారులను కోరుతున్నారు.చాలాషాపుల ముందు నో యుపిఐ.. ఓన్లీక్యాష్ అనే బోర్డులుదర్శనమిస్తున్నాయి.రోజుకి సుమారు రూ.మూడు వేలు వ్యాపారంచేసి వచ్చే కొద్దిపాటి లాభంతో జీవిస్తున్న చిరు, చిన్న వ్యాపారులపై జి.ఎస్.టి అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. జి.ఎస్.టి అధికారులు నుండి కొన్ని లక్షల రూపాయల పన్ను చెల్లింపు డిమాండ్‌తో చిన్న వ్యాపారుల్లో భయాందోళనలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాణిజ్య పన్నుల శాఖకు దిశానిర్దేశం చేసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఆంధ్రప్రదేశ్ పత్రికను పునరుద్ధరించాలి

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా కొన్ని దశాబ్దాలపాటు క్రమం తప్పకుండా ప్రచురితమైన ఆంధ్రప్రదేశ్‌మాసపత్రిక వైసీపీ హయాంనుండి నిలిచిపోయింది. ప్రభుత్వ పథకాల గురించిన పూర్తి సమాచారంతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసంస్కృతిని, సాహిత్యాన్ని, సమకాలీన పరిస్థితులను ప్రతిబింబించే కథనాలతో ఈ పత్రిక అతి తక్కువ ధరలో లభించేది. దీనిలో ప్రచురించబడేకథలు, కవితలు,సాహితీవ్యాసాలు పాఠకులనుఎంతగానో అలరించేవి. అలాంటిది రాష్ట్రం విడిపోయాక తొలి టీడీపీ పాలనలో ఈ పత్రికను పూర్తిగా ప్రభుత్వ సమాచారానికే పరిమితం చేసి కొనసాగించారు. తదనంతరం వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా ఆపేసింది.

- పి.వి.ప్రసాద్, విజయవాడ

### ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలి. అటెండర్ నుండి ఐఏఎస్ అధికారి వరకు ఉద్యోగ సమస్యలు. ఉద్యోగ సంఘాల నాయకులు చెప్పే సమస్యల పరిష్కారం కోసం తప్పని సరిగా ఉద్యోగుల గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేయాలి. ఇందులో ఉద్యోగ వికలాంగులకు సంబంధించిన సమస్యలు మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### సేవల నుంచి తొలగించాలి

భారత వైమానిక దళంలో గత నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న జగ్వార్ యుద్ధ విమానాలను క్రమంగా సేవల నుంచి తొలగించాల్సిన అవసరం కొనసాగుతోంది. 1980లలో ప్రవేశ పెట్టిన ఈ విమానాలు అప్పట్లో విస్తృత స్థాయిలో ఉపయోగ పడినప్పటికీ, ప్రస్తుతం మారుతున్న యుద్ధ పరిస్థితులకు ఇవి అనువుగా లేవని పలు వర్గాలు భావిస్తున్నాయి. ఈ విమానాల వేగం,రాడార్ వ్యవస్థలు,ఆధునిక దాడి సామర్థ్యాల్లో పరిమితులున్నాయి. ఆధునిక యుద్ధ విమానాలతో పోలిస్తే, ఇవి సామర్థ్యంలో వెనుకబడి ఉన్నట్లు తేలిపోతోంది. ప్రపంచ స్థాయిలో ఇతర దేశాలు తమ వైమానిక దళాలను ఆధునీకరిస్తున్న సమయంలో, పాతవైన వేదికలపై ఆధారపడటం సాంకేతికంగా వ్యూహాత్మకంగాఅనవసరం.ఇంకా, వీటినిర్వహణ ఖర్చులు అధికంగా మారాయి. విడిభాగాల కొరత, మరమ్మతుల ఆలస్యం, గడువు దాటి సేవలందిస్తున్న విమానాల వల్ల ఆపరేషనల్ సిద్ధతపై ప్రభావం పడే అవకాశం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### విద్యా వ్యవస్థకి పట్టుకొమ్మలు

ఏ రాష్ట్రంలో అయిన ప్రభుత్వ పాఠశాలల్లో అయిన ప్రైవేట్ స్కూల్స్ లో అయిన ప్రాథమిక పాఠశాలలే మూలం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలి అంటే సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నెలకొన్న అపోహలు తొలగించాలి. అందుకు ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులదే. ఇందులో స్కూల్ అసిస్టెంట్ యస్.జి.టి ఇద్దరి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి.బడిబాట కార్యక్రమంలో అందరు టీచర్లు కలిసి పాల్గొనాలి. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

- రావుల రామ్మోహన్ రెడ్డి, హైద్రాబాద్

### పాచి పట్టిన నీరు పొలాలకా?

రైతుకు జీవనాధారం పంట అటువంటి పంటలను రైతులు వర్షాధారంగా నదులు, కాలువ నీటిని వినియోగించి పంటలు పండిస్తారు. ఐతే బేసిన్‌ల ద్వారా నిలువ ఉంచిన నీటిని ఎత్తిపోయడం ద్వారా వచ్చే నీరు నాచుతో పాచి నీరుగా మారుతుంది. పైపుల ద్వారా నీరు నిలువ ఉంటే పాచి పట్టిన నీరుగా మారుతుంది. కావున ప్రభుత్వాలు పాచి నీటిని శుద్ధి చేసి పొలాలకు అందిస్తే బాగుంటుంది.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భూభారతితో 'ధరణి' సమస్యల పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజలు భూసంబంధిత సమస్యలతో సతమతమయిన సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ధరణి పోర్టల్ బాధితుల అవస్థలు అయితే వర్ణనాతీతమే. రకరకాల సమస్యలతో జనం ఇక్కట్లు పడ్డారు. ఇప్పటికీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ధరణి స్థానంలోభూభారతి చట్టం తీసుకొచ్చింది. సుమారు 9వేల పైచిలుకు భూభారతి సదస్సులు నిర్వహించి జనం నుంచి సుమారు 3 లక్షలా 30 వేలకు పై చిలుకు దరఖాస్తులను స్వీకరించింది. అయితే, వీటి పరిష్కారానికి ప్రజాప్రభుత్వంలో ఆస్కారం ఉంటుందని జనం ఎంతో ఆశగా, ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కారు ఎంతో జాగ్రత్తగా ఆచితూచి భూసంబంధిత సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి. రెవెన్యూ శాఖ మంత్రి ఆగస్టు 15 లోపు భూసమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. దాంతో రెవెన్యూ శాఖ వాళ్లకు పంద్రాగస్టు అనేది డెడ్‌లైన్‌గా మారింది. ఇక్కడే అసలు చిక్కులు వచ్చి పడ్డట్టయింది. ఆగస్టు 15 లోపు అప్లికేషన్లను ఏ మేరకు పరిష్కరిస్తారనేది కీలకం కానుంది. భూసంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కీలకంగా పని చేయాలి. కాగా, క్షేత్రస్థాయిలో యంత్రాంగం కొరత కొట్టొచ్చినట్టు కనిపిస్తు



న్నది.ప్రజల సమస్యలను ప్రభుత్వం నిజంగా పరిష్కరించాలనుకుంటే రెవెన్యూ శాఖలో గ్రామాల్లో కీలకంగా వ్యవహరించాల్సిన గ్రామ పాలనా అధికారులను(వీఏవో) వెంటనే అధిక సంఖ్యలో నియమించాలి. తద్వారా గ్రామాల్లో రెవెన్యూ చిక్కులకు చెక్ పడే ఆస్కారం ఉంటుంది. అలా కాకుండా డెడ్‌లైన్ విధించి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేస్తే మళ్లీ సేమ్ తప్పులు రిపీట్ అయ్యే చాన్సెస్ మెండుగా ఉంటాయి.ఈ విషయాలను గమనించి సర్కారు ఆ దిశగా ఆలోచన చేయాలి. గతంలో గ్రామస్థాయిలో కీలకంగా వ్యవహరించే వీఆర్వోలు ఉండేవారు. కానీ,వారిని తీసేశారు. ఇప్పుడు సరికొత్త పేరు(వీఏవో)తో మరొక పోస్టును క్రియేట్ చేస్తున్నారు. ఇకపోతే రాష్ట్రంలోని కొన్ని మండలాల్లో అయితే తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆయా చోట్ల సమస్యల పరిష్కారానికి సిబ్బంది అవసరముంటుంది. లైసెన్సుడ్ సర్వేయర్ల కొరత కూడా ఉంది. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సర్కారు పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే భూసంబంధిత సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. లేదంటే గతంలో ధరణి బాధితుల మాదిరిగానే భవిష్యత్తులో భూభారతి బాధితులు ఉండే ఆస్కారముంటుంది. అలాకాకుండా ఉండాలంటే ప్రభుత్వం మానవ వనరులను రెవెన్యూ శాఖలో పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ●

# విదేశీ వైద్య విద్యార్థుల సమస్యలకు చికిత్స ఎప్పుడు?

డాక్టర్ టి.సేవకుమార్

విదేశాలకు వైద్య విద్యనభ్యసించాలన్నా భారత్‌లో 'నీట్' పరీక్షలో ఉత్తీర్ణత కావాల్సిందే. విదేశాల్లో వైద్య విద్య ఖర్చు కాస్త తక్కువగా ఉండటం వల్ల, నీట్‌లోక్వాలిఫై అయి, స్వదేశంలో సీట్లు పొందని కొంతమంది ,ఇతర దేశాలకు వెళ్లి డాక్టర్ కలను సాకారం చేసుకుంటున్నారు. ఇప్పుడు బ్యాంకులు కూడా అతి సులువుగా విద్య రుణాలు ఇవ్వడంతో, ఇతర దేశాలకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది. మరి కొంతమంది ఆస్తులు ప్రైవేటుగా తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని ఆయా దేశాలకు వెళ్తున్నారు. అలా విదేశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ద్వారా ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ (ఎఫ్.ఎం.జి )పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష చాలా కఠినంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తోంది. అయితే ఈ పరీక్షలో 15 నుంచి 20కమించి విదేశీ వైద్య విద్యార్థులు ఉత్తీర్ణులైన సందర్భాలు లేవు.ఇదే పరీక్ష మన దేశపు వైద్య కళాశాలలో చదివిన విద్యార్థులకు పెట్టినా అంతకుమించి మంచి ఫలితాలు ఉంటాయని ఆశించలేము. కేంద్ర ప్రభుత్వం ఫైనల్ ఇయర్ పరీక్షకు బదులు స్వదేశీ ,విదేశీ విద్యార్థులకు ఒకే పరీక్ష 'ఎగ్జిట్ ఎగ్జామ్' పెట్టాలని నేషనల్ మెడికల్ కమిషన్' సూచించింది. అయినా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) వంటి వైద్య వృత్తి సంస్థలు, దాఖలైన కొన్ని వ్యాజ్యాల వల్ల కోర్టులు అడ్డుపడటంతో ఆ నిర్ణయం ఇంత వరకు అమలు కాలేదు. 'కరోనా' పేరిట ఆయా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలో విదేశీ వైద్య విద్యార్థుల పాలిటశాపం అయినట్లు విదేశీ విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమౌవుతోంది. అప్పట్లో విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని స్వదేశానికి రప్పించింది. ఆ తర్వాత కరోనా తగ్గినా వారి గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఆయా దేశాల వైద్య కళాశాలలు వారిని తిరిగి కాలేజీకి రమ్మని పిలువలేదు. తిరిగి వెళ్ళమని మన దేశమూ ప్రకటించలేదు.అయితే కొందరు మళ్ళీ ఆయా దేశాలకు వెళ్లి మరో సంవత్సరం అదనంగా ఫీజులు చెల్లించి, ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసి వచ్చారు. కొందరు మన దేశంలోనే వుండి, ఆయా కళాశాలకు మరో సంవత్సరం అదనంగా ఫీజులు చెల్లించి, ఆన్‌లైన్ మోడ్ ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ పూర్తిచేయగలిగారు. ఆయా దేశాలలో ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ ఆఫ్ లైన్ మోడ్ లేదా ఆన్‌లైన్ మోడ్‌లలో పూర్తి చేసిన వారు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ (ఎఫ్.ఎం.జి) పరీక్ష రాశారు. ఆ పరీక్ష పాసైనవారికి కూడా ఇప్పుడు తిప్పలు తప్పడం లేదు. 2023లో నేషనల్ మెడికల్ కమిషన్' (ఎన్ఎంసి), రాష్ట్రాల కౌన్సిల్‌లకు కొన్ని ఆదేశాలు చేసింది. ఆతర్వాత కాలంలో మరికొన్ని ఆదేశాలను జారీ చేసింది. వీటిలో ఏ ఆదేశాలను అమలు చేయాలన్న గందరగోళంలో వైద్య విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వాల మెడికల్‌కౌన్సిల్స్ అమలు జరిపిన ఆదేశాల మాటఏమిటి? ఏ ఆదేశాలను అయినా తు.చా తప్పక పాటించాలా? ఏమైనా మార్పులు చేసుకోవచ్చునా? అన్నది స్పష్టం చేయలేదు. అందువల్ల



రాష్ట్రాల మెడికల్ కౌన్సిల్‌ల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని రాష్ట్రాలు ఎఫ్.ఎం.జి పరీక్ష పాస్ అయిన వారందరికీ ఒకే సంవత్సరం ఇంటర్న్‌షిప్ కేటాయించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం ఎన్ఎంసి రూల్స్ తు.చ తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేసిది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లో గత ప్రభుత్వం నియమించిన కౌన్సిల్ సభ్యులందరు రాజీనామా చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలకు అరుగురు నామినేటెడ్ సభ్యులతో కౌన్సిల్‌ఏర్పాటు చేసింది. అప్పటివరకు ఏపీఎంసీ రిజిష్టార్ కౌన్సిల్ కార్యకలాపాలను నిర్వహించారు. అయితే ఎఫ్ఎంజి విద్యార్థుల విషయంలో కౌన్సిల్ లేకుండా తాము ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేమని చేతులు దులుపుకున్నారు. ఆరుగురు నామినేటి సభ్యులతో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపిక జరిగిన తర్వాత ఎఫ్ఎంజి విద్యార్థులపై దృష్టి సారించి ఒక ప్రత్యేక కమిటీని కూడా వేశారు. కమిటీ కూడా ఎన్ఎంసి నిబంధనలు అంటూ ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాల క్లర్క్‌షిప్, ఇంటర్న్‌షిప్ అంటూ ప్రతిపాదించింది. తమకు అనుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన విద్యార్థులకు తీవ్ర నిరాశ ఎదురయ్యింది. ఈపాటి నిర్ణయానికి 13 నెలల తర్వాత ఇలాంటి నిర్ణయం కాలం వృధా! వారెవరికీ ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది. కరోనా సమయంలో విదేశీ విద్యార్థులకులానే, మన దేశంలోని వైద్య విద్యార్థులకు కొన్ని నెలల పాటు ఆన్‌లైన్ మోడ్‌లోనే క్లాసులు జరిగాయి. అయితే పరీక్షలు లేటుగా నిర్వహించినందున ఆ సమయం కంపన్సేట్ చేశారు. విదేశీ వైద్య విద్యార్థులు కొందరు ఆ దేశాల వైద్య కళాశాలల నుండి కంపన్సేట్ సర్టిఫికెట్లు తీసుకువచ్చినా వాటిపై ఎ.పి. మెడికల్ కౌన్సిల్ వివిధ రకాల అభ్యంతరాలను వ్యక్తపరుస్తూ ఆమోదించడం లేదు. విదేశీ వైద్య విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి విలువైన సమయాన్ని కాపాడాలని, ఇప్పటికే ఐఎంఎ, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్, (అప్నా)రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. మన దేశంలో కరోనా సమయం రెండు సంవత్సరాలు మళ్లీ క్లర్క్‌షిప్ తర్వాత ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ అంటే ఇప్పటికే ఆరున్నర ఏళ్లు చదివిన విద్యార్థులు మరో రెండు లేదా మూడేళ్లు చదవాల్సివస్తే 8 నుంచి 9 ఏళ్ల టైం పడుతుందని ఆందోళన వ్యక్తం అవుతుంది. క్లర్క్‌షిప్ చేసే విదేశీ వైద్యవిద్యార్థుల నుండి నెలకు 5 వేలు లేదా ఆలోపు ఫీజులు కూడా ఆ యా కళాశాలలు తీసుకోవచ్చు అని ఎన్ఎంసి ఆదేశాలలో పేర్కొంది. మూలిగే నక్క మీద తాటిపండు పడింది అన్న చందగా అసలే వారు ఆర్థిక సంక్షోభంలో వుంటే మళ్ళీ ఈ ఫీజులు ఏమిటో అని ఆవేదక వ్యక్తం చేస్తున్నారు. వీరి పరిస్థితి ఇలా ఉంటే ఇంకా ఎఫ్.ఎం.జి పరీక్ష రాసి పాస్‌గాని 80 నుంచి 85 విద్యార్థుల పరిస్థితిపై స్పష్టత లేదు. ఇక బ్యాంకుల్లో విద్యా రుణాలు తీసుకున్న వారికి గడువు ముగిసి రుణం రీపేమెంట్ చేయాల్సివస్తుంది. ప్రైవేట్‌గా అధిక వడ్డీకి తెచ్చి ఫీజులు కట్టిన వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో ఎటు పాలుపోని స్థితిలో ఎఫ్ఎంజి విద్యార్థులు ధర్నాకు దిగారు.ఇప్పటికే మన రాష్ట్రంలో ఎఫ్ఎంజిలు ఒక సంవత్సరం పైగా వృధాగా గడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం గడిచిపోతుందన్న ఆందోళనలో తాడో పేడో తేల్చే వరకు ఉద్యమం విరమించేది లేదని విద్యార్థులు పట్టుపట్టి కూర్చున్నారు. వారి ఆందోళనను, భవిష్యత్తును, ఆర్థిక, మానసిక పరిస్థితులను దృష్టిలో పెటుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించవలసిన అవసరం ఎంతో ఉంది. కేవలం ఎంబీబీఎస్‌తో మాత్రమే ప్రాక్టీస్ చేసే సాహసం నేడు ఎవరు చేయరు. చేయలేరు. ఆసంపూర్తి క్లినికల్ ట్రైనింగ్ పేరుతో ఒకటి, రెండు, సంవత్సరాలు క్లర్క్‌షిప్ చేయమనడం ఎంతవరకు సమంజసం కాదు. విదేశీ వైద్య విద్యార్థులు ఎఫ్ఎంజి లాంటి కఠినమైన పరీక్ష పాస్ అయి వస్తున్నారు.ఆ పరీక్షకు అర్హతను పొంది, ఉత్తీర్ణత సాధించిన వారందరికీ మనదేశంలో ఒకసంవత్సరం తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ చేయమనడం సమంజసం. ●

# గుంటూరు వార్త

## ప్రజలకు అండగా సిఎం సహాయనిధి

### -రూ.42.14లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు క్రైమ్,జూలై 20,ప్రభాతవార్త :** సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ నిధులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య ఖర్చులు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయని ఈ భరించలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రభుత్వం సందర్భంగా లబ్దిదారులు భావోద్వేగంగా అండగా నిలుస్తోంది.ముఖ్యమంత్రి సహాయ నిధి తెలిపారు.ఈ చర్య సీఎం నారా చంద్రబాబు



ద్వారా లబ్దిదారులకు సకాలంలో సాయం అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపుతోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.నగరంలోని ఆయన కార్యాలయంలో రూ.42,14,861ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పేద లబ్దిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తోందని వైద్య అవసరాలు,ఆర్థిక నాయుడు దృష్టిలో పేదలపట్ల ఉన మానవీయ దృక్పధాన్ని ప్రతిబింభిస్తుందన్నారు.అన్ని వర్గాలకు ప్రభుత్వసేవలు చేరేలా ఆయన తీసుకుంటున్న చర్యల్లో భాగంగా,సీఎం ఆర్ఎఫ్ పంపిణీ కార్యక్రమంలో ఎంతో కీలకంగా నిలుసో _ంది.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి సర్వత్రా ప్రశంసల వర్ _ం కురుసో _ంది.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ భారత్ అవార్డులు పొందిన కార్పోరేషన్లను అభినందించిన సిఎం

**గుంటూరు తూర్పు, జులై 20 (ప్రభాతవార్త) :** జిఎంసికి సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీస్ అవార్డుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ



భారత్‌మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్ధ సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీస్ అవార్డు గెలుచుకుంది. ఈ సందర్బంగా గుంటూరు నగరపాలక సంస్ధను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర ప్రభుత్వం తరపున పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్‌లతో కలిసి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తిరుపతిలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌మిషన్ అవార్డులు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని కార్పోరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో ప్రజలకు స్వచ్ఛత సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు ఈ అవార్డులు ప్రేరణివ్వాలనీ, రాష్ట్ర ప్రభుత్వం దీనికి అన్ని విధాల సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్ధ ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ జె.రామారావు, మరియు ప్రజారోగ్య విభాగ కార్మికులు హాజరయ్యారు.


## ప్రభుత్వం పట్ల ప్రజా విశ్వాసం,సంతృప్తి వ్యక్తంచేసిన ప్రజలు

**గుంటూరు క్రైమ్,జూలై 20,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పర్యటించిన ప్రతి చోటా రోడ్లు,డ్రైన్లు,పారిశుధ్య నిర్వహణ,నిర్మాణాలు రూపేణా ఏదో ఒక అభివృద్ధి జరుగుతూనే ఉంది,కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై 95శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అని గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.స్థానిక 43వ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవి,మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు లతో కలిసి సుపరిపాలన - తొలి ఏడాది కార్యక్రమంలో పాల్గొన్నారు.అందులో భాగంగా డివిజన్‌లోని ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం పనితీరు,అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజాబిప్రాయలను ఆయన స్వయంగా సేకరించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిసు _న్నాయని ప్రజలు తనతో స్పష్టంగా పంచుకున్నారని చెప్పారు.వీధి కుక్కల సమస్యపై చట్టపరమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.జంతు సంరక్షణ చట్టాలను దృష్టిలో పెట్టుకొని సురక్షితమైన పరిష్కార మార్గం వెతుకుతున్నామని తెలిపారు.ఇక ఇళ్ళ పట్టాల సమస్యల విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు,కార్పొరేటర్లు,పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచుమల్లు నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

### ఎమ్మెల్యే ప్రత్తిపాటికి లోక్‌సత్తా నాయకుల వినతి

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: పట్టణంలోని 17వ వార్డు రాచుమల్లు నగర్‌లో పలు సమస్యలు పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులు లోక్‌సత్తా నాయకులతో కలసి ఆదివారం మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటిని ఆయన నివాసం వద్ద కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్ మాట్లాడుతూ రాచుమల్లు నగర్‌లో గవర్నమెంట్ ఆసుపత్రి పడమర వైపున ఉన్న రోడ్డును అభివృద్ధి చేసి సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కరెంటు స్దంభాలు ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి సానుకూలంగా స్పందించారని వీలైనంత త్వరగా ఆ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన చేస్తామని హామీ ఇచ్చినట్లు భానుప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచుమల్లు నగర్ వాసులు రమేష్,ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వరుస దొంగతనాలు.. బెంబేలు ఎత్తుతున్న గ్రామీణలు

**యడ్లపాడు, జులై 20, ప్రభాతవార్త :** రెక్కాడితే గాని డొక్కాడని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు దొంగలు. రోజంతా ఏదో ఒక పనులు చేసుకొని వచ్చి కొద్దిగ సేద తీరే సమయంలో వారి వస్తువులు మాయం అవుతున్నాయి. ఇవి ఎక్కువగా జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు సమీపంలోని గ్రామాలలోనే చోటుచేనుకుంటున్నాయి. మండల పరిధిలోని బోయ పాలెం గ్రామంలో గత వారం రోజుల క్రితం మిల్లులో పనులు నిర్వహించే శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన భార్య భర్త నెలజీతం తీసుకోవటానికి బోయపాలెం సెంటరులో ఉన్న ఏటీఎమ్ వద్ద నగదు డ్రాచేసుకొని వెళుతున్న సమయంలో మిల్లుకు సమీపం వచ్చేసరికి ఇరువురు అడ్డగించి వారికి కత్తులుచూపి బెదిరించి వారి వద్ద నున్న 15వేల రూపాయలు లాక్కొని పరారుఅయ్యారని, నెల అంతా



కాయకష్టంచేసుకొని చివరికి కష్టపడిన సొమ్ము దొంగల పాలైందని వారు బోరున విలపించారు. అదేవిధంగా వంకాయలపాడు గ్రామంలో సర్వీస్ రోడ్డుకు సమీపంలో ఉన్న ఇంటి ముందు బైక్‌ను దొంగిలించారని, మరుసటి రోజే ఒంటరిగా ఉన్న మహిళను గుర్తించి ఇంటిలోకి చొరబడి అమె దగ్గర ఉన్న హాండ్‌రైడ్ ఫోన్ మరియు కొద్దిగ నగదు లాక్కొని పరారయ్యారని వారు వాపోతున్నారు. వరుస దొంగతనాలతో బిక్కు బిక్కు మంటున్నారని అంటున్నారు. అంతేకాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న బోయపాలెం గ్రామంలో ఇటువంటి దొంగతనాలు అధికంగా జరుగుతున్నా ఎవరూ ఫిర్యాదు చేయటానికి భయపడుతున్నారని అంటున్నారు. ఎక్కడ దొంగతనాలు జరిగినా సొమ్ము రికౌరీలు మాత్రంనఇక్కడ జరుగుతున్నాయని, ఇందులో భాగంగా విశ్వశనీయ సమాచారం మేర గత నాలురోజుల క్రితం పసుమర్రు గ్రామంలో చోరీకి గురైన సుమారు 50లక్షల విలువ గలిగిన కేబుల్ ఇక్కడే లభ్య అయ్యిందని, దీనిపై గోప్యంగా మంతనాలు జరుపుతున్నారని, బయటకు పొక్కనీయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇందులో పెద్దల హస్తం ఉండటమే ప్రధాన కారణమని అంటున్నారు. దీనిపై స్దానిక పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరంచేసి దొంగల పని పట్టాలని అంటున్నారు. దీనిపై పోలీసులు స్పందించాలని వారు కోరుతున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**బాపట్ల,జులై20,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక మన జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు, ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయం నందు, రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు జరుగుతుందని శ్రీయుత జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.ఈ సందర్బంగా అదివారం ఆయన మాట్లాడుతూ దానితో పాటుగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## కళాకారులకు మరణం లేదు

### ప్రముఖ హరికధా భాగవతార్ నన్నపనేని సాంబశివరావుకు నాదెండ్ల నివాళి

తెనాలి, టౌన్ జులై 20 (ప్రభాతవార్త) : కళాకారులకి మరణం లేదని, కళాకారులు చిరంజీవులని వారు ప్రజల మనస్సులో చిరస్ధాయిగా ఉంటారని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ హరికథకులు కీర్తిశేషులు నన్నపనేని సాంబశివరావు భాగవతార్ పదవ సంస్మరణ సందర్బంగా ఆదివారం పట్టణంలోని కొత్తపేటలో గల రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన సభలో నాదెండ్ల ఆత్మీయ అతిధిగా హాజరయ్యారు. ముందుగా ప్రముఖ హరికథా భాగవతారిణి విన్నకోట రామకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. సభకు ప్రముఖ రంగస్థల కళాకారులు ఆరాధ్యుల కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఒంగోలుకి చెందిన ప్రముఖ హరికథా భాగవతారిణి ఎస్.వేదవతిచే శ్రీకృష్ణ రాయభారం, హరికథ, తిరుపతికి చెందిన ప్రముఖ హరికథ భాగవతారిణి ఎస్.వేదవతిచే శ్రీకృష్ణరాయభారం హరికథ, తిరుపతికి చెందిన ప్రముఖ హరికథ భగవతారిణి పసుపులేటి శివకుమారిచే, భక్త మార్కండేయ హరికథ పట్టణానికి చెందిన ప్రముఖ హరికథా గాన విధుషిమణి విన్నకోట రామకుమారిచే నర్తనశాల హరికథా ప్రదర్శనలు ఆహుతులని విశేషంగా కట్టుకున్నాయి. సభాధ్యక్షులు ఆరాధ్యుల కోటేశ్వరరావు మాట్లాడుతూ కీర్తిశేషులు ప్రముఖ హరికథా భాగవతార్ నన్నపనేని సాంబశివరావు హరికథ గానంలో రాష్ట్ర వ్యాప్తంగా పేరుగడించారన్నారు. ముఖ్యంగా ఆంజనేయుడి విషంతో ఆయన బాగా పేరొచ్చిందని, ప్రముఖ విద్యావేత్త తెల్లాకుల వెంకటేశ్వర్లు గుప్తా భాగవతార్ ప్రియశిష్యునిగా హరికధకి తన జీవితాన్ని అంకితమిచ్చారన్నారు. ఈ సందర్భంగా వేదిక అలంకరించిన ప్రముఖులు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత చందు రామారావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోటకూర వెంకట రమణరావు, పట్టణ రంగస్ధల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మీ, బెజ్జంకి నాగమణి, కోట అక్కేశ్వరరావు, న్యాయవాది హరిదాసు గౌరీశంకర్, విన్నకోట రామకుమారిలు మాట్లాడుతూ ప్రముఖ హరికథకులు కీర్తిశేషులు నన్నపనేని సాంబశివరావు హరికథా భాగవతార్‌గా అనేక ప్రదర్శనలు చేస్తూనే తన బిడ్డలని గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల



మనోహర్ మాట్లాడుతూ తెనాలి పట్టణ కంకళలకు కాణాచి అని, కానీ నేడు కాకారులు చాలా దయనీయ స్ధితిలో ఉన్నారని, కళాకారులకి విగ్రహాలు, పెట్టటం కాదని, వారు జీవించి ఉండగా ప్రోత్సాహం అందించాలన్నారు. తెనాలి ప్రాంతం అనగానే తెనాలి రామకృష్ణ కవి గుర్తుకు వస్తారని, అందు కోసం ప్రత్యేకంగా పట్టణంలో మార్కెట్ కూడలిలో తెనాలి రామకృష్ణ కవి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. కళాకారులని గౌరవించాలని,



ఆదరించాలని, అందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. కళాకారుల సంక్షేమానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహాయంతో సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్బంగా పలువురు పేద కళాకారులకి ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థిక సహాయం మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందించారు.

## రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్యరక్షణ కల్పించడమే మా బాధ్యత : రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి

**గుంటూరు విద్య,జూలై 20,ప్రభాతవార్త :** ఆరోగ్యభారతి ఆంధ్రప్రదేశ్ కార్యకర్తల ప్రాంత అభ్యాస వర్గ కార్యక్రమం స్థానిక హిందూ ఫార్మసీ



కళాశాల సెమినార్ హాల్లో జరిగింది.రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.ఆరోగ్యభారతి రాష్ట్ర అధ్యక్షుడు పిఎస్ రావు,ప్రముఖ యురాలజీ వైద్యులు కెఎస్ఎన్ చారి,కుమారస్వామి,అశోక్ అవర్తి,మురళీకృష్ణ,కాకాని పృద్వీరాజ్ తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం నగరంలోని ప్రముఖ ఆయుర్వేద వైద్యులను ఆరోగ్యశాఖ మంత్రి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాటా_డుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్షణ కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్య భారతి ప్రారంబించి నేటికి 25సంవత్సరాలు పూర్తిచేసుకుంది, భారతదేశంలో 85జిల్లాల్లో ఆరోగ్య భారతి విస్తరించింది.రాష్ట్రంలో 600మంది ఆరోగ్యభారతీ సభ్యులు పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.2030నాటికి హెర్బల్ ప్రొడక్ _ ఎగుమతి చేయడంలో భారత్ దేశంలోనే ప్రపంచ దేశాల్లో ప్రధమ స్థానంలో ఉంటుంది.2023లో క్యాన్సర్ రోగులు 73శాతం మంది దేశంలో ఉండడం ప్రధాన కారణం మన ఆహార లోపాలే నని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్ట్రోక్ వ్యాధికి సంబందించిన రూ.47వేలు విలువ చేసే ఇంజెక్షన్ 3వేల మంది రోగులకు ఉచితంగా చేసి ప్రాణాలు నిలిపిన ఘనత ప్రభుత్వాసుపత్రులకు చెందుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో కేంద్రం నుంచి వచ్చే ఆయుష్ నిధులను తీసుకోకుండా సర్వనాశనం చేశారు.ప్రపంచ యోగా దినోత్సవం పేరుతో వైజాగ్ నగరంలో నిర్వహించడంతో గిన్నిస్ రికార్డ్ _ దక్కింది.గత 5సంవత్సరాల కాలంలో జగన్ బ్రాండ్ మద్యం త్రాగి అత్యధికంగా బ్రెయిన్ స్ట్రోక్స్ వచ్చి మరణం పాలయ్యారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల సంఖ్య పెరగడం,ప్రైవేట్ ఆస్పత్రుల వారికి కొంచెం ఇబ్బందిగానే ఉందన్నారు.

## మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారు : విడదల రజని

**యడ్లపాడు, జులై 20, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రజలకు అలివిగాని మోస పూరిత హామీలను సూపర్ సిక్స్ పేరిట



అర్భాటంగా ప్రచారం చేసి చివరికి ప్రజలను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని నియోజకవర్గ వైయస్అర్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి నరసింహారావు అధ్యక్షతన అదివారం రాత్రి నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అమె ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. తొలుత పార్టీ ప్రవేశపెట్టిన కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం అమె మాట్లాడుతూ సంవత్సర కాలం పూర్తిఅయినా నేటికి పూర్తిస్దాయిలో హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని, ప్రజలను మభ్య పెట్టటమేగాని హామీల విషయంలో క్లారిటీ లేకుండా పోయిందని, ఇదేవిషయంపై గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు అందజేసిందని, ఇందులో భాగంగానే గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసిన విధానం నేడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన విధానంపై నాయకులు ఇంటింటికినప్రచారం చేసి ప్రజలకు తెలియజేయాలని కోరారు. అధిష్టానం అందరికి అండదండలు అందిస్తుందని, వీరి దుర్మార్గాలు చెప్పరాని విధంగా ఉన్నాయని, అన్నిటికి కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలనే సాగుతుందన్నారు. ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, ప్రజల తరుపున ప్రశ్నించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించుతున్నామని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్దాయి, గ్రామస్దాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా జవ్వాది ప్రమాణ స్వీకారం

**మంగళగిరి, జూలై 20, ప్రభాతవార్త:** మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా పెదవడ్లపూడి గ్రామానికి చెందిన జవ్వాది కిరణ్ చంద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు యార్డ్ ఛైర్మన్ గా జవ్వాది కిరణ్ చంద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఛైర్మన్ తో పాటుగా వైస్ ఛైర్మన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా నైనాలా లావణ్య, జగ్గరపు నాగకుమారి, బైరబోయిన పద్మావతి, నల్గొండ పరమేశ్వరరావు, వీరిశెట్టి శ్రీనివాసరావు, మేడిశెట్టి కిషోర్, మన్యం మల్లేశ్వరి, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, షేక్ తస్లీమా, విజయ్ కుమార్ రెడ్డి, వల్లభాపురం స్వర్ణకుమారి, నక్క రాజేశ్వరి లు ప్రమాణస్వీకారం చేశారు.ముందుగా మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామం నుంచి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ భారీ ర్యాలీగా బయలుదేరి మంగళగిరి పురవీధుల గుండా మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. మార్కెట్ యాడ్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జవ్వాది కిరణ్ చంద్ ను పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్



కార్యదర్శి పి ప్రభారాణి,టిడిపి గుంటూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, మైనర్ బాబు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, పి మహేష్, దానబోయిన సుందర్రావు యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, జవ్వాది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఆత్రేయా కృష్ణా శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్,జూలై 20,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికపై ఆదివారం నెలవారీ కార్యక్రమంలో భాగంగా ప్రసిద్ధ గాయకురాలు ఆత్రేయా కృష్ణా,చెన్నై,శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరిగింది.వీరికి వయోలిన్ పై లక్ష్మీ ఎస్.భట్,మృదంగంపై మల్లాది శివానంద్,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాని _ సమర్పించిన డి.శ్యామసుందరి,సంస్థ వారు జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను అతిథులను సత్కరించారు.ఆత్రేయా కృష్ణా కచేరిలో త్యాగరాజ కృతులతోపాటు అనేక వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా గానంచేసి సంగీతాభిమానులను అలరించారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

**కంభంపాడు గ్రామానికి చెందిన అత్తిమల తిరుపతమ్మ భర్త/వెంకటేశ్వరరావుకి చెందిన ల్యాండ్ డాక్యుమెంట్లు అమరావతి జిరాక్స్ షాప్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్లిన సమయంలో జారిపోయినవి. LPM నెంబర్ 64-a1c1-0-17 సెంట్లు భూమి,64-a1c3-109 సెంట్ల భూమి,65-c1c1-0-69 సెంట్ల భూమి,65-c1c1-0-10 విస్తీర్ణం గల భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు పోయినవి దొరికిన వారు 9912117356కి సంప్రదించి ఇవ్వగలరు.**

# ఘనంగా తెదేపా పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం

**నరసరావుపేట, జులై 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర



గ్రంథలయ ఛైర్మన్‌గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర నాయకులు కపలవాయి విజయ కుమార్‌లు పాల్గొని మాట్లాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.అరవిందబాబు మాట్లాడుతూ పార్టీకి కొండంత అండ కార్యకర్తలేనని తెలిపారు. తన విజయంలో కీలక పాత్ర పోషించింది వారేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించే కార్యక్రమాలు పెద్ద ఎత్తున్న జరుగుతున్నట్లు తెలిపారు. 14మందితో పట్టణ కమిటి ఏర్పాటు చేసుకోవటం ద్వారా నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా గట్టుపల్లి సత్యనారాయణ, గూడూరి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా బాజీ, సీతయ్య, నాగ్వేశరరావు,ఆనంద్, అల్లాభక్షు, రమేష్‌బాబు, షేక్ బుడే, కోటయ్య, పద్మ తదితరులు ప్రమాణస్వీకారం చేయటం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కార యక్రమాలను విస్తృతంగా క్షేత్ర స్దాయిలో ప్రజలకు అందించే బాధ్యత పట్టణ కమిటి పై ఉందన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం పండుగ వాతవారణంలో నిర్వహించటం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాల కాపాడుకొంటామని పేర్కొన్నారు. పార్టీ సంస్దాగతంగా బలంగా ఉంటేనే భవిష్యత్‌లో ప్రజలకు జరిగే మంచిని కొనసాగిండే అవకాశం ఉంటుందన్నారు. ఇంటింటికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తెలిపే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు అశీస్సులు అందిస్తూ స్వాగతం పలుకుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

**పట్టణంలో ర్యాలీ- ప్రత్యేక పూజలు....**

టిడిపి పట్టణ కమిటి ప్రమాణసీకారం సందర్భంగా గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి సభ వేదిక వరకు ప్రధానవీధుల్లో ర్యాలీ కార య్రకమం నిర్వహించారు. స్దానిక శివుని బొమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి వ్యవస్దాపకులుఎన్టీఆర్, మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుల విగ్రహాలకు సభ వేదిక వద్ద పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారుపార్టీ బలోపేతం కొరకు చేసిన సేవలను గుర్తు చేసారు. పట్టణ కమిటి సభ్యులు సభలో ప్రమాణస్వీకారం చేసారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీకి, సియం చంద్రబాబుకు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు జిందాబాద్‌లు చెబుతూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం : తెదేపా రాష్ట్ర కార్యదర్శి శౌరయ్య

**నకరికల్లు, జులై 20 ప్రభాతవార్త :** రైతు సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. స్దానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఆహార భద్రత పథకం, పోషక ఆహార పథకం ద్వారా నూరు శాతం రాయితీ పై కంది, మినుము పంట విత్తనాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణ పాల్గొని రైతులతో మాట్లాడారు. అదేవిధంగా సభకు నాయకులు నాగోతు శౌరయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మొత్తం మండలానికి 100 కిట్స్ మినుము విత్తనాలు, విబిఎన్-8 రకం 56కిట్స్, టిబిజి-104 రకం 98 కిట్స్ రైతుల కోసం అందించటం జరిగిందన్నారు. రైతులకు త్వరలోఆర్దికంగా ఆదుకోవటం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు వారి ఖాతాలలో జమా చేసే కార్యక్రమం అమలు చేస్తామన్నారు. ఎన్ని ఆర్దిక ఇబ్బందులు ఉన్న రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రతి హామీ అందిస్తామని తెలిపారు. రైతులు ప్రభుత్వం



అందిస్తున్న చేయూతతో పంటల దిగుబడులు అత్యధికంగా సాధించి ఆర్దికంగా బలోపేతం కావాలని టిడిపిరాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు దేవదాస్, నాయకులు పూజల వెంకటకోటయ్య, అధికారులు హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**కొల్లూరు, జులై 20 (ప్రభాతవార్త) :** మండలంలోని కుంచవరం గ్రామంలో ఆంధ్రప్రైమ్ హాస్పిటల ఆధ్వర్యంలో పోస్ట్ చారిటుబల్ ట్రస్టు సహకారంతో





ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పోస్ట్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు టి.శ్రీనివాసరావు, కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ డివిఎల్ కాంతారావు అధ్యక్షతన జరిగిన శిబిరంలో పునుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామిజీ)వారాహి మాతకు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఇండస్ట్రియల్ కార్పోరేషన్ డెవలప్మెంట్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు షుగర్, థైరాయిడ్, బిపి వ్యాధుల నిపుణుల డాక్టర్ అచింశెట్టి అన్వేష్, శ్వాస సంబంధిత వ్యాధుల వైద్యులు, డాక్టర్ కాసుల సాయి రాజశేఖర్, గుండె సంబంధిత రోగ వైద్యులు డాక్టర్ తేజస్వి, జల్లేపల్లి, ఎముకలు వైద్యులు డాక్టర్ చెరకూరి జగదీష్, మెదడు, వెన్నుపూస నరముల వైద్య నిపుణులు డాక్టర్ బడుగు పవన్‌కుమార్, జనరల్ సర్జరీ డాక్టర్ సురేష్, స్త్రీల సంబంధిత వ్యాధుల వైద్యులు డాక్టర్ జో య్రత్స్న ప్రియాంక, కంటి సంబంధిత వ్యాధుల డాక్టర్ మాధవిలత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. గ్రామీణ పేదలకు కార్పోరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా పోస్ట్ సంస్థ చేస్తున్న ఔదార్యం మరువలేనిదని దేగల ప్రభాకర్ తెలిపారు. పోస్ట్ సంస్థ నిర్వహిస్తున్న ప్రజాసేవకు గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ తమ వంతు సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. శిబిరంలో ప్రత్యేకంగా బీపీ, షుగర్, ఈసిజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన 200మంది ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకున్నట్లు ప్రైమ్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శేషం తెలిపారు.

# ఐదో రోజుకి చేరిన మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

**తెనాలి, టౌన్ జులై 20 (ప్రభాతవార్త) :** తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంటూ, సిఐటియు అనుబంధ సంస్థ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె ఐదో రోజుకు చేరింది. అందులో భాగంగా ఇంజనీరింగ్ కార్మికులు వన విభాగంలో పనిచేసే కార్మికులు ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీనో నెంబర్ 36ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ



పథకాలు వర్తింపజేయాలని, కార్మికులు సిఐటియు నాయకులు హుస్సేన్‌వలి, బాబుప్రసాద్ తదితరులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మికులు అరకొర వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మెరపెట్టుకున్నా కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు అన్ని వర్తించే వెంటనే విధంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు హుస్సేన్‌వలి మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమ్మె జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకుండా ఉండడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు సురేష్, దిలీప్‌కుమార్, చక్రి, గోపికృష్ణ, ప్రశాంత్ ప్రదీప్, గౌస్, రత్నకుమారి, రాజ్యలక్ష్మి, లీలావతి, సునీల్, సతీష్, శ్రీధర్, ఎం.కృష్ణ, కరిముల్లా, ఈశ్వరరావు, కిరణ్‌కుమార్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంజిరెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిభిరం



**పిడుగురాళ్ల, జూలై 20 ప్రభాతవార్త:** పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యాన సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ అదినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వైద్య శిభిరంలో సీబీపీఆర్‌బీసీ, ఈసీజీ, 2డిఎకో, అల్ట్రా సౌండ్, యూరిన్ టెస్ట్ రూ. 10 వేల విలువచేసే టెస్ట్‌లను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. మూత్ర సంబంధిత, గుండె, స్త్రీ సంబంధిత వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు వ్యాధులు, జనరల్ మెడిసిన్ తదితర వ్యాధులపై పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టు, వారి ఆధార్ కార్డును తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

# పొన్నూరులో జమైతే ఉలేమా సభ్యత్వాల నమోదు


**పొన్నూరు, జూలై 20,ప్రభాతవార్త:** వచ్చే నెల ఆగస్టులో నిర్వహించబోయే జమైతే ఉలేమా ఎన్నికలకు సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికలు జరిగే వరకు



పొన్నూరు నియోజకవర్గం కన్వీనర్‌గా షేక్ రహంతుల్లా, వైస్ కన్వీనర్‌గా షేక్ నయీం జానీ, పరిశీలకుడిగా మౌలానా కుతుబుద్దీన్‌లను నియమించారు. పొన్నూరు నియోజకవర్గంలో 14సంవత్సరాలు దాటిన బాల బాలికలు, స్త్రీ, పురుషులు జమైతే ఉలేమా సభ్యత్వాన్ని తీసుకోవచ్చున్నారు. జమైతే ఉలేమా నిర్వహించే ప్రతి కార్యక్రమంలో సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ బసీద్, ఖాజీ మునీర్, అహ్మద్ సాహెబ్, మౌలానా కుతుబుద్దీన్, రహంతుల్లా, సలీం, మండల, పట్టణంలోని వివిధ మసీదుల హాఫీజ్, కమిటి పెద్దలు పాల్గొన్నారు.

# రామకృష్ణ సేవాసమితికి చెస్ క్రీడాసామగ్రి బహూకరణ

**మాచర్ల, జులై 20 ప్రభాతవార్త:** అంతర్జాతీయ చదరందం దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు చెస్ అకాడమీ సహకారంతో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ సేవా సమితి కేంద్రానికి చెస్ క్రీడా సామాగ్రిని ఆదివారం బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు మాట్లాడుతూ పల్నాడు చెస్ అకాడమీ సహకారంతో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో చెస్ పోటీలు నిర్వహిస్తున్న చెస్ మాస్టర్ కిరణ్‌ను అభినందించారు. రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గతంలో చెస్ ఆటలు ఆడాలంటే గుంటూరు, విజయవాడ,



హైదరాబాద్, విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మాచర్లలో చెస్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ జోన్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, పాపిరెడ్డి మాస్టర్, వీరాంజనేయులు మాస్టర్, జర్నలిస్టు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు,పార్టీలకు అతీతంగా సంక్షేమం అమలుచేస్తున్నాం : ప్రత్తిపాటి

**యడ్లపాడు, జులై 20, ప్రభాతవార్త :** అస్తులు, భూములు, ప్రాణాలు పోతాయన్న అభద్రతా భావం నుంచి ప్రజలందరూ సంతోషంగా తమపనులు చేసుకుంటూ హాయిగా జీవిస్తున్నారని, అందుకు కారణం ముఖ్యమంత్రి సమర్ధ నాయకత్వమేనని, గత పాలకుల్లా ప్రజల్ని ఇబ్బందిపెట్టే విధానాలు కక్ష



సాధింపులు కూటమిప్రభుత్వంలో ఉండవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జాలాది గ్రామంలో నిర్వహించారు. జోరున వర్షం పడుతున్నా ఇళ్లకు వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. జాలాది గ్రామంలో 40లక్షల వ్యవయంతో వేసిన మెటల్ రోడ్డు, సందెపూడిలో 13లక్షలతో వేసిన సీసీ రోడ్లు ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఒక్క పింఛన్లకే చంద్రబాబు ఐదేళ్లలో 1.75లక్షల కోట్లు వెచ్చింస్తున్నారని, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై నిలవాలని, సందెపూడి తొలినుంచి ఏకపక్షంగా టీడీపీకి పనిచేస్తుందని, గ్రామస్తులు చెప్పిన సమస్యల్ని తప్పక పరిష్కరిస్తానని, అభివృద్ధిపనుల్ని కూడా పూర్తిచేస్తానని స్పష్టంచేశారు. అర్హులైన వారికి పింఛన్ల తప్పక అందిస్తామన్నారు. తల్లికి వందనంతో పాటు ప్రతి బీద కుటుంబానికి దీపం 2 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, త్వరలో ఉచిత బస్ ప్రయాణంకూడా మహిళలకు అందుబాటులోకి రానుందన్నారు. చంద్రబాబు ఎప్పుడూ మహిళల సంతోషానికే ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. రీసర్వే సమస్యలే జగన్‌కు శాపంగా మారాయి అని కూటమి ప్రభుత్వం సంవత్సరంలో సమస్య పరిష్కరిస్తుందని, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల్ని ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల తడక సర్వే వల్ల ప్రతి రైతూ ఇబ్బందులు పడుతున్నాడని, గందరగోళంగా నిర్వహించిన భూముల రీసర్వే సమస్యలు ఇప్పటికీ రాష్ట్ర రైతాంగాన్ని పట్టిపీడిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సామినేని సాయిబాబు, కందిమళ్ళ రఘురామారావు, నెల్లూరి సదాశివరావు, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, అల్లూరు ప్రసాద్ బాబు, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

# శకుంతల వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** నరసరావుపేట శకుంతాల జనరల్ అండ్ గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలోఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో విజయవంతంగా గ్రామస్థులకు ప్రత్యేక పరీక్షలు జరిగాయి. వివరాలను వైద్యశాల ఎండి





డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలిపారు. శిబిరానికి 100మందికి పైగా హాజరయ్యారని పేర్కొన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వాటికి ఉచిత పరీక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేసిన్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులకు మద్యపానంవలన వచ్చే పాంక్రియాస్ సమస్యలు, పిత్తాశయంలో రాళ్ళు ఆపరేషన్ లేకుండా తొలిగొంచే విధానాలు డాక్టర్ ఐలా శ్రీనివాస్ వివరించారు. అడ్వాన్స్‌డ్ ఆప్టికల్ జూమ్ గ్యాస్ట్రోస్కోపీ, ఎండొస్కోపీ ప్రొసీజర్స్‌వంటి వైద్య సేవలను తమ హాస్పిటల్‌లో అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదే విధంగా తాము నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ పెద్దలు అందించిన సహకారానికి డాక్టర్ ఐలా శ్రీనివాస్ వారి వైద్య సిబ్బంది కృతఘ్నతలు తెలిపారు.

# నేను నా తరం పుస్తకావిష్కరణ

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** శ్రీనాథ సాహితి పరిషత్ ఆంధ్ర చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖులులంకా సత్యనారాయణ రచించిన నేనే నాతరం అనే ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని ఇస్సపాలెం గ్రామంలోని వాసవి






ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో నిర్వహించిన సభలో ప్రముఖులు ఈఎన్ స్వామి పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వర్ణ చిన రామిరెడ్డి, పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, డా.చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, డా.వేదంతం సత్యశ్రీనివాస్ అయ్యంగార్, ఈవూరి వెంకటరెడ్డి, బత్తుల మురళి, కెవికె రామారావు, జల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ బహుబాషా కోవిదులు, అనేక పుస్తకాలు రచన, ఇంగ్లీష్‌లోకి అనువాదం చేయటంతో పాటు రచయిత దిన పత్రికలలో విలేకరిగా సేవలందించారని గుర్తు చేసారు. నాతరం పుస్తకంలో గ్రామాలలో ఉండే పరిస్దితులు, వ్యవసాయ రంగం, సమాజంలో బంధుత్వాలు తదితర అంశాలను పూర్తిగా వివరించటం జరిగిందన్నారు.

# మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.5లక్షల విరాళం

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి



ఆదివారం భక్తులు భారీ విరాళం అందించారు. వివరాలను ఆలయ ఈవో నలబోతు మాధవి దేవి తెలిపారు.నరసరావుపేటకు చెందిన మద్దూరి వెంకటేశ్వరరెడ్డి-పార్వతిలు 5లక్షల విరాళం అందచేయటం జరిగిందన్నారు. వారి కుమార్తె,అల్లుడు వెంకాయమ్మ-వజ్రాల కాంతి కిరణ్‌లతో పాటు కుటుంబసభ్యులు ఇషికా రెడ్డి, మహిరా కిరణ్‌రెడ్డిలు అమ్మవారికి విరాళంఅందించే కార్యక్రమంలో సహకారం అందించారని పేర్కొన్నారు. భక్తులు అందించే విరాళానికి సంబంధించి ప్రభుత్వం ఆదాయపుపన్ను మినహాయింపు అందిస్తుందని ఈ సందర్భంగా ఆలయ ఈవో మాధవి దేవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనపై కృష్ణవేణి కళాశాలలో అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, జూలై 20 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆదివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పిలుపు మేరకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కాలుష్యం బోర్డు ఎనలిస్ట్ యడ్లపల్లి అనీల్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం వలన కలుగుతున్న అనర్ధాలను తెలియజేశారు. ఒకసారి ఉపయోగించిన ప్లాస్టిక్‌ను తిరిగి ఉపయోగించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ వాతావరణ సమతూల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. మొక్కలను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యోగేశ్వరరావు, కె.నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.





# దేవగిరి సుబ్బారెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఆర్‌టిసి డ్రైవర్ శ్రీనివాసరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



అనంతరం సుబ్బారెడ్డి కుమారులు శ్రీనివాసరెడ్డిని, కోటిరెడ్డిని, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మురకొండ మల్లిబాబు, రోటరిక్లబ్ డైరక్టర్ భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి సోదరుల ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి నంబూరి శేషగిరిరావు : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు నంబూరి శేషగిరిరావు మరణవార్త తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత కలిగిన, నిజాయితీపరుడైన ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని అన్నారు. శేషగిరిరావు తొలినుంచి ధైర్యసాహసాలతో పార్టీకోసం పనిచేశారని, గత ప్రభుత్వంలోస్దానిక సంస్దల ఎన్నికలవేళ అప్పటి వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలను ఎంతో ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. పాల్వాయి గేటు పోలింగ్



కేంద్రంలో ఈవియంలు పగులగొట్టి వీరంగం వేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డినిప్రశ్నించి టిడిపి కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపిన నాయకుడని, మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు సాగించిన ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదిరించిన ధీశాలి శేషగిరిరావు అని ప్రత్తిపాటి కొనియాడారు. అటువంటి శేషగిరిరావు ఆకాల మరణం చెందటం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులను తన ప్రగాఢ సానుభూతిని ప్రత్తిపాటి తెలిపారు.

# జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ పోలీస్ అధికారిగా అవార్డు అందుకున్న అర్బన్ సిఐ పి రమేష్

**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** చిలకలూరిపేట అర్బన్ సిఐగా విధులు నిర్వర్తిస్తున్న పి రమేష్‌కు ఉత్తమ పోలీస్ అధికారిగా పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు



నరసరావుపేటలో జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్‌పి కంచి శ్రీనివాసరావు చేతులమీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. కాగా గత ఆరునెలలుగా జరిగిన నేరసమీక్షా, కేసుల దర్యాప్తు, పురోగతి, ప్రజా పిర్యాదుల అంశాలపై జిల్లా కలెక్టర్ పి ఆరుణ్‌బాబు, ఎస్‌పి కంచి శ్రీనివాస రావుల ఆధ్వర్యంలో అంశాలను సమీక్షించారు. పల్నాడు జిల్లా పరిధిలో క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ మరియు సిస్టమ్స్‌లో జిల్లాలో ఆర్బన్ సిఐ పి రమేష్ ప్రధమ స్దానంలో నిలిచారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఒక డేటాబేస్ ద్వారా నేరాలు, నేరస్దుల సమాచారం ట్రాక్ చేయడం, ప్రజలకు అవసరమైన ఆన్‌లైన్ సేవలు (ఎఫ్ఐఆర్) స్టేటస్, వెరిఫికేషన్ తదితర అంశాలు అందించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కేసుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లు, చార్జీషీట్లు, కేసు పురోగతిని అప్డేట్ చేయడం, నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ తదితర సేవలను సకాలంలో పూర్తిచేశారు. కాగా కంప్యూటర్ ఆపరేటర్ బాలస్వామి, సుబ్బారావులు కూడా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. గతంలోనూ ఆర్బన్ సిఐ పి రమేష్ బెస్ట్ సిఐగా పలు అవార్డులు అందుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజలను గౌరవించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సత్వరమే వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న అర్బన్ సిఐ పి రమేష్‌కు పట్టణ ప్రముఖులు, ప్రజలు అభినందలను తెలిపారు.

# రోటరి మాజీ అధ్యక్షుడు కాపు వెంకట్రావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు కాపు వెంకట్రావు కుమారుడు ప్రవాసాంధ్రుడు రామకృష్ణ పుట్టిన రోజు పురస్కరించుకొని పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం కోటప్పకొండ ధనమ్మ ఆశ్రమం లో వృద్దులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ ప్రతినిధులు తోటకూర వెంకట నారాయణ,



సాంబయ్య, గల్లా సాంబశివరావు, సత్యనారాయణ, యం వాసుదేవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పల్నాడు జిల్లా కార్యదర్శిగా గట్టా హేమకుమార్ నియామకం



**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్దులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు గట్టా హేమకుమార్ బిజెపి పల్నాడు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ ఆయనకు నియామకపత్రాన్ని అందచేశారు. కాగా గట్టా హేమకుమార్ ఈ పదవిలో నియమించడం పట్ల పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# తెదేపా నేత నంబూరి శేషగిరిరావు ఆకస్మిక మృతి

**మాచర్ల, జులై 20 ప్రభాతవార్త:** మాచర్లలో పిన్నెల్లి ఆగడాలను అడ్డుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన టీడీపీ నేత నంబూరి శేషగిరిరావు ఆదివారం గుండెపోటుతో మరణించారు. 2024 ఎన్నికల సమయంలో ఈవీఎం



ధ్వంసాన్ని అడ్డుకున్నందుకు పిన్నెల్లి అనుచరులు ఆయనపై దాడి చేశారు. శేషగిరిరావు మృతికి టీడీపీ నేత చిరుమామిళ్ల మధుబాబు ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు. పార్టీ ఒక పోరాట యోధుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణించారని తెలుసుకుని పలువురు ఈడీపీ నేతలు, కార్యకర్తలు శేషగిరిరావు నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శేషగిరిరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యవంతుడు, నిబద్ధత, నిజాయితీ కలిగిన కార్యకర్తను పార్టీ కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఇది పార్టీకి తీరని లోటు. పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా వీరోచితంగా పోరాడిన వ్యక్తి నంబూరు శేషగిరిరావు అని కొనియాడారు. పార్టీ గెలుపు కోసం కష్టకాలంలో అహర్నిశలు శ్రమించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఢిల్లీ పర్యటనలో ఉండటం వల్ల రాలేకపోయారు. సీఎం చంద్రబాబునాయుడు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. శేషగిరిరావు కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చెస్ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది: ఎంఈఓ అల్లి సురేష్

**మాచర్ల, జులై 20 ప్రభాతవార్త:** చెస్ క్రీడ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రతతోపాటు మానసిక ఒత్తిడికి గురికాకుండా చురుకుదనం, మెదడుకు పదును పెట్టేందుకు ఎంతగానో దోహదపడుతుందని మాచర్ల మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా స్థానిక కోదండ రామాలయంలో ఆదివారం వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ నేతృత్వంలో నిర్వహించిన జిల్లాస్థాయి టోర్నమెంటులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి, మెదడుకు మేతనిచ్చే చదరంగాన్ని నేర్పిస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్న కోచ్ కిరణ్ కృషి అమోఘమని అన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కుర్రి



సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఇలాంటి క్రీడలను మనం ఎంతగానో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దరరథన్, వాసవీక్లబ్ జోనల్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, ఫాస్ట్ రీజన్ ఛైర్మన్ మేడం నాగేశ్వరరావు, అధ్యాపకులు ఆవుల ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం చెస్ కోచ్ కిరణ్ దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డా॥ ఎం.ఆదినారాయణ

### - వర్ధంతి సభలో సీపీఐ రాష్ట్రసహాయ కార్యదర్శి: ముప్పాళ్ల

**కారంపూడి, జులై 20 ప్రభాతవార్త:** వైద్యుడిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ మంగుళూరి



ఆదినారాయణ. పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామంలో జన్మించిన ఆయన గుత్తికొండ గ్రామంలో వైద్యవృత్తిని ప్రారంభించాడు. ఆ సమయంలోనే గ్రామంలో పేదల పక్షాన నిలిచి కమ్యూనిస్టు పార్టీ నాయకుడయ్యారు. 1982లో కారంపూడిలో ప్రజావైద్యశాలను స్థాపించి, శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీలో కార్మిక వర్గం తరపున ఏఐటీయూసీ యూనియన్ నిర్మించి కార్మికులకు అందవలసిన సౌకర్యాల కోసం కృషి చేశారు. కారంపూడి సమీపంలో గోసదన్‌లో వనసంరక్షణ సమితి ఏర్పాటు చేయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను సభ్యులుగా నియమించి ఫలాలు అందించే విధంగా కృషి చేశారు. ముఠావర్కర్స్ యూనియన్ స్థాపించి 8 గంటల పని దినాలు కల్పించి వారి వేతనాల కోసం కృషి చేశారు. 1995లో కారంపూడిలోని వినుకొండ రహదారిలో చెన్నకేశవస్వామి మాన్యం భూమి 22 ఎకరాలను దేవాదాయశాఖ నుంచి రెవెన్యూ శాఖ అధికారులు కొనుగోలు చేయించి 510 మంది నిరుపేదలకు నివేశన స్థలాలు కల్పించిన ఘనత సీపీఐ ఆదినారాయణకే దక్కుతుంది. వైద్యుడిగా కారంపూడి, పిడుగురాళ్ల, బొల్లాపల్లి మండలాల్లోని సుమారు 30 గ్రామాల ప్రజలకు వైద్యం అందించారు. 2006 సంవత్సరంలో సర్పంచ్ ఎన్నికలకు ఎపోటీచేసి పేదలకు మరిన్ని సేవలు అందించాలని అనుకున్న ఆదినారాయణ గుండెపోటుతో మృతి చెందారు. కాలనీకి సీపీఐ ఆదినారాయణ కాలనీగా నామకరణం చేశారు. ప్రతిఏటా ఆయన సేవలను గుర్తుంచుకొని వర్ధంతి సభ ఏర్పాటు చేస్తున్నారు. 19వ వర్ధంతి సభ సీపీఐ ఆదినారాయణ కాలనీలో ఏర్పాటు చేశారు. వర్ధంతి సభకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ ఆదినారాయణ జీవితమంతా పేదల సంక్షేమానికి అంకితమయ్యారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. వర్ధంతి సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, ఎస్కే సైదా, హనుమంతరావు, కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, పద్మ, ఝాన్సీ, లెనిన్, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# 500 మందికి కంటి పరీక్షలు

**పెదనందిపాడు జులై 20 (ప్రభాతవార్త):** భాష రమ్యం సేవే గమ్యం. అనే లక్ష్యంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) డైరెక్టర్.మాజీ అధ్యక్షులు పెదనందిపాడు కు చెందిన నూతి బాపయ్య చౌదరి (బాపు) ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలు



ప్రశంసనీయమని మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు. కాళహస్తి సత్యనారాయణ అన్నారు. ఆదివారం పెదనందిపాడు కళాశాలలో (నాట్స్) మరియు గౌతు లచ్చన్న బలహీనవర్గాల సంస్థ(గ్లో )సంఘ సంస్థలు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో. పెదనందిపాడు లో ఏర్పాటు చేసిన 4వ మెగా కంటి వైద్య శిబిరాన్ని పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు. యార్డ్ ఉపాధ్యక్షులు సుధాకర్. రావి శివరామకృష్ణయ్య. నూతి సుబ్బారావు సీతాదేవి దంపతులతో కలిసి ప్రారంభించారు. శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ మరియా డాక్టర్ అపర్ణలు. 500 మంది పైగా కంటి పరీక్షలు నిర్వహించి 262 మందికి



శుక్రవారం ఆపరేషన్లు చేసేందుకు నిర్ణయించారు వీరికి ఈనెల 28 నుండి ఉచిత బస్సు సౌకర్యం లో శంకర కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లి ఆపరేషన్ చేయటం మొదలు పెట్టి ఆగస్టు 1వ తేదీతో పూర్తి చేస్తా మనీ. క్యాంపు ఎగ్జిక్యూటివ్ నాగబాబు తెలిపారు. సభలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నూతి బాపయ్య చౌదరి పేద ప్రజల అభ్యున్నతకు మరిన్ని మెరుగైనసేవలు చేయాలని ఆకాంక్షి ంచారు తమ సహకారం కూడా అందజేస్తామ న్నారు. కళాశాల ఎన్. సి.సి కెప్టెన్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన 25 మంది. ఎన్‌సిసి.విద్యార్థులతో పాటు. బాపు ఫ్రెండ్స్ సర్కిల్ బృందం కూడా పాల్గొని కంటి శిబిరానికి వచ్చిన ప్రజలకు సేవలు అందించారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య. మండల రైతు సంఘం నాయకులు దోప్పలపూడి రమేష్ బాబు. శిబిర నిర్వహణ కమిటీ కన్వీనర్ కాకుమాను నాగేశ్వరరావు. సరిమెళ్ళ చౌదరి. దాసరి సుబ్బారావు. రమేషు. గోవిందరాజు. పోతురాజు .నూతి శ్రీను పూర్ణయ్య. రాజేంద్ర. అనిత .శివకుమారి. తదితరులు సేవలో పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

### -పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జులై 20 (ప్రభాతవార్త) :** శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. లక్ష్మీనగర్, సుద్దపల్లి డొంక ప్రాంతాల్లో దొంగలు హల్‌చల్ చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఎక్కువగా వీటి గురించే చెబుతున్నారు. ప్రజల సహకారంతో నా సొంత నిధులతోనైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలను అరరికడతాం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఆదివారం నగరంలోని మూడో డివిజన్‌లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ వార్డుల్లో పర్యటించారు. ప్రజలందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. దొంగతనాలు పెరిగిపోయాయని, భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో వెంటనే సీఐతో మాట్లాడారు. అవసరమైన ప్రాంతాల్లో తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని చెప్పడంతో తాము కూడా సహకరిస్తామని ప్రజలు ముందుకొచ్చారు. అనంతరం పించన్లు, తల్లికి వందనం పథకాలు అందుతున్నాయో లేదా



అంటూ ప్రజల నుంచి వివరాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వంటి వారు నాయకత్వం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికిందని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధికి మైలురాయిని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని, అభివృద్ధిపై అప్పటి నాయకులకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. ఆరు నెలల్లోనే బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. వర్షాలు పడుతున్నందుకు స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, బట్టా రాజా, అల్లం బాజీ, కందుకూరి వెంకట్, కొలగాని సుబ్బారావు, ఐల శ్రీనివాస్, సంకోజి కొండలు, ప్రసాద్, కూరాకుల ప్రభాకర్, జాగర్లమూడి శ్రీనివాస్, దేవేల వెంకట్, తిరుమల రాజు, సైదా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మ అమ్మవారి సారె మహోత్సవం

**పొన్నూరు, జులై 20,ప్రభాతవార్త:** జై దుర్గా....జైజై దుర్గా....జై మాత...జై జై మాతా అనే నినాదాలతో స్వర్ణపురి పట్టణం మార్మోగిపోయింది. స్థానిక జిబిసి రోడ్డులో వేంచేసియున్న



శ్రీకనకదుర్గా భవాని దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా సారె మహోత్సవ కార్యక్రమాలను ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు వచ్చే నెల 22వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఒక మండలం(41రోజులు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం శ్రీ తోటమ్మతల్లి దేవస్థానం నుంచి ఊరేగింపుగా మేళతాళాలతో, కోలాటాలతో అంగరంగవైభవంగా, కన్నుల పండువగా గ్రామోత్సవం నిర్వహిస్తూ అమ్మవారికి సారెను సమర్పించారు. ఆదివారం సెలవు రోజు కావడం, వాతావరణం కూడా అనుకూలంగా ఉండడంతో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు. పొన్నూరు పట్టణంలోని భక్తులేకాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి రామిశెట్టి శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఘనంగా ఆడికృతిక మహోత్సవం

**పెదనందిపాడు జులై 20 (ప్రభాతవార్త):** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన నాగులపాడు లోని స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఆడికృతిక (కావడి మహోత్సవం) సందర్భంగా అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల వారికి ఆలయ అర్చకులు పి త్రినాధ్ శర్మ. జె ఉదయ్ కుమార్ శర్మ. సిహెచ్ సూర్యతేజ కుమార్ శర్మలు. ఉదయం నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు.విశేష అర్చనలు. ప్రత్యేక హారతులు. తదితర కార్యక్రమాలను అత్యంత



వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గొల్లపూడి సాంబశివరావు. ఉపాధ్యక్షులు పాటి బండ్ల సుబ్బారావు. సెక్రటరీ నంగినేని సింగారావు. పలువురు ప్రముఖులు. భక్త.భజన సమాజముల వారు పాల్గొన్నారు.

# పశ్చిమలో సుపరిపాలనలో తొలి అడుగు

**గుంటూరు క్రైమ్,జులై 20,ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గంలో వాడవాడలా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తంచేశారు.ఆదివారం 43వ డివిజన్ సుగాలికాలనీలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గళ్ళా మాధవి,డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నిర్వహించారు.తొలుత సాయిబాబా రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానకి గళ్ళా మాధవి,పెమ్మసాని చంద్రశేఖర్,కోవెలమూడి రవీంద్రలు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలుతీరు,ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....** వివిధ డివిజన్లలో అనేక సమస్యలు గుర్తించాము.ఈ సమస్యలు అనేక ఏళ్ళుగా తిష్టవేసి ఉండడం వలన ఈ సమస్యలు అలాగే ఉన్నాయి.కనీస మౌలిక సదుపాయాలు లేకవెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి



నోచుకోకుండా ఉన్నాయి.రోడ్లు,డ్రెయిన్లు, విద్యుద్దీపాలు,కుక్కల సమస్యలను మన దృష్టికి తీసుకొసు _న్నానరు.వీటి పరిష్కారానికి కృషి చేస్తున్నాము.ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటివరకు 90శాతం అభివృద్ధి పనులను పూర్తి చే శామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం,ఆయన ఆలోచనలతో ఈ పి4 ను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించ బోతున్నాము. జగన్‌రెడ్డి పాలనలో వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి లబ్దిదారులను వైసీపీ మోసం చేసింది.ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నియోజకవర్గ మొత్తాన్ని అభివృద్ధి చేస్తున్నాము. గుంటూరు ప్రజలు చిరకాల కోరిక శంకర్ విలాస్ బ్రిడ్జి,విస్తరణ పనులు ఎంపి పెమ్మసాని చొరవతోనే సాకారం అయింది.ఎవరెన్ని కుట్రలు చేసిన ఎంపి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృది చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**-కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ...**

ఎన్డీఏ కూటమి పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా గడపగడపకు తిరిగి ప్రజాభిప్రాయాలు,సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తాము.సంక్షేమం అభివృద్ధి అనే నినాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది దీనికి ప్రజల నుండి పెద్ద ఎత్తున హార్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రజలు తమకు తల్లికి వందనం,ఉచితగ్యాస్,పెన్షన్ లబ్ధిదారు లతో పాటు తమ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారన్న ఆనందంతో మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలుకుతున్నారు.అలాడే ఈ డివిజన్‌లో ఇళ్ల పట్టాల సమస్య ఉంది.ఎమ్మెల్యే గళ్ళా మాధవితో చర్చించి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని ఎంపి పెమ్మసాని తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, మూల్పూరి పేరయ్య,వెంకటేష్,సింహాద్రి కనకాచారి, కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,ఈరంటి వరప్రసాద్, నూకవరపు బాలాజీ, మువ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్,తాళ్ళ వెంకటేష్ యాదవ్,మద్దిరాల మ్యానీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మర క్రాంతికుమార్

**గుంటూరు విద్య,జులై 20,ప్రభాతవార్త :** ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మర క్రాంతికుమార్ ను నియమిస్తూ ఆ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు నియామక పత్రం అందజేశారు.స్థానిక ఏపి రాష్ట్ర బిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కుమ్మర క్రాంతికుమార్‌కు నియామక పత్రం అందజేశారు.కుమ్మర క్రాంతికుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులు కావడం వలన ఆయన ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో సైతం బిసి సంక్షేమ సంఘం మరింత బలోపేతం కావడమే కాకుండా ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు.విలేకరుల సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో సంఘం చేసిన పోరాటం వలనే జనగణనతోపాటు కులగణన కార్యక్రమం ప్రారంభమైందన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపామని గుర్తు చేశారు.బిసి ప్రయోజనాల కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించామని పేర్కొన్నారు.కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ బిసిల స్థితిగతులను మెరుగుపరుస్తామని స్పష్టంచేశారు.స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరరీ కన్నా మాస్టారు,డాక్టర్ నిమ్మల శేషయ్య,అన్నవరపు నాగమల్లేశ్వరరావు, మల్లె ఈశ్వరరావు,కోల అశోక్,బ్రహ్మానందశర్మ,బండారు సోమరాజు,బాదుగున్నల శ్రీను,కొల్లూరు హనుమంతరావు,పారేపల్లి మహేష్,ముప్పాన వెంకటేశ్వర్లు,బలగాని ఆంజనేయులు,వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో నిలిచిన

# 3నిండు ప్రాణాలు

**- ఇద్దరు కుమార్తెలతో రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు యత్నించిన మహిళ**
**- వేగంగా స్పందించి వారి ప్రాణాలను కాపాడిన వెదుళ్ళపల్లి ఎస్సైభాగ్యరాజు**

**బాపట్ల,జులై20,ప్రభాతవార్త:** ఒత్తిడికి లోనైనప్పుడు ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు సూచించారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టువర్టుపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఒక మహిళ తన ఇద్దరి కుమార్తెలతో ఆదివారం ఉదయం మాట్లాడుతూ వ్యక్తిగతంగా కుటుంబ పరంగా ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయన్నారు. వాటిని సానుకూలంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకుంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఎలాంటి ఒత్తిడిలోనైనా ఆత్మహత్య వంటి తీవ్రమైన



ఆత్మహత్యకు ప్రయత్నిం చింది. సమయస్ఫూర్తిగా వ్యవహరించి వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా వారి ప్రాణాలను కాపాడారు. వివరాలలోకి వెళితే ఒక మహిళ ఇద్దరు పిల్లలతో కలిసి రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తుందని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు కాల్ వచ్చింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలు మేరకు వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజు త్వరితగతిన స్పందించి వారి సిబ్బందిని వెంటపెట్టుకుని ఘటనా స్థలానికి చేరుకుని, స్టువర్టుపురం రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు యత్నించిన మహిళ, ఆమె కుమార్తెలను రక్షించారు. వారు ఆత్మ హత్యకు యత్నించడానికి దారి తీసిన కారణాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ వివాదాల నేపథమే కారణమని తెలుసుకొని, వారి నివాసానికి వెళ్లి ఇరువురికి కుటుంబ విభేదాల పై కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబ సమస్యలను పరస్పర చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. వారిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు వేగంగా స్పందించడం వల్లనే ముగ్గురు ప్రాణాలు నిలిచాయని, క్షేమంగా వారిని తీసుకువచ్చినందుకు వెదుళ్ళపల్లి పోలీసులకు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఒక్కసారి మీ కుటుంబం, పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్క సమస్యకు తప్పనిసరిగా పరిష్కార మార్గం ఉంటుందన్నారు. తగిన సలహా, మార్గదర్శనం కోసం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ "శక్తి బృందాలను" ను ఏర్పాటు చేసిందని, మహిళలపై వేధింపులు, గృహ హింస, కుటుంబ విభేదాల వంటి సమస్యల పరిష్కారానికి మహిళా పోలీసులతో కూడిన ప్రత్యేక బృందం అందుబాటులో ఉందని, జిల్లా ప్రజలు వీరి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. 100/112 నెంబర్ల నుండి వచ్చే కాల్స్ పట్ల పోలీస్ అధికారులు వేగంగా స్పందించాలన్నారు. తద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడడానికి ఆస్కారం ఉంటుందన్నారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనే దానికి నిదర్శనమన్నారు. వెదుళ్ళపల్లి పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు నిండు ప్రాణాలు కోల్పోయే వారని తెలిపారు. పోలీసులు ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉండాలన్నారు. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమన్నారు. వేగంగా స్పందించి ముగ్గురి నిండు ప్రాణాలను కాపాడిన వేదుళ్లపల్లి ఎస్సై భాగ్యరాజ్ ని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.


# ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాద పూర్వకంగా కలిసిన గణపవరం గ్రామ సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన పెంటేల శేషయ్య

నాదెండ్ల,జులై20,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామ సొసైటీ ఛైర్మన్‌గా గ్రామానికి చెందిన పెంటేల శేషయ్య నూతనంగా ఎన్నికయ్యారు. కాగా ఆదివారం ఆయన గణపవరం గ్రామ నాయకులతో కలసి మాజీమంత్రి,స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావును ప్రత్తిపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని వారు ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శేషయ్యను ప్రత్తిపాటి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్లిం మైనారిటి నాయకులు యంబిటి సుభాని మేస్త్రీని పరామర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటి నాయకులు యంబిటి సుభాని మేస్త్రి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా మాజీమంత్రి, స్థానిక



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం సుభాని మేస్త్రిని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన త్వరగా ఆరోగ్యవంతులు కావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దాతలకు సత్కారం

**పెదనందిపాడు జులై 20. (ప్రభాతవార్త)** మండల గ్రామాలలో వ్యాపారస్తులను వాహనాలపై వెళ్లే వారిని . గ్రామ ప్రజలను మహిళలను చిన్నారులను గత కొన్ని సంవత్సరాలుగా దాడి చేసి గాయపరుస్తున్న కొండముచ్చును పట్టించడానికి వేలరూపాయలు ధన సహాయం



చేసిన .తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెన్నపాటి శివ నాగేశ్వరరావును బందరు రాంబాబును ఆదివారం పెదనందిపాడు స్నేహ మిత్రమండలి వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాత శివ నాగేశ్వరావు మాట్లాడుతూ కొండముచ్చును పట్టించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులు అటవీశాఖ అధికారులతో మాట్లాడి తమకు పూర్తి సహాయ సహకారాలు అందించారు అన్నారు.ఈ కార్యక్రమంలో వెలిశెట్టి రమణ, చల్లా నాగరాజు, నూతి పూర్ణయ్య .ఖాసిం,కోడూరి రాజారావు, పర్వతనేని రత్తయ్య, పోపూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి తిరుపతి కళాశాలకు అనుమతి

**గుంటూరు విద్య,జులై 20,ప్రభాతవార్త :** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,లాం గుంటూరు నిర్వహించబడుతున్న డిప్లొమా కోర్సుల్లో ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవడానికి ఆఖరి తేది ఈనెల 25వరకు పొడిగి ంచారని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు తెలిపారు.ఈ ఏడాదికి తిరుపతిలోని అగ్రికల్చర్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి అనుమతించడం జరిగింది.కావున డిప్లొమా కళాశాల,తిరుపతిలో విద్యార్థులు 2025-26 సంవత్సర ప్రవేశానికి ఆన్‌లైన్‌లో వెబ్‌ఆప్షన్స్ నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

# తెర

## గ్లామర్ షో



కంచె సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచమైన ప్రగ్య తన గ్లామర్, నటనతో ఫిదా చేసింది. ఈ సినిమాలో ప్రగ్య నటనకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫెయిర్ అవార్డు వరించింది. ఆ తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు పొందలేదు. 2021లో బాలయ్య సరసన అఖండ సినిమాతో మళ్ళీ సక్సెస్ ట్రాక్‌లో పడింది. ఈ సినిమాతో ప్రగ్యాకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మళ్ళీ బాలయ్యతో కలిసి డాకు మహారాజ్ సినిమాతో మరో హిట్ కొట్టింది. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ జోడీగా టైసన్ నాయుడు సినిమా చేస్తోంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించే ప్రగ్య కొత్త కొత్త ఫోటోషూట్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా రెడ్ డ్రెస్‌లో ప్రగ్య స్టన్నింగ్ గ్లామర్ షో నెట్టింట కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తోంది. ఈ ఫొటోలపై నెటిజన్లు లైకులు వర్షం కురిపిస్తున్నారు.




## నా నమ్మకాన్ని మరింత పెంచారు

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ లేటెస్ట్ సూపర్ హిట్ కొత్తపల్లిలో ఒకప్పుడు. ది/వీ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటిచిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మించింది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ నెల 18న విడుదలైన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. థాంక్యూ మీట్‌లో డైరెక్టర్ ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇండీ సినిమా తీయాలంటే చాలా కష్టం. సినిమాని రిలీజ్ చేసి ఆడియన్స్ దగ్గరికి తీసుకెళ్లడం ఇంకా పెద్ద టాస్క్. అయితే ఈ జర్నీ ఎంత కష్టమైనా ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఒక నమ్మకం గురించిన కథ ఇది. ఒక లైట్ హార్టెడ్ కామెడీతో ప్రేక్షకులు ముందుకు తీసుకురావడం జరిగింది. ఉష నేచురల్ డాన్స్ టాలెంట్ చూసి ఈ సినిమాలో తీసుకున్నాం. వర్క్ షాప్స్ కూడా చేయించాం. రామకృష్ణ, ఉష పాత్రలకు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వారు నా నమ్మకాన్ని నిలబెట్టారు. నటులు కావాలని వాళ్ళ కలని మీరందరూ నెరవేర్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ముందు ముందు మరిన్ని అవకాశాలు వారికి ఇస్తారని నేను అనుకుంటున్నాను. హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ... రామకృష్ణ పాత్రతో మీరందరూ కనెక్ట్ అయి ఎంకరేజ్ చేసిన విధానం నాకు ఆనందాన్ని ఇచ్చింది. కొత్త నటీనటులైన మా అందరినీ యాక్సెప్ట్ చేసినందుకు కృతజ్ఞతలు. కొరియోగ్రాఫర్ మెహరా బాబా, ఉషా బోనేలా, మోనిక తదితరులు మాట్లాడారు.

## ది రాజా సాబ్ కోసం 100 కోట్ల డీల్?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు చేస్తున్న అవైటెడ్ చిత్రాల్లో దర్శకుడు మారుతీతో చేస్తున్న క్రేజీ హారర్ రొమాంటిక్ అండ్ ఫన్ ఎంటర్టైనర్ చిత్రం ది రాజా సాబ్ కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా రీసెంట్ గా వచ్చిన టీజర్ తర్వాత మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. దీనితో రాజా సాబ్ కోసం సాలిడ్ ఓటిటి డీల్స్ వస్తున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. లేటెస్ట్ బజ్ ప్రకారం దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సాలిడ్ ఆఫర్‌ని ది రాజా సాబ్ కోసం ఇచ్చినట్టుగా తెలుస్తుంది. వారు ఒక్క హిందీ హక్కులు కోసం 100 కోట్లకి పైగా ఆఫర్ చేసినట్టుగా తెలుస్తుంది. ఇది మాత్రం భారీ మొత్తం అని చెప్పాలి. అది కూడా సింగిల్ భాషకి అంటే క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది వేచి చూడాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్



## శాస్త్ర ప్రకారమే మహావతార్

హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. మహావతార్ నర్సింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు. ఈ విజనరీ యాని మేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథకు జీవం పోస్తుంది. అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బెస్ట్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన మహావతార్ నరసింహ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా జూలై 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో వస్తున్న ఫస్ట్ మూవీ మహావతార్ నరసింహ. శ్రీమహావిష్ణువు దశావతారాలన్నీ లార్జర్ దెన్ లైఫ్, బిగ్ కాన్వాస్‌లో ప్రజెంట్ చేయాలని ఆలోచనతో మహా వతార్ యూనివర్స్ మొదలైంది. యానిమేషన్ లోనే ఈ సినిమాని నిర్మించాలని ఆలోచన మొదటి నుంచి ఉంది. శ్రీమహావిష్ణువు కథని చెప్పాలంటే యానిమేషన్ అనేది ఒక బెస్ట్ మీడియం. కొన్ని సార్లు నటులు దేవుని పాత్రలు చేసేటప్పుడు చాలా చాలెంజింగ్‌గా ఉంటుం ది. అప్పటివరకు చేసిన సినిమాల ఇమేజ్ ఈ క్యారెక్టర్ మీద పడు తుంది. అందుకే ఎపిక్ కథల్ని చెప్పడానికి యానిమేషన్ బెస్ట్ మీడి యం అని భావించాం. ప్రతి అవతారానికి ఒక విశిష్టత ఉంది. నరసింహ అవతారం నేటి సమాజానికి ముఖ్యంగా యువతకి చాలా అవసరం. నరసింహ స్వామి రక్షకుడు. ప్రజెంట్ సిచువేషన్‌కి నరసింహ స్వామి అవ తారం ప్రేక్షకుల్లో ఒక కొత్త ఉత్తేజ ఉత్తేజాన్ని నింపుతుందని భావి స్తున్నాము. ఇది మైథాలజీ కాదు.. ఇది మన చరిత్ర. ప్రతి జనరేషన్‌కి మన చరిత్రని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పిల్లలకి, ఈ జనరేషన్ యువతకి మన చరిత్ర తెలియజేయాలి. ఈ సినిమా చేస్తున్నప్పుడు మేము అహోబిలం వెళ్ళాము. స్వామి వారి ఆశీర్వాదం ఈ సినిమాపై ఉంది. ఈ కథను మేము శాస్త్రాల నుంచే తీసుకున్నాం. హోంబాలే ఫిల్మ్స్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇలాంటి లార్జెర్దన్ లైఫ్ సినిమాలకు వారి భాగస్వామ్యం మాకు ఎంతగానో ఉపయోగపడింది. వారు ప్రతి విషయంలో మాకు సపోర్ట్ చేశారు. వారికి సినిమా చాలా నచ్చింది. మమ్మల్ని ఎంతో అద్భుతంగా గైడ్ చేశారు. శ్యామ్ సియస్ అద్భుతమైన మ్యూజిక్‌ని కంపోజ్ చేశారు. ఇంటర్నేషనల్ స్థాయి ల్లో ఆర్కెస్ట్రా కంపోజ్ చేశారు. చాలా అద్భుతమైన మ్యూజిషియన్స్ ఈ సినిమాకి పనిచేశారు. పవర్ఫుల్ డివైన్ ఫుల్ మ్యూజిక్‌ని క్రియేట్ చేశారు. సినిమా చూస్తున్నప్పుడు మ్యూజిక్ ఒక అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. ఇప్పటివరకు ఎప్పుడూ ఎక్స్పీరియన్స్ చేయని విజువల్స్ బిగ్ స్క్రీన్ మీద చూడబోతున్నారు. వార్ సీక్వెన్స్ లన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. సరి కొత్త అనుభూతిని




పంచుతాయి. చాలా హై స్కేల్ లో తీసిన సినిమా ఇది. విజువల్ వండర్. ఈ సినిమాలో ఎంటర్టైన్మెంట్ వాల్యూ ఉంది. పైసా వ సూల్ మూవీ. అలాగే ఒక చరిత్ర, సాంస్కృతి, ధర్మాన్ని కూడా అద్భుతంగా చూపించే సినిమా ఇది. గీతా ఆర్ట్స్‌కి వండర్ఫుల్ లెగసి ఉంది. వారు మా సినిమాని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయ డం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా మా అందరి మీద ఆ నరసింహస్వామి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నాము. ఒకవేళ ఈ ప్రాజెక్టుని ఒక హీరోతో చేసి ఉంటే హిరణ్య కశ్యప పాత్ర కోసం రానా లేదా విజయ్ సేతుపతిని ఎంపిక చేసే వాళ్లం. మహావతార్ పరశురాం ప్రీ ప్రొడక్షన్‌లో ఉంది. అది కూడా చాలా పెద్ద స్కేల్‌లో ఉంటుంది.

### ప్రతీ ఫైట్‌లోనూ

## మార్షల్ ఆర్ట్ స్కిల్స్

హరి హర వీరమల్లు సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డైరెక్టర్ జ్యోతికృష్ణ, నిధి అగర్వాల్, ఏఎం రత్నం కలిసి యాంకర్ సుమతో స్పెషల్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. హరి హర వీరమల్లు సినిమాలో 6 యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని, అందులో ఒకటి పవన్ కళ్యాణ్ స్వయంగా డిజైన్ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. ఆ ఒక్క సీక్వెన్ షూటింగ్‌కే దాదాపు 60 రోజులు పట్టిందని తెలిపారు. ఈ సినిమాలో ఆరు యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. ప్రతీ ఫైట్‌లో పవన్ కళ్యాణ్ మా ర్షల్ ఆర్ట్స్ స్కిల్స్ ఉపయోగించారు. ఒకదానికొకటి సంబంధం లేకుండా, వేటికవే ప్రత్యేకంగా డిఫరెంట్‌గా ఉండాలని ఆయన ఆలోచించారు. ఒక ఫైట్‌ను పవనే డిజైన్ చేశారు. మొత్తం సీక్వెన్స్ కొరియోగ్రఫీ చేశారు. బ్రూస్‌లీ ఎంటర్ ది డ్రాగన్ సినిమాని తలపించే హెవీ ఫైట్ అది. స్టన్నింగ్ ఉంటుంది. సిని మాలో హైలైట్‌గా నిలుస్తుంది. ఆ ఒక్క ఫైట్‌ను 50 నుంచి 60 రోజులపాటు షూట్ చేశాం అని చెప్పారు.



## ఆశలన్నీ పెద్ది పైనే



దేవరతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ కపూర్ పెద్దగా ఆకట్టుకోలేక పోయిందనే చెప్పాలి. ప్రేక్షకులు ఎంతో ఊహించుకుని వెళ్తే ఆమెను నామమాత్రపు పాత్రకే పరిమితం చేశాడు డైరెక్టర్ కొరటాల శివ. కేవలం సాంగ్స్ కోసమే ఆమెను తీసుకున్నట్లుగా ఉందని ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఇమేజ్‌తో ఈ సినిమా కమర్షియల్‌గా హి ట్ అయినా.. జాన్వీకి మాత్రం కలిసిరాలేదు. దీంతో ఇప్పుడు తన ఆశలన్నీ పెద్ది పైనే పెట్టు కుంది ఈ బ్యూటీ. సానా బుచ్చిబాబు డైరెక్షన్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో స్పోర్ట్స్ రిలేటెడ్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కు తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటివరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్, గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని రెట్టింపు చేశాయి. ఈ మూవీలో చెర్రీతో రొమాన్స్ చేయనున్న జాన్వీ కపూర్.. ఆది హిట్టయితే టాలీవుడ్ సెటిల్ అయి పోదామని పెద్ద ప్లానే వేస్తోంది. అయితే ఆమె చెబుతోన్న రెమ్యునరేషనే నిర్మాతలకు కళ్లు బైర్లు కమ్మేలా చేస్తోంది. దేవర మూవీ కోసం ఆమె ఏకంగా రూ.5 కోట్లు తీసుకున్నట్లు టాక్. జాన్వీ రేంజ్ ప్రకారం చూస్తే అది చాలా ఎక్కువేనని చెప్పాలి. అప్పటివరకు బాలీవుడ్‌లో చేసిన సినిమాలన్నింటికీ చాలా తక్కువగా రెమ్యునరేషన్ తీసుకుంది. అయితే శ్రీదేవి కూతురు అన్న ఇమేజ్ కలిసి వస్తుందన్న ఆలోచనతో దేవర నిర్మాతలు ఆమె అడిగినంతా సమర్పించుకున్నారు.



## అదరగొట్టిన ఆనంది

భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనందీ మెరుస్తోంది. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. బుర్రకథలు చెప్పడమే కాదు, ఓ ఉద్యమంగా మార్చిన లక్ష్మి జీవితాన్ని ఈ సినిమా చూపించబోతోంది. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న గరివిడి లక్ష్మి ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ వింటేజ్ వైబ్‌తో అదిరిపోయింది. ఊరి స్టేజీలు, జనం కేరింతలు, ఫోక్ ఐకాన్‌గా నిలిచిన గరివిడి లక్ష్మి ఎంట్రీతో గ్లింప్స్ నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళింది. లక్ష్మిగా ఆనందీ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. 15 ఏళ్లలో 10,000 స్టేజీలను తాకిన గాయనీ జీవితాన్ని రిక్రియేట్ చేసింది. ఆమె పాటలు వింటూ ఎదిగిన 90స్ తరం మళ్లీ అలానే ఫీల్ అవుతుంది. ఆడియో క్యాసెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయిన రోజులను గుర్తు చేస్తుంది. చరణ్ అర్జున్ అందించిన నేపథ్య సంగీతం ఆ విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. పాటలు, సంగీతం, ఆర్ట్– ఇవన్నీ కలసి ఈ గ్లింప్స్‌ని అద్భుతంగా మార్చాయి. గరివిడి లక్ష్మి మన ఊరి పాటలు, అనుభూతులు, మన మూలాల నుంచి వచ్చే ఆత్మగౌరవానికి సెల్యూట్ లాంటి సినిమా. ఈ సినిమా సినిమాటోగ్రఫీని జె. ఆదిత్య. ప్రస్తుతం సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది. తారాగణం: నరేష్, రాశి, ఆనంది, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, శరణ్య ప్రదీప్, కుశాలిని.

## భల్లాలదేవా కోసం శిక్షణ కూడా తీసుకున్నా



సినిమాల్లో నటించే ప్రతి ఒక్కరికి కెరీర్ బెస్ట్ క్యారెక్టర్ ఒకటి ఉంటుంది. వారి పేరు ఎప్పుడు తలచుకున్నా.. ముందు అదే పాత్ర గుర్తొస్తుంది. అలా రానా దగ్గుబాటి అనగానే భల్లాలదేవా గుర్తొస్తాడు. అది కేవలం ఒక పాత్ర మాత్రమే కాదు. ఒక బ్రాండ్. పాన్ ఇండియా లెవెల్లో ఆ పాత్రకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అయితే రానా కనుక ఈ పాత్ర చేయకపోతే ఎవరు చేసి ఉండేవారు అనే ప్రశ్న చాలామంది మదిలో మెదులుతూనే ఉండేది. తాజాగా ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. రానా కనుక భల్లాలదేవగా కనిపించకపోయి ఉంటే.. ఆ ప్లేస్ లో నిహార్ కపూర్ కనిపించేవాడు. ఎవరీ నిహార్ అంటే.. అలనాటి మేటి నటి, సహజ నటి అనే పేరు తెచ్చుకున్న జయసుధ కొడుకే నిహార్. గ్యాంగ్ స్టర్ గంగరాజు అనే సినిమాతో తెలుగుతెరకు పరిచయమయ్యాడు. తల్లి పోలిక.. తండ్రి హైట్ పుణికిపుచ్చుకున్న నిహార్ కు తెలుగులో అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం అడపాదడపా సినిమాల్లో కనిపిస్తున్న నిహార్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్ని నాయిక ఆసక్తి కరమైన విషయాలను పంచుకున్నాడు. ప్రభాస్ రాజమౌళి కాంబోలో వచ్చిన బాహుబలి సినిమాలో భల్లాలదేవా పాత్రలో నిహార్ నటించాల్సి ఉందట. దానికోసం శిక్షణ కూడా తీసుకున్నా.. చివరకు ఆ పాత్ర రానానే చేశాడని నిహార్ చెప్పుకొచ్చాడు. బాహుబలి సినిమా సమయంలో మొదట భల్లాలదేవా పాత్రకు రానానే అనుకున్నారు. కానీ డేట్స్ అడ్జెస్ట్ కాలేక రానా నో అంటే.. నాకు ఆ ఛాన్స్ వచ్చింది. నాలుగు వారాలు శిక్షణ కూడా తీసుకున్నాను. ఆ తరువాత రానా.. ఆ పాత్రను నేనే చేస్తాను అని చెప్పడంతో.. రాజమౌళి నా దగ్గరకు వచ్చి రానా చేస్తాను అన్నాడు.. కాళకేయ పాత్ర చేస్తావా అని అడిగారు. ఆ పాత్ర గురించి, మేకప్ గురించి అంతా వివరించారు. అదంతా అమ్మకు చేప్తే.. మొదటి సినిమాలోనే ముఖం కనిపించకుండా ఉంటే ఎవరు గుర్తుపట్టరు అని చెప్పింది. అందుకే ఆ పాత్రను నేను వదులుకున్నాను. ఆ తరువాత సినిమా చూసి కాళకేయ పాత్రలో చాలా మార్పులు వచ్చాయి. నాకు చెప్పినప్పుడు అలా లేదు. అయినా నేను ఆ పాత్రలు చేయనందుకు బాధపడడం లేదు.మొదటి నుంచి నాతో అన్ని విషయాలు రాజమౌళినే మాట్లాడారు. ఎప్పుడు షూటింగ్ వెళ్లి కూర్చొనేవాడిని అని చెప్పుకొచ్చాడు. అలా బాహుబలి మిస్ అయ్యింది అని నిహార్ చెప్పుకొచ్చాడు. నిహార్ బాడీకి, హైట్‌కు భల్లాలదేవాకు బాగానే సూట్ అయ్యేవాడు అని చెప్పొచ్చు.



## కింగ్డమ్ న్యూ లుక్

మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా చేసిన భారీ చిత్రం కింగ్డమ్ రిలీజ్‌కి దగ్గరకి వస్తుండగా హైప్ కూడా బాగా బిల్డప్ అవుతూ వస్తోంది. ఇక అభిమానులు సినిమా ప్రమోషన్స్ కోసం ఎదురు చూస్తుండగా లేటెస్ట్‌గా విజయ్ దేవరకొండ పోస్ట్ చేసిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి ఇందులో విజయ్ తన మార్క్ యునిక్ నెస్‌తో ఆకట్టుకుంటున్నాడు. తన మీసకట్టు, కొత్త హెయిర్ స్టయిల్, చేతిలో గన్‌తో ఒక్కసారిగా ఫ్యాన్స్ ని సర్ప్రైజ్ చేశాడు. దీనితో తన కొత్త మాస్ లుక్ ఫ్యాన్స్‌లో క్రేజీగా మారింది. ఇక కింగ్డమ్ విషయానికి వస్తే ఇదే పోస్ట్ లో గౌతమ్ యాక్షన్ డ్రామాని ఎలా ప్రమోట్ చెయ్యాలి అనిరుద్ స్కోర్‌తో అంటూ పోస్ట్ చేసాడు. దీనితో ఇక కింగ్డమ్ ప్రమోషన్స్ షురూ చేస్తున్నట్టే అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తుండగా ఈ జూలై 31న తెలుగు, తమిళ్ హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కాబోతుంది..

## గల్లీ నుంచి ఆస్కార్ వరకు..

చిన్న గల్లీ నుంచి కెరీర్ స్టార్ట్ చేసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు పాటతో ఆస్కార్ స్థాయికి వెళ్ళాడు. తెలంగాణ కుర్రాడిగా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. స్వయం కృషితో అతడు ఎదిగిన తీరును, ప్రతిభను ప్రశంసిస్తూ తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నగదు బహుమతిని ప్రకటించింది. ఇది రాహుల్‌తో పాటు తెలంగాణలోని ఎంతో మంది యువ కళాకారులకు స్ఫూర్తి, ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. నాటు నాటు పాట తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతం. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించిన ఈ పాటను కాలభైరవ, రాహుల్ కలిసి పాడారు. ఈ పాటతో రాహుల్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. పాతబస్తీ బోనాల సందర్భంగా రాహుల్‌కు తెలంగాణ ప్రభుతం రూ. కోటి నగదును బహుమతిగా ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత కృషితో ఎదిగిన రాహుల్ తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ప్రశంసించారు. పాతబస్తీ నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. అయితే 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, నాటు నాటు పాటతో ఆస్కార్ సాధించిన తెలంగాణ కుర్రాడు రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి రూపాయల బహుమతి ఇస్తానని చెప్పారు. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం తన హామీని నిలబెట్టుకున్నారు. బోనాల సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. చిన్న గల్లీ నుంచి కెరీర్ స్టార్ట్ చేసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు పాటతో ఆస్కార్ స్థాయికి వెళ్ళాడు. తెలంగాణ కుర్రాడిగా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. స్వయం కృషితో అతడు ఎదిగిన తీరును, ప్రతిభను ప్రశంసిస్తూ తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నగదు బహుమతిని ప్రకటించింది. ఇది రాహుల్‌తో పాటు తెలంగాణలోని ఎంతో మంది యువ కళాకారులకు స్ఫూర్తి, ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. నాటు నాటు పాట తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గీతం. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించిన ఈ పాటను కాలభైరవ, రాహుల్ కలిసి పాడారు. ఈ పాటతో రాహుల్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది.


పాతబస్తీ బోనాల సందర్భంగా రాహుల్‌కు తెలంగాణ ప్రభుతం రూ. కోటి నగదును బహుమతిగా ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత కృషితో ఎదిగిన రాహుల్ తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ప్రశంసించారు. పాతబస్తీ నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గొప్ప విషయమని కొనియాడారు.



21-7Pg5.qxd:21-7Pg5.qxd 01/01/01 7:21 AM Page 1



# వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన!

## 100 మందికిపైగా ఎంపీల సంతకాలు

## కరెన్సీ నోట్ల గుట్టల కేసు

**న్యూఢిల్లీ,జూలై 20:** జడ్జిఇంట్లో నోట్లకట్టల వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే ఆయనపై ప్రవేశపెట్టిన తీర్మానానికి 100 మందికిపైగా ఎంపిలు సంతకాలుచేసారని కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు చెప్పారు. ఇప్పటికే కొల్లిజియం సిఫారసుచేయడం, మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా హయాంలో ప్రభుత్వానికి ఆయన్ను తొలగించాలని సిఫారసులుచేయడం జరిగాయి. దీనికి ముందు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీ జస్టిస్ వర్మ, అటు పోలీసులు మొత్తం అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు చీఫ్‌జస్టిస్ ఇచ్చి, సంజాయిషీ నోటీసులకు వర్మ జవాబులు ఇవ్వలేదు. పైగా ఇపుడు అభిశంసన తీర్మానంపై ఆయన సుప్రీం కోర్టు మెట్లెక్కారు. ఆయన పిటిషన్ విచారణకు రావాల్సి ఉంది. ఈతరుణంలో ఈసమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడం, ఆ తీర్మానంపై చర్చించడం ఆపై పార్లమెంటు నిర్ణయం వంటివి వెలువడనున్నాయి. మార్చి 14న జస్టిస్ వర్మ వెకేషన్‌కు వెళ్లగా ఆయన నివాసంలో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బందికి ఆయన ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని జస్టిస్ వర్మ కుమార్తె వారికి చెప్పారు. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుంది. వెంటనే సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించలేదు. త్రిసభ్య కమిటీ విచారణ జరిపింది. ఈ కమిటీలో పంజాబ్, హరియాణా హైకోర్టు దిరి జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు అనుశివరామన్‌తో ఈ కమిటీ ఏర్పాటైంది. పదిరోజుల తర్వాత జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కమిటీ రిపోర్టు నిర్ధరించింది. ఆ రిపోర్టు ఆధారంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 8న ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి లేఖ రాశారు. 25 పేజీల రిపోర్టు కాపీని దిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నివేదిక ఆధారంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు. న్యాయమూర్తుల అభిశంసన ప్రక్రియ జడ్జెస్ ఎంక్వైరీ యాక్ట్ 1968 ప్రకారం జరుగుతుంది. ఈ ప్రక్రియ చాలా కఠినంగా, వివిధ దశల్లో ఉంటుంది. మొదటగా పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెడతారు. దీన్ని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును స్పీకర్‌కుఇవ్వాలి. రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును ఛైర్మన్‌కు ఇవ్వాలి.

తీర్మానాన్ని ఆమోదించాక స్పీకర్ లేదా ఛైర్మన్ ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా భారత ప్రధాన న్యాయమూర్తి, ఏదైనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక సీనియర్ న్యాయ నిపుణుడు ఉంటారు. పార్లమెంటులో జరిగే ప్రక్రియలో ఈ కమిటీ సదరు న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలపై విచారిస్తుంది. సాక్ష్యాలను సేకరిస్తుంది. అంతే కాకుండా ఆ న్యాయమూర్తికి తన వాదనను వినిపించేందుకు అవకాశం కల్పిస్తుంది. విచారణ పూర్తయిన తర్వాత, కమిటీ తన నివేదికను స్పీకర్ లేదా ఛైర్మన్‌కు సమర్పిస్తుంది. నివేదికలో న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటులో చర్చకు పెడతారు. చర్చ అనంతరం ఉభయ సభలు తీర్మానాన్ని ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి. అంటే సభకు కనీసంగా 50 శాతం మంది హాజరవ్వాలి. అందులో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు పడితే ఆ సభలో తీర్మానం ఆమోదం పొందుతుంది. తర్వాత, తీర్మానాన్ని మరొక సభకు పంపుతారు. అక్కడా ప్రత్యేక మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. రెండు సభలు తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత దాన్ని రాష్ట్రపతికి పంపిస్తారు. రాష్ట్రపతి అప్పుడు ఆ న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఈ అంశంలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా పార్లమెంటులో జరిగే ప్రక్రియ. ఈ విషయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టతనిచ్చారు.

# మానాన్నే మళ్లీ బీహార్ సిఎం

## సిఎం నితీష్ తనయుడు నిశాంత్



**పాట్నా,జూలై 20:** బీహార్ ఈ ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవచేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. మళ్లీ మా నాన్నగారే సిఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటుచేస్తుంది. గత 20ఏళ్లుగా ఆయనచేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తా రనే నమ్మకం నాకుంది అని నిశాంత్ తెలిపారు.

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బిజెపి సారథ్యంలోని ఎన్డీయేలో జెడియూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపురాలిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించక పోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బిజెపి స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకివచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోడీక్యాంపులోకి వచ్చిచేరారు.

# వర్షాకాల సమావేశాల్లో ఎన్డీయేను ఇరుకునపెట్టే వ్యూహం


## విపక్ష కూటమి వర్చువల్ భేటీ

**న్యూఢిల్లీ,జూలై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో బిజెపినేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ఇండియా కూటమి సన్నద్ధమైంది. ఈ మేరకు ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. ఇండియా కూటమి కూటమికి చెందిన 24 రాజకీయ పార్టీల నేతలు వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నిలిపివేత, ట్రంప్ మధ్యవర్తిత్వం, బీహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ తదితర అంశాలపై పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీయాలని నిర్ణయించారు. మీటింగ్ తర్వాత సమావేశానికి సంబంధించిన వివరాలను కాంగ్రెస్‌నేత ప్రమోద్ తివారీ మీడియాకు వెల్లడించారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను విస్మరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా తాము ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను లేవనెత్తుతామని తివారి స్పష్టంచేసారు. పార్లమెంట్ సజావుగా జరగాలని, తమ ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాల్సిన 8 ప్రధాన అంశాలపై తీర్మానం చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి ప్రభుత్వ వైఫల్యంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం. ఆపరేషన్ సింధూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడం వెనుక గల కారణాలు ఏంటి?కాల్పుల విరమణ, వాణిజ్యంపై డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై వివరణ కోరడం. బిహార్‌లో ఎస్‌ఐఆర్ పేరుతో జరుగుతున్న ఓటుబ్యాంకు రాజకీయాలపై నిలదీయడం పాకిస్థాన్, చైనా, గాజా వంటి అంశాలపై ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ప్రశ్నించడం. డీలిమిటేషన్ ప్రక్రియ, దాని ప్రభావాలపై చర్చ. దేశంలో దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అణచివేత సమస్యలను లేవనెత్తడం. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వం నుంచి సమాధానం కోరడం. అలాగే, న్యాయమూర్తులు యశ్వంత్ వర్మ, శేఖర్ యాదవ్ కేసులను కూడా లేవనెత్తాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నాయకులు ఈ సమావేశంలో తీర్మానించారు. బీహార్‌లో ఎస్‌ఐఆర్ పేరిట లక్షలాదిగా ఓటర్ల పేర్లు తొలగించడం కేంద్రం దుశ్చర్యగా విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా దీన్ని పేర్కొన్నారు. ఇదొక అప్రకటిత ఎమర్జెన్సీగా అభివర్ణించారు. చైనా, పాకిస్థాన్, గాజా వంటి కీలక అంతర్జాతీయ అంశాల్లో భారత ప్రభుత్వం మోనంగా ఉండటం విదేశాంగ పరంగా పరాజయమేనని కూటమి అభిప్రాయపడింది.

ఈ అంశాలపై పార్లమెంట్‌లో చర్చలు జరిగితే ప్రధాని నేరుగా హాజరై సమాధానం చెప్పాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల కేరళలో చేసిన వ్యాఖ్యలపై లెఫ్ట్ పార్టీలు అసహనం వ్యక్తం చేశాయి. ఆర్ఎస్ఎస్, లెఫ్ట్‌ను ఒకే గాటిన కట్టి రాహుల్ గాంధీ విమర్శించడంతో ఈ సమావేశంలో కమ్యూనిస్టు నేత డి.రాజా అభ్యంతరంచెప్పారు.

నిఘా వైఫల్యం ఉన్నప్పటికీ ఐబీచీఫ్‌కు ఎందుకు పదవీకాల పొడిగింపు ఇచ్చారనిప్రశ్నించారు. చోటుచేసుకుంది. కొంతకాలంగా ఇండియా కూటమికి దూరంగా ఉన్న టిఎంసి ఈ మీటింగ్‌కు హాజరైంది. వాస్తవానికి ఈ సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరగాల్సి ఉంది, అయితే కొంతమంది ముఖ్య నాయకులు దిల్లీలో అందుబాటులో లేకపోవడం వల్ల వర్చువల్‌గా నిర్వహించారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఫోన్‌లో 'రమ్మీ' ఆడిన మంత్రి!



**ముంబై, జూలై 20:** ఒకపక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మరోవైపు ఆ రాష్ట్ర మంత్రి తన సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడారు. దీనిని సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాణిక్‌రావు కోకాటె.. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఫోన్‌లో రమ్మీ ఆడుతున్నారని ఎన్సీపి (శరద్‌పవార్‌వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా దీనికి సంబంధించిన విడియోలను పంచుకున్నారు.రైతులు, వ్యవసాయ సమస్యల గురించి సభలో చర్చలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి ఇలా వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజుకు 8 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. అయినప్పటికీ వ్యవసాయ మంత్రి వీటన్నింటినీ పట్టించుకోకుండా ఆటలాడాతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి మంత్రులున్న ప్రభుత్వం.. పంట బీమా, రుణ మాఫీ, మద్దతు ధరల కోసం రైతులుచేసే డిమాండ్లను ఏం వింటుందని విమర్శించారు. అప్పుడప్పుడు పేద రైతుల పొలాలను సందర్శించండి మహారాజా అంటూ కోకాటెపై.. రోహిత్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికిసంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

ఇక, ఈ సంఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని ఆరోపిస్తున్నాయి. దీనిపై శివసేన (యుబిటి) ప్రతినిధి ఆనంద్ దూబే స్పందిస్తూ.. మంత్రి కోకాటె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి ఇప్పటివరకూ స్పందించలేదు.



## 20యేళ్లుగా కోమాలో ఉన్న యువరాజు కన్నుమూత

**దుబాయి,జూలై 20:** కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గడిచిన 20 ఏళ్లుగా కోమాలో ఉన్న సౌదీ యువరాజు అల్ వలీద్ బిన్ ఖాలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ మృతిచెందారు. ఆయన వయసు ప్రస్తుతం 36 సంవత్సరాలు. శనివారం అల్ వలీద్ కన్నుమూశాడని 'గ్లోబల్ ఇమామ్స్ కౌన్సిల్ తెలిపింది. సుదీర్ఘ కాలం కోమాలో ఉండటంవల్ల అల్ వలీద్ 'స్లీపింగ్ ప్రిన్స్'గా వార్తల్లో నిలిచారు. దాదాపు ఇరవై ఏళ్లుగా కోమాలో ఉన్న ఆయన సుదీర్ఘ పోరాటం తర్వాత కన్నుమూశారని గ్లోబల్ ఇమామ్స్ కౌన్సిల్ పేర్కొంది. ఈ విషాదం నుంచి ఆ కుటుంబం త్వరగా కోలుకునే ధైర్యం భగవంతుడు ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపింది. సౌదీ యువరాజు అల్ వలీద్ 1990 ఏప్రిల్‌లో సౌదీ రాజు ఖాలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ దంప తులకు జన్మించారు. ఆయన బ్రిటన్‌లోని మిలి టరీ కాలేజీలో చదువుతుండగా 2005లో ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి కోమాలో ఉన్న యువరాజుకు రియాద్‌లోని ఓఆస్పత్రిలో చికిత్స అందించారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందించేవారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నప్పటికీ కోలుకునే అవకాశం లేదని భావించి 2015లో దాన్ని తొలగించాలని వైద్యులు సిఫార్సు చేశారు. ఆయన తండ్రి అందుకు నిరాకరించారు. అయితే 2019 లో వలీద్ ఓసారి కోలుకున్నట్లు కనిపించారు. కానీ ఆ తర్వాత ఆయన స్థితిలో ఎలాంటి పురోగతి కనిపించలేదు.

## నాలుగేళ్లుగా సహజీవనం పెళ్లిదాకా వచ్చేసరికి హత్య

**అహ్మదాబాద్,జూలై 20:** ఆమె అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్, అతడేమో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్.. నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. కొంతకా లంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండగా శుక్రవారం రాత్రి ఆగ్రహం పట్టలేక ప్రియుడు ఆమె గొంతుకోసి చంపేసి ఆమె పనిచేస్తున్న పోలీస్ స్టేషన్‌కే వెళ్లి లొంగిపోయాడు. పోలీసుల వివరాల ప్రకారం అంజార్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అరుణాబెన్ సతుభాయ్ జాదవ్‌కు దిలీప్ డాంగ్చియాతో ఇన్ స్టాలో పరిచయం ఏర్పడింది. అదికాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. వివాహం చేసుకునే విషయంపైనే రెండురోజులక్రితం ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో దిలీప్ ఆగ్రహం పట్టలేక అరుణా బెన్ గొంతుకోశాడు.

# రష్యాతో శాంతిచర్చలకు సిద్ధమే!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదీమిర్ జెలెన్‌స్కీ



**క్యీవ్, జూలై 20:** రష్యాతో గత నెలలో నిలిచిపోయిన శాంతి చర్చలను తిరిగి ప్రారంభించేందుకు తాము ఉన్నామని ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యాతో వచ్చే వారం చర్చలు జరిపేందుకు అధికారిక ప్రతిపాదనను పంపినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్ స్కీ ధృవీకరించారు. దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చర్చల ప్రతిపాదనను జాతీయ భద్రతా మండలి కార్యదర్శి రుస్తెమ్ ఉమెరోవ్ రష్యా ప్రతినిధులకు అందించారని జెలెన్ స్కీ తన ప్రసంగంలో తెలిపారు. యుద్ధాన్ని ఆపేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో రష్యా వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. రష్యా ఇలా చేయడం ఒత్తిడిపెంచి ఆపాలని స్పష్టం చేశారు. పుతిన్‌తో ముఖాముఖి సమావేశానికి తాను సిద్ధంగా ఉన్నానని జెలెన్ స్కీ పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి కోసం నాయకత్వ స్థాయిలో ఒక సమావేశం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. అయితే అమెరికా ఒత్తిడితోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ చర్చల ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై రష్యా ఇప్పటివరకు ఎటువంటి స్పందన ఇవ్వలేదు. అయితే క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇటీవల మాట్లాడుతూ, శాంతి చర్చలకు మరింత ఇరు దేశాల నాయకుల మధ్య మరింత చొరవ అవసరమన్న జెలెన్ స్కీ వ్యాఖ్యలతో తాము ఏకీభవిస్తున్నామన్నారు. ఉక్రెయిన్ మాజీ రక్షణ మంత్రి అయిన రుస్తెమ్ ఉమెరోవ్ గతవారం నేషనల్ సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ అధిపతిగా నియమితులయ్యారు. ఈ క్రమంలో చర్చలకు సంబంధించిన బాధ్యతలను ఆయనకు అప్పగించారు. ఈ ఏడాది ప్రారంభంలో టర్కీలో జరిగిన రెండు రౌండ్ల చర్చల్లోనూ ఆయన తన దేశ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. అయితే ఆ చర్చలు పెద్దగా సత్ఫలితాలను ఇవ్వలేదు.

# హెచ్1బి వీసా జారీలో సవరణలు




## శ్వేతసౌధం పరిశీలనలో ప్రతిపాదనలు

**వాషింగ్టన్,జూలై 20:** హెచ్1బీ వీసాల ప్రక్రియలో మరో కొత్త అంశం తెర ముందుకు వచ్చింది. వీసా జారీ ప్రక్రియలో ట్రంప్ కార్యవర్గం కీలక మార్పులు చేసేందుకు నిర్ణయించింది. హెచ్1బీ వీసాలు జారీ పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉన్నాయి. వీటిలో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ చేసిన వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఎలాంటి పరిమితిలేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. ప్రస్తుతం ప్రాసెస్‌ను నిలిపివేసినట్లు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. అందుకు కారణం 2026 వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడం. దీంతో 2026 ఏడాదికి లాటరీ విధానం బహుశా ఉండకపోవచ్చు. లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో, అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చాక సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్లు తెలుస్తోంది. నాడు బై అమెరికన్, హైర్ అమెరికన్ అనే కార్యక్రమం కింద దీన్ని నిర్వహించారు. 2021లో జో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీన్ని పక్కనపెట్టారు. ఇక తాజాగా డీహెచ్‌ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు వెయ్యి వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్లు సర్వేలు పేర్కొంటున్నాయి. దీని వల్ల హెచ్1బీ ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని తెలిపింది. వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా ఈ లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ పెద్ద పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి ఎక్కువ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రొగ్రెస్ అనే మేధోమథన సంస్థ సూచించింది. జీతం, సీనియార్టీ ఆధా రంగా వీసాలు జారీ చేస్తే వాటి ఆర్థిక విలువ 88 శాతం పెరుగుతుందని తెలిపింది.

# మూడుదేశాల్లో తీవ్రస్థాయి భూకంపాలు!

**మాస్కో, జూలై 20:** రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ కామ్చాట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జియోలాజికల్‌సర్వే తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు. ఇరాన్‌లో కూడా మరోసారి భూమి కంపించింది. ఆదివారం తెల్లవారుజామున ఉత్తర ఇరాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.2గా నమోదయింది. మరోవైపు తజికిస్తాన్‌లో కూడా భూకంపం వచ్చింది. తెల్లవారుజామున 1 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 160 కిలోమీటర్ల లోతులో ఉంది. భారత్‌లోని అస్సాంలోనూ భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. నాగావ్ జిల్లాలో2.9 తీవ్రతతో భూకంపం వచ్చింది.

# సంక్షిప్తంగా..

## మలేరియాపై పోరుకు ఐసిఎంఆర్ కొత్త టీకా



**న్యూఢిల్లీ, జూలై 20:** మలేరియాను నివారించడంలో భారత్ మరో ముందడుగు వేసింది. దేశంలో మలేరియాను రూపు మాపడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) అడ్‌ఫాల్సీవాక్స్ అనే బహుళ-దశల స్వదేశీ రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఐసిఎంఆర్ దాని ప్రాంతీయ వైద్య పరిశోధనా కేంద్రం, భువనేశ్వర్ (ఆర్ఎంఆర్‌సిబిబి), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (ఎన్ఐఎంఆర్) ద్వారా బయో టెక్నాలజీ విభాగం-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (డిబిటి-ఎన్ఐఐ) భాగస్వామ్యంతో అడ్‌ఫాల్సీ వాక్స్ అనే రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక మలేరియా వ్యాక్సిన్.

## విమానం గాల్లో ఉండగానే ఇంజిన్‌లో మంటలు..

**వాషింగ్టన్, జూలై 20:** విమానం గాల్లో ఉండగానే ఇంజిన్‌లో మంటలు చెలరేగిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు వెళ్తున్న డెల్టా ఎయిర్‌లైన్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పైలట్లు అప్రమత్తమవడంతో విమానం వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. డెల్టా ఎయిర్‌లైన్‌కు చెందిన బోయింగ్ 767-400 విమానం లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సమస్య ఎదురైంది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఎయిర్‌పోర్టు సిబ్బందికి సమాచారం ఇచ్చి.. విమానాన్ని వెనక్కి మళ్లించారు. లాస్‌ఏంజెలెస్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రన్‌వేపైకి వచ్చి మంటలను అదుపు చేశారు.

## పాకిస్థాన్‌లో వర్ష బీభత్సం..200 మంది మృతి



**ఇస్లామాబాద్, జూలై 20:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. వర్షకాలంలో ముఖ్యంగా జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో పాక్‌లో భారీ వరదలు సంభవిస్తాయి. ఫలితంగా కొండచరియలు విరిగిపడుతూ, అపారనష్టం వాటిల్లుతుంటుంది. ఇటువంటి విపత్తుల కారణంగా ఇటీవలి కాలంలో 100 మంది పిల్లలతోసహా 200 మందికిపైగా జనం ప్రాణాలను కోల్పోయారని, 500 మందికిపైగా జనం గాయపడ్డారని పాకిస్థాన్ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్ఎండిఎ) తెలిపింది. అధికారిక డేటా ప్రకారం.. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధికంగా 123 మంది మృత్యువాత పడ్డారు. అలాగే ఖైబర్ పఖ్తుంఖ్వాలో 40, సింధ్‌లో 21, బలూచిస్తాన్‌లో 16, ఇస్లామాబాద్, పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు.

## పెట్రోలింగ్ చేస్తున్న ఏడుగురు పోలీసులు అదృశ్యం..

**పెషావర్, జూలై 20:** పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఏడుగురు పోలీసు సిబ్బంది అదృశ్యమైన ఘటన పాక్‌లో కలకలం రేపుతోంది. పాకిస్థాన్‌లోని వాయువ్య ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఈ ఘటన చోటుచేసుకుంది. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులోని సౌత్ వాజిరిస్థాన్ జిల్లాలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో ఏడుగురు పోలీసులు అదృశ్యమైనట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. వీరిలో ముగ్గురు లద్దా పోలీసుస్టేషన్‌కు చెందినవారు కాగా.. మిగతా నలుగురు సర్వాకై పోలీస్ స్టేషన్ పరిధిలోని టాంగా-చాగ్మాలి ప్రాంతంలో అదృశ్యమైనట్లు పేర్కొన్నారు. వీరిలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ కూడా ఉన్నట్లు తెలిపారు. పెట్రోలింగ్ చేస్తున్న సమయంలోనే వీరంతా అదృశ్యమయ్యారన్నారు. వారి ఆచూకీకి సంబంధించి తమకు ఇంకా ఎలాంటి అందలేదని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

21-7Pg6exHMNWJQE.qxd:21-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:55 AM Page 1





ఆదివారం కుమారస్వామి దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

# ఆడికృత్తికకు పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త:**శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి కొండపై ఆడికృత్తిక సందర్భంగా ఐదు రోజుల పాటు మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆడికృత్తిక రావటంతో పట్టణంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు కదలి వచ్చారు. తలనీలాలు సమర్పించుకోవటానికి ఆదివారం వేకువ జాము 3గంటల నుంచే భక్తులు నారదపుష్కరిణి వద్ద నిరీక్షించారు. ఇక్కడ తలనీలాలు సమర్పించి కొండపైకి కదిలారు. మధ్యాహ్నానానికి సుమారు 50వేల మందికి పైగా దర్శనం చేసుకొని ఉంటారని ఇఓ బాపిరెడ్డి వివరించారు. ఇక్కడి ఉత్సవాలకు సంబందించి తాను ముందుగానే ఏర్పాట్లు చేపట్టామన్నారు. క్యూలైన్లు, సుదర్శనంకు స ంబంధించి సిబ్బంది చక్కటి ప్రణాళికను రూపొందించారన్నారు. తన శాఖకు చెందిన ఇంజనీరింగ్ విభాగం పోలీసుల సహాకారం ఎంతో అభినందనీయం అని బాపిరెడ్డి వివరించారు. ఉదయం అభిషేకాల్లో ఇఓ డి.బాపిరెడ్డి దంపతులతో పాటు ఉభయదారులు పద్మాక్షి మునిరత్నం, తీగల కోటేశ్వరరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఇంద్రవిమానంపై దర్శనమిచ్చిన స్కందుడు

**శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆల యంలో జరుగుతున్న మహోతనసవాల్లో భాగం గా ఆదివారం వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఇంద్రవిమానంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఆడికృత్తిక సందర్భంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం భక్తులు పోటేత్తరు. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహ స్తీశ్వరాలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. సాధారణంగానే ఆదివారం భక్తు తాకిడి అధికంగా ఉంటుంది. ఆదివారం కావటంతో మరీ అధికంగా కనబడింది. ఉదయం అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా అలంకరించి గ్రామోత్సవానికి తరలిం చారు. ఇంద్ర విమానాన్ని చక్కగా పూలతో ముస్తాబు చేసారు. భక్తులు వవెంటరాగా గ్రామో



త్సవం కన్నుల పండువగా సాగింది. ఉత్సవాన్ని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పూజలతో ప్రారంభిం చారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, సిఎస్ఓ నాగభూషణం, దఫేదార్ రాజా సిబ్బంది వెంట రాగా ఉత్సవం నాలుగుమాడావీధుల్లో సాగింది.




తిరుపతి ఐఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న అతిథులు

# టెక్నాలజీ, సైన్స్ రంగాలపై దృష్టి సారించాలి

## జేయస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మెన్ సజ్జన్ జిందాల్

**శ్రీకాళహస్తి. జూలై 20 ప్రభాతవార్త:** టెక్నాలజీ సైన్స్ రంగాలలో భారత ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమాలపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేయస్‌డబ్యు గ్రూప్ చైర్మెన్ సజ్జన్ జిందాల్ అన్నారు. ఆదివారం రాత్రి తిరుపతి ఐఐటి ఏడవ స్నాతకోత్సవం సొంత భవనాల్లో మొదటిసారి నిర్వహించారు. సమా వేశం డైరెక్టర్ ప్రొ.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా క్రియా విశ్వవిద్యాలయం సహా వ్యవస్థాపకుడు కాగ్నిజెంట్, వైస్ ఛాన్సలర్ లక్ష్మీనారాయణన్ హాజరయ్యారు. జిందాల్ గ్రూప్ చైర్మెన్ తిరుపతి ఐఐటిబోర్డు ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ సజ్జన్ జిందాల్ అధ్యక్షత వహించారు. తిరుపతి ఐఐటి 7వ స్నాతకోత్స వంలో 212 బిటెక్, 91 మందికి ఎంటెక్, 53 మందికి ఎంఎస్‌సి, 16 మందికి ఎంపిపి డిగ్రీలు 13 మందికి పరిశోధన మరియు పిహెచ్‌టి డ్యూయల్ డిగ్రీలు ఒకరికి డిప్లోమా సర్టిఫికేట్లు అందించారు 18మంది విద్యార్థులకు పతకాలుఅందాయి. ఈ సమావేశంలో ముఖ్యఅతి థిగా హాజరైన కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సహా వ్య వస్థాపకుడు కేరియా విశ్వవిద్యాలయం చాన్సలర్ లక్ష్మీనారాయణన్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లు ఎప్పుడూ విభిన్నదృక్పథాలపై శ్రద్ధ వహించాల న్నారు. బిఒజి చైర్మెన్ స్నాతకోత్సవ సభ ముగింపు సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపిన ఎన్డీఏ ప్రభుత్వం

## ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం

## వైఎస్సార్సీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్ రెడ్డి



**పామిడి, జులై 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలకు ఎన్డీఏ ప్రభుత్వం తెరలేపిందని వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులను బనా యించి అరెస్టు చేయటం దుర్మార్గపు చర్యగా ఆది వారం జరిగిన విలేకరుల సమావేశంలో దిలీఫ్ం రెడ్డి అభివర్ణించారు. పారదర్శకమైన పాలనను అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకు తున్న పాలకులు రాష్ట్రంలో ఎక్కడచూసినా ఎన్డీఏ కూటమి శ్రేణులతో బెల్టుషాపులు, ఇసుక అక్రమ రవాణా, దౌర్జన్యాలు, షటిల్‌మెంట్లు చేయిస్తూ ప్రజాధనాన్ని దండుకుంటున్నారని విమర్శిం చారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్ పాలనంతా కుట్రలు కుతంత్రాలతో సాగు తోందని ఉద్యోగులను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేయటమే అందుకు నిదర్శ నం అన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమాన్ని గాలి కొదిలిన చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులను రాజకీయం గా ఎదుర్కొనే ధైర్యం లేకనే అక్రమ కేసులను బనాయిస్తూ అరెస్టులతో వేధిస్తుండటం ఎంతవ రకూ సమంజసమని ప్రశ్నించారు. అక్రమ కేసు లతో అరెస్టుచేసిన పాలకులు ప్రజాక్షేత్రంలో తగి నమూల్యంచెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# కొడికొండ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

**చిలమత్తూరు, జూలై 20 ప్రభాతవార్త:** చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్‌ను ఎక్సైజ్, భూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం అకస్మిక తనిఖీచేశారు. చెక్‌పోస్టులో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన మంత్రి, దాని పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వాహనాల తనిఖీల్లో మానవీయ తప్పిదాలు తగ్గించేందుకు ఆధునిక యంత్ర పరికరాల వాడకాన్ని పరిశీలించాల్సిందిగా ఎక్సైజ్ సిబ్బందికి సూచించారు. తనిఖీ ప్రక్రియ మరింత సమర్థవంతంగా వుండాలన్నారు. సిబ్బందితో మాట్లాడిన మంత్రి, వారి విధుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో ఓఎస్‌డి కె.ఎల్. గోపాల్, అనంతపురం మద్యనిషేధం ఎక్సైజ్ ఉప కమీషనర్ పి.నాగమద్దయ్య, శ్రీసత్యసాయి జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్



సిసి కెమెరాలు పనితీరు అడిగి తెలుసుకుంటున్న మంత్రి కొల్లు రవీంద్ర

సూపరింటెండెంట్ బి.నరసింహులు, చెక్‌పోస్ట్ సిఐశ్రీధర్, ఎస్ఐవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకులందరి కృషితో ఇంటింటికి టిడిపి విజయవంతం

## ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**బుచ్చి (నెల్లూరు), జూలై 20, ప్రభాతవార్త :** ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తు పాలన సాగిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జులై 2 న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపికార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో గడపలన్ని పూర్తి అయిన సం దర్భంగా ఆదివారం బుచ్చిరెడ్డి పాళెంలో ఎస్ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈకార్యక్రమం లో పాల్గొన్నారు. లక్ష గడపలు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయడంతో డోర్‌టు డోర్ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో 36 వేల ఇండ్లు పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు.



ఆదివారం బుచ్చిరెడ్డిపాళెంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి

పార్టీ నాయకుల మద్య సయోద్యకు కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు కో ఆర్డినేటర్లు పనిచేస్తున్నారని అన్నారు. కేడర్ నిత్యం ప్రజలలో ఉండాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, టిడిపి మండల అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బత్తల హరికృష్ణా, ఎంవి శేషయ్య, సీనియర్ నాయకులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు , వింజం రామానాయుడు, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, షేక్ ఫర్వీనా, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, తాళ్ళ వైష్ణవి, చిలకా బాలకుమార్, కావలి వెంకటేశ్వర్లు, రఘురామిరెడ్డి, దశరద్, శంకర్, మైనార్టీనాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాపు సమస్యలపై దశలవారీ ఉద్యమం

## మూడుప్రాంతాలలో బహిరంగసభలు

## రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ రిజర్వేషన్ కోసం పోరాడాలని రాష్ట్ర కాపు జె.ఎ.సి.సమావేశం తీర్మానించిది. కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పుకాపు, మున్నూరు కాపు సమస్యలపై దశలవారి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్ తెలిపారు. ఆదివారం విజయ వాడలో సంఘాల నాయకులు, ప్రతిని ధులు, యూనియన్, ఉద్యోగసంఘులు, రాధరం గామిత్రమండలి, వ్యాపారదిగ్గజాలు 325మంది నాయకత్వం పాల్గొన్నగా, 12 తీర్మానాలను



ఆదివారం విజయవాడలో కాపు జెఎసీ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు చందు జనార్ధన్

సమావేశం ఆమోదించింది. కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని సమస్యల పరిష్కారంకోసం దశల వారి ఉద్యమం జిల్లా, డివిజన్, మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయల సీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు. రాష్ట్రంలో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని కృష్ణా జిల్లాకు, ఐకాన్ బ్రిడ్జ్‌కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు , కృష్ణదేవ రాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలన్నారు.

కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలి, రాజధాని ఆమరావతిలో కాపు భవనానికి 5 ఎకారాలు కేటాయించాలి. స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు, కృష్ణదేవరాయలు భారీవిగ్రహాలను అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలి కోరారు.



# దుర్గమ్మవారి దర్శనానికి వెల్లువెత్తిన భక్తజనం

## 65వేలమందికి ఉచిత దర్శనం

**ఇంద్రకీలాద్రి, జూలై 20, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. క్యూలైన్లన్నీ ఉచితంగా ఉదయం 10నుండి మధ్యాహ్నాం 3వరకు ఈఓ నిర్ణయించడంతో సుమారు 65వేలమంది భక్తులు ఉచితంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్లను ఇఓ పరిశీలిస్తూ త్వరగా క్యూలైన్లు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

**పెద్దఎత్తున ఆషాడం సారె:** ఆషాడమాసంలో చివరి శెలవు దినం కావడంతో ఆదివారం ఆషాడం సారెను తీసుకుని పలు ప్రాంతాలకు చెందిన భక్తబృందాలు దుర్గమ్మవారికి సమర్పించారు.

**దాతల విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01.116ల విరాళాన్ని ఆదివారం సుబ్బారెడ్డి, రాజేశ్వరి పేరిట కేసరి శ్రీనివాసరెడ్డి, బార్య విజయలక్ష్మి, కూతురు నివిధ లు అందించారు. అలాగే గుంటూరుకు చెందిన మోహన్ సాయి, లక్ష్మినారాయణ, రజిని డాక్టర్ అను కుటుంబీకులు పేరున శివశంకర్, పద్మ దంపతులు రు.1లక్షను ఉచిత ప్రసాదం స్కీం కోసం విరాళంగా ఆదివారం అందించారు. గో సంరక్షణ నిధికి తాడేపల్లికి చెందిన సూర్యనా రాయణ ప్రసాద్ దంపతులు రు.1,01,116ల విరాళాన్ని ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం



దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# మొదటిఘాట్‌లో ఎలుగుబంటి హల్‌చల్

**తిరుమల,జూలై 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ఆదివారం రాత్రి 7గంటల ప్రాంతంలో ఎలుగు బంటి సంచారంతో భక్తులు భయపడ్డారు. వినాయకుని గుడి దాటిన తరువాత అటవీప్రాంతంలోనుండి ఎలుగేబంటి ఘాట్‌రోడ్డుపైకి చేరింది. ఆ సమయంలో తిరుపతికి దిగుతున్న వాహనదారులు గమనించారు. వాహనాల లైటింగ్‌కు, శబ్దాలకు ఎలుగుబంటి మళ్ళీ అడవిలోకి వెళ్ళింది. అయితే ఘాట్‌లో ఎలుగు బంటి సంచారంతో ఇప్పుడు భక్తులు కూడా భయపడే పరిస్థితి నెలకొంది. మూడేళ్ళక్రిందట తిరుమలలోనే ఎలుగుబంటి సంచారం ఉం డేది. అంతేగాక శ్రీవారిమెట్టు మార్గంలోనూ ఎలుగుబంటి భక్తులకు కనిపించింది. అప్పట్లోనే పట్టివేతకు బోన్లు ఏర్పాటుచేశారు. రెండేళ్ళుగా ఎలుగుబంట్ల సంచారం లేదు. ఆదివారం రాత్రి మళ్ళీ మొదటిఘాట్‌లో ఎలుగుబంటి సంచరించడంతో భక్తుల్లో భయం పట్టుకుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ చేపడుతున్న చైనా

## రూ.14 లక్షల కోట్లతో టిబెట్‌లోని బ్రహ్మపుత్రనదిపై నిర్మాణం

## అరుణాచల్, అసోం రాష్ట్రాలకు వరద ముంపు ప్రమాదం

**నైంగ్చీ(టిబెట్),జూలై 20:** ప్రపంచంలోనే అత్యంత భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం చైనా సుమారుగా 14లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్ బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ చైనా మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు తెలుస్తోంది. చైనా యాజియాంగ్ గ్రూపు పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటుచేసి ఈ జలవిద్యుత్ ప్రాజెక్టు బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి. టిబెట్‌లోని నైంగ్చీ నగరంలో భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చైనా చేపడుతోంది. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం. భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా 3 రెట్లు పెద్దది. టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వచ్చే నదీగమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు పెరిగాయి. ఒకవేళ 2 దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదల చేస్తే భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, అస్సాంలోని భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలు కాపాడుకునేందుకు చర్యలు తీసుకుం టామని ఇటీవల భారత విదేశాంగశాఖ వెల్లడించింది.

# జూరాల 19 గేట్లు ఎత్తివేత

## జలాశయానికి 1,15,000 ఇన్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 20, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి భారీగా వరద ప్రవాహం నమోదు కావడంతో జూరాలకు జలకళను సంతరించుకున్నది. జలాశయానికి 1,15,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.682 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 29,464 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 74,081 క్యూసెక్కుల నీటిని విడుదలచేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు-1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# అక్షర శక్తి ముందు తూటా నిలవలేదు: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి తరంలోని రచనా ప్రతిభను వెలికితీసేందుకు సమష్టి కృషి అవసరమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మేధో వికాసం మానవ ఉనికికి అంతిమ లక్ష్యం కావాలన్న డా. బీఆర్ అంబేద్కర్ సూక్తి భావితరానికి వెలుగుబాట అన్నారు., మంచి ఆలోచనలకు సలక్షణంగా అక్షర రూపమివ్వడం ఓ కళ అన్నారు. అయితే నేటి తరంలో ఆ రచనా శక్తి, ఆసక్తి తగ్గుతోందన్నారు. విద్యార్థి దశ నుంచే సృజనాత్మక రచనా నైపుణ్యాలను పెంచేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో ఆదివారం మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో 'ప్రణామం' కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు, రచయితలకున్నశక్తి అసామాన్యమైనదని, వారి కలం నుంచి జాలువారిన అక్షర శక్తి ముందు తూటా శక్తి కూడా నిలవలేదని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ సమస్యలపై రచయితల నుండి రచనలు ఆహ్వానించి ఉత్తమ రచనల్ని ఎంపిక చేసి వాటిని ఒక పుస్తకంగా ముద్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బాధ్యతను మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ తీసుకోవాలన్నారు. ఘంటా విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు శ్రీరామకవచం సాగర్, డా. ఎం.ప్రభాకర్, వ్యాఖ్యాన శిరోమణి వేముల హజరత్తయ్య గుప్తా, మల్లెతీగ కలిమిశ్రీ, బుక్



సభలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఆఫ్ భారత్ రికార్డ్స్ డా. ఎస్ దుర్గాకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 80 మంది కవులు తెలుగు భాష, ప్రపంచశాంతి, పర్యావరణం, దేశభక్తి, సామాజిక చైతన్యం అంశాలపై కవితాగానం చేశారు. ఈ కవి సమ్మేళనాన్ని సుప్రసిద్ధ రచయిత, సామాజిక వేత్త ఎం,ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్‌పై పుత్తూరు బైపాస్ వద్ద నిరసన

**పుత్తూరు, జూలై 20 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రాష్ట్రంలో అక్రమ అరెస్ట్‌లు జరుగుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. మద్యం కేసులో ఎంపి మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం పుత్తూరు బైపాస్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి వీరు నిరసన వ్యక్తం చేశారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని దాని ప్రకారం ఎటువంటి ఆధారాలు లేకుండా తమ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రోజా, వరుదు కళ్యాణి

11 page.qxd:21-7P□g7exHMNWJQE.qxd 01/01/01 8:54 AM Page 1





గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు జ్ఞాపికను బహూకరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో బోనాలు ఉత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని రామ్‌నగర్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆదివారం నిర్వహించిన బోనాలు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి లోకసభసభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, సి. కృష్ణయాదవ్, బండారు దత్తాత్రేయ సతీమణి బండారు వసంత, బండారు విజయలక్ష్మి ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉస్మానియా వర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ హాజరు కానున్నారు. యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఆగస్టులో నిర్వహించనున్నారు. 1917లో ఏర్పడిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను యూనివర్సిటీ ఇప్పటికే ప్రారంభించింది. ఆగస్టులో జరగనున్న 84వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ పాల్గొని ప్రసంగిస్తారని ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రకటించారు. యూనివర్సిటీ కులపతి(ఛాన్స్‌లర్) అయిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గత రెండేళ్లలో వివిధ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి పట్టాలు, బంగారు పతకాలు, స్నాతకోత్సవ పట్టాలు, పరిశోధక డిగ్రీలు అందించనున్నారు.

యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సంబంధించి ఇప్పటికే విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలల్లో యూనివర్సిటీలో కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు, డిప్లొమాలు, బంగారు పతకాలను స్నాతకోత్సవంలో ప్రధానం చేయనున్నారు. నవంబర్ 1, 2023 నుండి .. ఆగస్టు 6, 2025 మధ్యకాలంలో పరిశోధక డిగ్రీ(పిహెచ్‌డి) పొందిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. పట్టా పొందేందుకు అర్హత కలిగిన విద్యార్థులు పట్టాలు పొందేందుకు దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆలస్య రుసుము లేకుండా ఆగస్టు 7 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి యూనివర్సిటీ అవకాశం కల్పించింది. ఆలస్య రుసుముతో ఆగస్టు 12 వరకు అవకాశమిచ్చారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్ సైట్‌లో పొందవచ్చని యూనివర్సిటీ ప్రకటించింది.



బిసి సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## రిజర్వేషన్లు అమలయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల ఆమలు, కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించిన అంశాలపై భవిష్యత్తు కార్యాచరణ చర్చించడానికి ఆగస్టు 3న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా, మండల, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు.ఆదివారం బిసి భవన్‌లోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా జరగబోయే స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అమలుకు తీసుకోవలసిన కార్యచరణ రూపొందించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బీసీలందరూ ఈ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో కులగణన చేపట్టాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండును కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. బిసిల విద్య ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బిసిలకు పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, ప్రైవేటు రంగంలో ఎస్సి,ఎస్టీ, బీసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ బీసీ సంఘాల నాయకులూ గుజ్జ కృష్ణ ,నీల వెంకటేష్, అంజి, లింగయ్య యాదవ్,ఆశిష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులవేళ మృతదేహాలను గుర్తించేందుకు

# ఎన్డీఆర్ఎఫ్‌లోకి ప్రత్యేక జాగిలాలు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** విపత్తుల నిర్వహణలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) అందించే సేవల గురించి తెలిసిందే. వరదలు, భూకంపాలు, కొండ చెరియలు విరిగిపడినపుడు, ఘోర రైలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించే ఎన్‌డిఆర్‌ఫ్ సిబ్బంది ఇప్పటి వరకు బాధితులను రక్షించడానికి ప్రాధాన్యత ఇస్తుండగా ఇకముందు ఈ తరహా ఘటనల్లో మరణించిన వారి మృతదేహాలను వెలికి తీసేందుకు చొరవ తీసుకోనుంది. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన జాగిలాల బృందం త్వరలో రంగంలో దిగనుంది. ఈ జాగిలాల మొదటి బా ్యచ్ ఇప్పటికే శిక్షణ తీసుకుంటుండగా త్వరలో ఇది పూర్తికానుంది. జాగిలాలు విపత్తుల వేళ శిథిలాలలో మృతదేహాలను గుర్తించేందుకు వీలుగా శవా ల వాసను పోలివుండే ఒక రకమైన సెంట్ వాసనను విదేశాల నుంచి తెప్పించి వీటి చేత జాగిలాలకు శిక్షణ ఇస్తు న్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా బెల్జియం, మాలినోయిస్, లాబ్రాడార్ జాతులకు చెందిన జాగిలాలకు విపత్తుల సమయాల్లో మృత దేహాలను గుర్తించే శిక్షణ ఇస్తున్నారు.

తమిళనాడు, ఉత్తరప్రదేశ్ లోని ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్లలో అరడజనకు పైగా జాగిలాలకు శిక్షణ పూర్తి కావస్తుండగా త్వరలోనే తొలిబ్యాచ్ జాగిలాలు విధుల్లో చేరనున్నాయి. విపత్తుల సమయంలో ప్రాణాలను కాపాడడంపై ఎన్‌డిఆర్‌ఫ్ ఇంతకాలం ఎక్కువగా దృష్టి సారిస్తున్నా తమ వారి కోసం, ఒక వేళ చనిపోయి వుంటే మృత దేహాల కోసం బాధి త కుటుంబాలు పడుతున్న వేదనను గమనించి ఈ ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌డిఆర్‌ఫ్ అధికారులు చెబుతున్నారు. ఇంత కాలం విపత్తుల వేళ మృతదేహాల గుర్తింపు కష్టంగా వుండేదని, చాలా ఘటనలో మరణించిన వారి శవాలు దొరికేవి కావని, కొని ్న సార్లు కష్టంగా రోజుల తరువాత అవయవాలు లభించేవని ఎన్‌డిఆర్‌ఫ్ అధికారులు తెలిపారు. విపత్తుల వేళ ప్రాణాలతో బయటపడ్డ వారి కంటే చనిపోయిన వారిని గుర్తించడం చాలా కష్టంగా మారుతుండడం తెలిసిందే. కొన్ని ఘటనల్లో ప్రమాదం జరిగిన ప్రాంతా నికి చాలా దూరంలో మృ తదేహాలు లభిస్తుండగా ఇంకొన్ని చోట్ల మట్టిలో కూరుకుపోయిన స్థితిలో వుంటున్నాయి. ఈ తరహా ఘటనల్లో మృతదేహాలను గుర్తించాలంటే ఇప్పు దున్న జాగిలాలకు సాధ్యం కావడం లేదు. విదేశాల్లో మృతదేహాలను, మానవ అవయవాలను గుర్తించేందుకు వీలుగా జాగిలాలకు ప్రత్యేకంగా శిక్ష ణ ఇచ్చి వాటి సేవలను వాడుకుంటున్నారు. ఈ తరహా ఏర్పాట్లు దేశంలోనూ చేసేందుకు నిర్ణయించిన ఎన్డీఆర్ఎఫ్ ఇందుకోసం ప్రత్యేకంగా ఎంపిక చేసిన జాగిలాలకు శిక్షణ ఇస్తోంది. వచ్చే నెలలో వీటి శిక్షణ పూర్తవుతుందని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు తెలిపారు. అనంతరం వీటిని దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన బెటాలియన్లలో అందుబాటులో వుంచుతామని వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఈ జాగిలాలు ఏ మేరకు విజయ వంతమవుతాయనేది పరిశీలించి అనంతరం మరిన్ని జాగిలాలకు శిక్షణ ఇస్తామని అధికారులు వెల్లడించారు. ఇటీవల శ్రీశైలం ఎస్ఎల్‌బిసి సొరం గంలో కార్మికులు చిక్కుకుపోయిన సమయంలో వారి ఆచూకి కొనుగొనేందుకు రాష్ట్ర పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఎంత కష్టపడ్డారో తెలిసిందే. ఈ సమయంలోనే కేరళ పోలీసు విభాగానికి చెందిన రెండు జాగిలాలు రంగంలో దిగి మృతదేహాల గుర్తింపులో పోలీసులకు సహాయం అందించాయి. కేరళలోని వయనాడ్‌లో యేడాది క్రితం కొండ చరియలు విరిగిపడినపుడు మట్టిలో కూరుకు పోయిన మృతదేహాల గుర్తింపుకు, ఇతర సహా యక చర్యల్లో ఈ జాగిలా లనే ఉపయోగించారు. ఇప్పుడు ఎన్డీఆర్ఎఫ్ ఇదే తరహాలో శిక్షణ పొందిన జాగిలాలను రంగంలో దించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.



ఎన్‌డిఆర్ఎఫ్‌లో మృతదేహాలను గుర్తించేందుకు కొత్తగా శిక్షణ పొందుతున్న ప్రత్యేక జాగిలాలు

## గ్రాండ్‌గా శ్రీచైతన్య కావూరి హిల్స్ జోన్ ఫ్రెషర్స్‌డే వేడుక

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** నలభై ఏళ్లుగా విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రైజ్ ఆఫ్ అజీవర్స్ అండ్ రాక్‌స్టార్స్ 2కె25(ఆర్‌వోఏఆర్) పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను శ్రీచైతన్య కావూరి హిల్స్ జోన్ ఘనంగా నిర్వహించింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థినీ, విద్యార్థులలో ఉత్తేజాన్ని, నూతన ఆశయాలను నింపింది. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సుష్మ బొప్పన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... "ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. శ్రీచైతన్య అందిస్తున్న ప్రపంచస్థాయి విద్యా వేదికను మెరుగైన రిజల్ట్స్ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఐఐటి-జెఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులు సాధిస్తున్న అఖండ విజయాలు, నాసా, ఐఎస్‌డిసి వంటి అంత ర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలుస్తున్న విద్యార్థుల ప్రతిభాపాట వాలు గురించి ప్రశంసలు గుప్పించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొని విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ జీ, ప్రత్యేక అతిథిగా, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా సందడి చేశారు. సినీ నటుడు హైపర్ ఆది గెస్ట్‌గా హాజరై విద్యార్థులతో తమదైన శైలిలో నవ్వులు పంచుకున్నారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో భవిష్యత్ లక్ష్యాలపై మరింత స్పష్టత, ప్రేరణ అందించాలని నిర్వాహకులు వెల్లడించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విజయోత్సా హాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## స్విట్జర్లాండ్‌లో జరిగే బతుకమ్మ వేడుకలకు రండి

### మంత్రి జూపల్లిని ఆహ్వానించిన ఇండియన్ అసోసియేషన్

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** ఇండియన్ అసోసియేషన్, స్విటరాండ్ సెక్రెటరీ వేదాంతం కిరణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు డి.అవినాష్ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపలి కృష్ణారావును సెక్రెటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బెర్న్ నగరం స్విటరాండ్ నందు నిర్వహించే బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపలి వేదాంతం కిరణ్, ఎగిక్యూటివ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి వీలు చూసుకుని తప్పకుండా హాజరవుతానని వారికి హామీ ఇచ్చారు.

## సాహితీయోధుడు దాశరథి

### ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్

### ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర-దాశరథి' పురస్కారం ప్రదానం



ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర-దాశరథి' పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ బి.కృష్ణమోహన్, చిత్రంలో డాక్టర్ కె.వి.రమణాచారి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 20, ప్రభాతవార్త:** తెలుగుజాతికి సేవ చేసిన వారిని స్మరించుకుంటే భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ప్రముఖ కవి, విమర్శకులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డికి 'కిన్నెర -దాశరథి' పురస్కారం ప్రదానోత్సవ సభ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ కృష్ణమోహన్ పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. ఈదివిలో విరిసిన పారిజాత పరిమళాలు దాశరథి గీతాలు అని అన్నారు. పద్య, గేయ, కవితా రచనలు స్వైర విహారం చేస్తున్న రోజుల్లోనే దాశరథి 'తరతరాల బూజు నిజామ్ రాజు' కవితలు రాశారని, ఆయన ఒక సాహితీ సమరయోధుడు అని కీర్తించారు. అంత గొప్ప సాహితీ సమరయోధుడు అయినా కూడా సృజనాత్మకమైన వ్యక్తిగా పేరును సంపాదించారన్నారు. ముఖ్యంగా చలనచిత్ర రంగంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో గొప్పగొప్ప పాటలను రాశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ రూపానికి వామనుడైనా ఆయనలో ఉండే సంఘర్షణకు ఆత్మవిశ్వాసం, వాగ్దాటితో సారస్వతలోకంలో త్రివిక్రముడైనటువంటి గొప్ప వ్యక్తి దాశరథి అని అన్నారు. అన్ని ప్రక్రియలను స్పృశించిన దాశరథి ఆయా రంగాల్లో రాణించారన్నారు. తెలంగాణ ప్రాంతమంటే అపారమైన ప్రేమ కలిగి ఉండేవాడని, తెలంగాణ తల్లి కంగాతవల్లే, తెలంగాణ లేమ సౌందర్య సీమ, నా తెలంగాణ కోటి అందాల జాన, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ అంటూ కలువరించి, పలువరించి జైలు జీవితం అనుభవించినంత కాలం రాష్ట్రం, ప్రాంతం కోసం నిజామ్‌ను ఎదిరిస్తానని చెప్పిన వ్యక్తి దాశరథి అని అన్నారు. నిజామాబాద్‌లో ఇందూరు జైలులో ఉన్న సమయంలో 'ఓ నిజామ్ పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు ...నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ రాసిన వ్యాఖ్యలు నేటికి ప్రజల్లో మారుమ్రోగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయుడు టి.ఉడయవర్లు, ప్రముఖ రచయిత కె.ప్రభాకర్, దాశరథి కుమార్తె ఇందిరా గౌరీశంకర్, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'దాశరథి సినీ సంగీత విభావరి'లో గాయనీ గాయకులు బాలకామేశ్వర రావు, డాక్టర్ ఎ.నాగేశ్వరరావు, వి.ఎ.లక్ష్మి, సురేఖామూర్తి తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## గిరిజనుల స్వయంఉపాధికి

# రూ.2,370 కోట్లు

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గిరిజనులకు స్వయం ఉపాధి పథకాల నిమిత్తం ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,370 కోట్లను కేటాయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి వివిధ స్కీమ్స్ అమలు చేసేందుకు ట్రైకార్ (తెలంగాణ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్) బోర్డు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవన్ లో ఛైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన ట్రైకార్ బోర్డు మీటింగ్ జరిగింది.

ఈ యేడాది రాష్ట్రంలోని 1,40,243 మంది గిరిజనులకు రాజీవ్ యువ వికాసం ద్వారా లోన్లు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే గిరిజన రైతులకు సోలార్ పవర్, ఉచిత మోటార్ అందజేయనుంది. వివిధ స్వయం ఉపాధి పథకాల నిమిత్తం ట్రైబల్ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అంతేకాకుండా సొంతగా వ్యాపారం స్థాపించుకునేందుకు సీఎం ఎస్టీ ఎంట్రపెన్యూర్ షిప్, ఇన్నొవేషన్ స్కీమ్ కింద తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వాలని గిరిజన సహకార సంస్థ బోర్డు తీర్మానించింది.

## స్వచ్ఛ అచీవర్స్ పురస్కార సభ వాయిదా

**గుంటూరు తూర్పు, జులై 20 (ప్రభాతవార్త) :** వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నేడు నిర్వహించాల్సిన స్వచ్ఛ అచీవర్స్ పురస్కార సభ వాయిదా పడినట్లు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. యదావిధిగా జిఎంసి డయల్‌యువర్, పిజిఆర్ఎస్‌లు యధావిధిగా జరుగుతాయని కమీషనర్ తెలిపారు. ప్రజలు ఉదయం 9.30గంటల నుండి 10.30గంటల వరకు డయల్‌యువర్ కమీషనర్ 0863-2224202, అనంతరం మధ్యాహ్నం 1గంట వరకు పిజిఆర్స్ జరుగుతుందని తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుడా జిఎంసి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

**గుంటూరు తూర్పు, జులై 20 (ప్రభాతవార్త) :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన నగర ప్రజలకు ఇబ్బందులు లేకుడా జిఎంసి నుండి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. వర్షాలు, గాలుల వలన విద్యుత్ అంతరాయం, త్రాగునీటి సరఫరాకి ఇబ్బంది లేకుండా ఏఈలు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిస్తే బెయిల్ అవుట్ చేయడానికి మోటార్లను సిద్ధం చేసుకోవాలని, వర్షాలకు నీరు నిలిచే 3వంతెనలు, కంకరగుంట, ఆర్యాబిల వద్ద నీటిని తొలగించడానికి సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రైన్లపై ఉన్న కల్వర్టపై ఉన్న మెష్‌ల దగ్గర నిలిచే వ్యర్థాలను ఎప్పటికప్పుడు ప్రజారోగ్య కార్మికులు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు మరో రెండు రోజులు ఉంటాయన్న వాతావరణశాఖ సూచనల మేరకు సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ ఆదేశించారు.

## ఎల్‌విఆర్‌లో ఇంటర్నేషనల్ చెస్ డే వేడుకలు

**గుంటూరు విద్య,జూలై 20,ప్రభాతవార్త :** స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్‌లో అట్టహాసంగా ఇంటర్నేషనల్ చెస్ డేని నిర్వహించారు.సుమారు 100 మంది 15ఏళ్ళలోపు చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ హాజరయ్యారు.విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమం ఆర్గనైజర్స్ ,ఆర్బిటర్‌లుగా ఎన్.సురేష్,పి.విజయ్‌కుమార్,ఎస్‌కె అబ్దుల ్ నబీ,పి.కుమారస్వామి లు వ్యవహరించారు.

## రుమటాలజీ సమస్యలకు అత్యాధునిక వైద్యం

గుంటూరు కల్చరల్,జూలై 20,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో కీళ్ళవాతం సంబంధిత సమస యలు జరిగిన ఆరోగ్యసభలో రుమటాలజిస్ట్ డాక్టర్ అలేఖ్య ఆముదాలపల్లి పాల్గొని ప్రసంగించారు.మనిషి ఎముకలు,కీళ్ళకు వచ్చే సమస్యల గురించి వివరిస్తూ కాల్షియం శాతం ఎముకల్లో తగు మోతాదులో లేని కారణంగా ఆస్టియో ఫోరోసిస్ అనే వ్యాధికి గురి అవుతారని దీంతో ఎముకలు విరిగే ప్రమాదం ఉందన్నారు.మన ఆహారంలో కాల్షియం మనశరీరానికి ప్రయోజనకారిగా అవ్వాలంటే డి విటమిన్ అవసరం,కావున ప్రతి ఒక్కరూ రోజు ఉదయం కనీసం 60నిమిషాలు శరీరానికి సూర్యరశ్మి తగిలే విధంగా వ్యాయామం చేయడం లేదా వాకింగ్‌చేయడం మంచిదన్నారు.ఫ్రొజెన్ షోల్డర్ గురించి వివరిస్తూ మన భుజం జాయింట్ వద్ద కండరాలు పట్టుకొని పోయినప్పుడు ఈ సమస్య ఉత్పన్నమవుతుంది,ఈ లక్షణం కనబడిన సందర్భాల్లో అల్ట్రాసౌండ్ పరీక్ష చేయడం ద్వారా సమస్యలు తెలుసుకొని ఫిజియోథెరఫి విధానంలో చికిత్స ఇవ్వవచ్చన్నారు.

## అభివృద్ధి పేరుతో పంట పొలాలను లాక్కోవద్దు

### -మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

**గుంటూరు తూర్పు, జులై 20 (ప్రభాతవార్త) :** రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాలను అభివృద్ధి పేరుతో లాక్కుంటూ పచ్చని పంట పొలాలను ధ్వంసం చేయాలనే నిర్ణయాన్ని పున:పరిశీలన చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు విజ్ఞప్తి చేశారు. జన చైతన్య వేదిక హాలులో ఆదివారం కరేడు భూముల నేపథ్యంలో అభివృద్ధి పేరుతో భూదోపిడి అనే అంశంపై జరిగిన చర్చా గోష్ఠికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ 5500ఎకరాలు విస్తీర్ణంలో ఉన ్న శ్రీసిటీలో 300లకు పైగా 30దేశాలు కంపెనీలు కొనసాగుతుంటే నేడు 8500ఎకరాల పచ్చని పంట పొలాలను ఇండోసోల్ అనే ఒక్క కంపెనీకి దారాదత్తం చేయ్యాలనే కుటిల ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. అమరావతి రెండో దశలో 44వేల ఎకరాలు తీసుకుని అందులో 1500ఎకరాలతో రైల్వే స్టేషన్, 2500ఎకరాలతో స్పోర్ట్స్ సిటీలతోపాటు 5000ఎకరాలతో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని భావించడం అవివేకమన్నారు. 140మీటర్ల వెడల్పుతో 189కిలో మీటర్ల పొడవైన 8లైన్ల అవుటర్ రింగ్‌రోడ్ ప్రపంచంలో ఏ శ నగరాలలో లేని విధంగా నిర్మించాలనుకోవడం, ఇందు కోసం 8500ఎకరాల భూమిని సేకరించడం దుర్మార్గమన్నారు. గతంలో షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌ను జగన్‌మోహన్‌రెడ్డి బినామీ కంపెనీగా పేర్కొన్న తెలుగుదేశం అగ్రనేతలు నేడు అదే కంపెనీకి బాసటగా నిలవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కోనసీమ, కేరళ పచ్చదనాన్ని ప్రతిభింబిస్తూ వైవిద్యం గల పంటలతో, వైవిద్యమైన జీవన విధానం నెలకొని ఉన్న కరేడు పరిసర ప్రాంతాలలోని పచ్చని పంట పొలాలను భూ సేకరణ పేరుతో ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టడం ఘోరమైన తప్పిదమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 42వేల కోట్లు కేటాయిస్తే ఇండోసోల్ కంపెనీకి 46429కోట్లు విలువైన ప్రజాధనాన్ని ప్రోత్సహకాలు, సబ్సిడీల రూపంలో ఇవ్వాలని సంకల్పించడం ప్రజా వ్యతిరేక చర్యగా పేర్కొన్నారు. తిరుపతి నగర విస్తీర్ణం 6700ఎకరాలు, విజయవాడ నగరం విస్తీర్ణం 15వేల ఎకరాలు ఉండగా ఒక్క ఇండోసోల్ కంపెనీకి దాదాపు పదివేల ఎకరాలు కేటాయించాలనుకోవడం బావ్యం కాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2013భూ సేకరణ చట్టానికి తూట్లు పొడిచి బలవంతంగా రైతుల నుండి పంట భూములను సేకరించడం భవిష్యత్‌లో ఆహార భద్రతకు విఘాతాన్ని కలిగిస్తుందన్నారు. ఆశ్రిత పెట్టుబడి దారీ విధానంతో గత మూడు దశాబ్దాలుగా లక్షలాది ఎకరాలు పెట్టుబడి దారులకు, వ్యాపార వేత్తలకు ధారాదత్తం చేశారన్నారు. వీటిలో 75శాతం భూమిలో ఎలాంటి సంపద సృష్టించకుండా, ఉద్యోగ, అవకాశాలు కల్పించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి దారి తీసిందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 500కోట్ల విలువైన 5ఎకరాల విస్తీర్ణంలో విజయవాడ నగర నడిబొడ్డున ఉన్న ఏపీఎస్ ఆర్టీసి స్థలాన్ని లులుమాల్‌కు కట్టబెట్టాలని నిర్ణయించడం సహేతుకం కాదన్నారు. సీనియర్ న్యాయవాది ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ వేదికలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాల అవినీతి ధరణులను వివరించడానికి కృషి జరగాలన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ద్వారా డ్రైవర్, కండక్టర్ నియామకాలను ఆపేయాలి

### ఆర్‌టిసిలో యూనియన్లకు అనుమతించాలి..

### విలీన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### ప్రభుత్వానికి ఎస్‌డబ్ల్యుయు జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి)లో ఔట్ సోర్సింగ్ విధానంలో చేపట్టనున్న డ్రైవర్, కండక్టర్ పోస్టుల నియామకాలను వెంటనే ఆపేయాలని టిజిఎస్‌ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుయు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతించాలని.. అలాగే ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. 2021వేతన సవరణ, విద్యుత్ బస్సుల పథకంలో సవరణ, డ్రైవర్, కండక్టర్ల తో పాటు ఇతరత్ర పోస్టులను ఔట్ సోర్సింగ్ ద్వార చేస్తున్న నియామాకాలను ఆపివేసి అన్ని కేటగిరీలలో రెగ్యులర్ నియామాలు చేపట్టాలన్నారు. అలాగే సిబ్బందిపై పనిభారాలు తగ్గించేలా చర్యలు తీసుకుంటూ.. వేదింపులు ఆపాలని యాజమాన్యాన్ని కోరారు. కాంగ్రేస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనీఫేస్టోలో పెట్టిన సమస్యలను.. ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్న పరిష్కరించక పోవడాన్ని తప్పు పట్టారు. సంవత్సరం నుండి 3038 పోస్టులకు శాంక్షన్ ఇచ్చినామని రిక్రూట్ చేస్తున్నామని పదే పదే చెప్పుకుంటు ఆ నియామాకాలు చేపట్టకుండ ఆర్‌టిసి చరిత్రలో లేనివిధంగా ప్రయివేటు ఏజెన్సిల ద్వార ఔట్ సోర్సింగ్ పద్దతిలో డ్రైవర్ల, కండక్టర్ల నియామాకాలు చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మహాలక్ష్మి పథకం వలన పెరిగిన రద్దీకి అనుగునంగా బస్సులు పెంచకుండా.. రిటైర్ అయిన వారి స్థానంలో నియామాకాలు చేపట్టకుండా.. ఉన్న కార్మికుల పైన విపరీతమైన పనిభారాలు పెంచుతూ కార్మికులను వేధిస్తున్న విషయాలపై.. వాటితోపాటు కార్మికుల సమస్యలపైన పలుమార్లు ప్రభుత్వానికి, ఆర్‌టిసి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ.. అలాగే బస్సు భవన్ ముట్టడించినా కాంగ్రేస్ ప్రజా పాలనలో కార్మిక సంఘాలతో మాట్లాడక పోవడాన్ని టిజిఎస్ ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయుసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగ మాస్టర్ ఫే స్కేల్ ఇవ్వాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో గత ప్రభుత్వం యూనియన్లను అనుమతించకుండా వెల్ ఫేర్ కమిటీలను ప్రోత్సయించిదని.. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 20 నెలలైనా రుపాయి ఖర్చులేని వెల్‌ఫేర్ కమిటీలను రద్దుచేసి ట్రేడ్ యూనియన్లను అనుమతించక పోవడం వలన గత బిఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాల నలో పనిభారాలు పెంచడం, కార్మికులపై వేధింపులు పెరిగాయన్నారు. ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతించాలన్నారు. ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి విధి విధానాలను రూపొందించడానికి కమిటీ వేయాలని...ఆ కమిటీలో యూనియన్లకు ప్రాతినిద్యం కల్పించాలని.. త్వరిత గతిన రిపోర్ట్ ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని.. అలాగే అపా యింటెడ్ డేను ప్రకటించాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. 2019 సమ్మె కాలంలో అక్రమంగా పెట్టిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలన్నారు. ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ నియామాకాలు చేపట్టి కార్మికుల పైన పనిభారాలు తగ్గించాలని రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

21-7pg10.qxd:21-7pg10.qxd 01/01/01 7:19 AM Page 1



# బాక్సింగ్‌లో నిశాంత్ క్లీన్ పంచ్‌లు

## మూడో ప్రొఫెషనల్ బౌట్ గెలుపు

**న్యూఢిల్లీ:** బాక్సింగ్‌లో టెక్నికల్ నాకౌట్ ద్వారా భారత్ బాక్సర్ నిశాంత్ దేవ్ మూడో ప్రొఫెషనల్ బౌట్‌ను గెలుచుకున్నాడు. టెక్సాస్‌లో అమెరికాకు చెందిన లాక్వాన్ ఎవాన్స్‌తో జరిగిన తన కెరీర్‌లోని మూడవ బౌట్‌లో విజయాన్ని నమోదు చేయడం ద్వారా నిశాంత్ తన ప్రొఫెషనల్ బాక్సింగ్ కెరీర్‌కు విజయ ప్రారంభాన్ని విస్తరించాడు. జెస్సీ రోడ్రిగ్జ్ ఫుమెలెలా కాఫు మధ్య జరిగిన పోరు నేపథ్యంలో, నిషాంత్ ప్రారంభం నుండే ఎవాన్స్‌పై ఆధిపత్యం చెలాయించాడు. 24 ఏళ్ల ఈ భారత ఆటగాడు



బలంగా పంచ్‌లు ప్రారంభించాడు, ఇవాన్స్ పంచ్‌లను సులభంగా తప్పించుకుంటూనే, కొన్ని క్లీన్ షాట్‌లు కూడా కొట్టాడు. అతను తరచుగా తన ప్రత్యర్థిని రింగ్ యొక్క ఒక మూలకు నెట్టి క్లీన్ పంచ్‌లు వేయడంలో విజయం సాధించాడు. ఆరవ మరియు చివరి రౌండ్ ప్రారంభమైన ఒకటిన్నర నిమిషాలకు, నిషాంత్ నుండి వచ్చిన అప్పర్ కట్ అప్పటికే అలసిపోయిన ఎవాన్స్‌ను ఆఫ్‌గార్డ్‌కు తాకింది. నిషాంత్ తన భయంకరమైన దెబ్బలతో కనికరం చూపకపోవడంతో అతను మూలలో పడిపోయాడు. బౌట్ ముగియడానికి ఇంకా 1 నిమిషం 2 సెకన్లు మిగిలి ఉండగా, రిఫరీ జోక్యం చేసుకుని నిషాంత్‌ను గిరీవీ ద్వారా విజేతగా ప్రకటించాల్సి వచ్చింది. బాక్సర్ ఏదైనా గాయం కారణంగా సురక్షితంగా పోరాటాన్ని కొనసాగించలేనప్పుడు లేదా ప్రత్యర్థుల నుండి తమను తాము సురక్షితంగా రక్షించుకోలేనప్పుడు రిఫరీ బాక్సింగ్‌లో గిరీవీ లేదా టెక్నికల్ నాకౌట్ అని పిలుస్తారు. కాగా ఈ ఏడాది జనవరిలో ప్రొఫెషనల్‌గా అరంగేట్రం చేసిన అతను తొలి రౌండ్‌లోనే తన ప్రత్యర్థి ఆల్టన్ విగ్గిన్స్‌ను ఓడించాడు. ఆ తర్వాత గత నెలలో జరిగిన తన రెండో బౌట్‌లో జోసు సిల్వాపై ఏకగ్రీవ నిర్ణయాత్మక విజయాన్ని నమోదు చేశాడు.




ఆట

# భారత్ మహిళా రెజ్లర్ల టీమ్‌కు టైటిల్

## 6 పతకాలతో అగ్రస్థానం

**న్యూఢిల్లీ:** హంగేరీ ర్యాంకింగ్ సిరీస్‌లో భారత మహిళా రెజ్లర్ల జట్టు టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. బుడాపెస్ట్‌లోని పొలియాక్ ఇమ్రే వర్గా జానోస్ మెమోరియల్-2025లో భారత మహిళల రెజ్లింగ్ బృందం జట్టు టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా విజయవంతమైన ప్రచారాన్ని ముగించింది, 130 పాయింట్లు మరియు, మొత్తం ఆరు పతకాలు, రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది. మహిళల పోటీ చివరి రోజున, ప్రియా మాలిక్ 76 కిలోల విభాగంలో బంగారు పతక పోరులో బ్రెజిల్‌కు చెందిన థమిరెస్ మార్టిన్స్ చేతిలో 3-4 తేడాతో ఓడిపోయి రజతం సాధించింది. ఈ ఫలితం జట్టు ర్యాంకుల్లో భారతదేశం బలమైన స్థానాన్ని సంపాదించడాన్ని నిర్ధారించింది.

అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో ఆసియా ఛాంపియన్ మనీషా భన్వాలా 62 కిలోల విభాగంలో కాంస్యం సాధించింది. ఆమె కాంస్య పతక పోరులో బెలారస్‌కు చెందిన క్రిస్టినా సజికినాను ఓడించి అంతర్జాతీయ పోడియంకు తిరిగి వచ్చింది. భారత మహిళల ప్రచారానికి ఒలింపియన్ యాంటిమ్ పంఘల్ నాయకత్వం వహించారు, ఆమె 53 కిలోల విభాగంలో రష్యాకు చెందిన నటాలియా మలిషేవాపై 7-4 తేడాతో స్వర్ణం సాధించింది.

గత నెలలో మంగోలియాలో జరిగిన ఉలాన్‌బాతర్ ఓపెన్‌లో టైటిల్ గెలుచుకున్న తర్వాత, యాంటిమ్ వరుసగా రెండవ ర్యాంకింగ్ సిరీస్ స్వర్ణం సాధించింది. 72 కిలోల విభాగంలో హర్షిత నాలుగుసార్లు ఆసియా ఛాంపియన్ కజకిస్తాన్‌కు చెందిన జామిలా బక్‌బెర్గెనోవాపై 100 తేడాతో ఆధిపత్య విజయం సాధించి భారత్‌కు రెండో బంగారు పతకాన్ని అందించింది.

# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు

## భారత్‌కు ఫైనల్ టీం తలనొప్పి.. ప్లేయర్ల మార్పుపై సుదీర్ఘ కసరత్తు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టు భారత్‌కు తుది జట్టు కూర్పు పెద్ద తలనొప్పిగా మారింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 1-2 తేడాతో వెనుకబడి ఉంది. ఈ నెల 23 నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని భారత్ భావిస్తోంది. అయితే ఇప్పుడు టీమ్‌ఇండియాకు తుది జట్టు కూర్పు ఓ సమస్యగా మారింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడడని కొందరు, అయితే కీలక మ్యాచ్ కావడంతో బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని మరికొందరు భారత్ క్రికెట్ బోర్డులో భిన్నాభిప్రాయాలున్నాయి. అదే సమయంలో పిచ్ స్పిన్నర్లకు సహకరించే అవకాశం ఉంది. దీంతో స్పెషలిస్టు స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను భారత్ తుది జట్టులోకి తీసుకుంటుందా? లేదంటే వాషింగ్టన్ సుందర్, జడేజాతోనే ఆడుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ పర్యటనకు ఏకైక స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ వచ్చాడు. అయితే భారత్ ఇప్పటి వరకు మూడు టెస్టులు ఆడినప్పటికి అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఆల్‌రౌండ్ కోటాలో రవీంద్ర జడేజాతో పాటు, వాషింగ్టన్ సుందర్ స్పిన్నర్‌గా ఉన్నాడు. లార్డ్స్ టెస్టులో వాషింగ్టన్ తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఇక విదేశాల్లో జడేజాను జట్టు నుంచి తప్పించడం అన్న ఆలోచనలే ఉండదు. ప్రస్తుత జట్టులో అత్యంత సీనియర్ ఆటగాడు కావడంతో పాటు లార్డ్స్‌లో జట్టును గెలిపించేందుకు జడ్డూ చేసిన పోరాటం అసమానం. కుల్దీప్‌కు జట్టులో చోటు ఇస్తే అతడి బౌలింగ్‌లో ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఇబ్బంది పడే అవకాశం ఉందని, అతడు వేసే బంతులు ఏది ఎలా టర్న్ అవుతుందో ఇంగ్లీష్ బ్యాటర్లు అంచనా వేయడం కష్టమని బోర్డు భావిస్తోంది. మాంచెస్టర్ పిచ్ మూడో రోజు నుంచి ఫ్లాట్‌గా



మారి స్పిన్నర్లకు అనుకూలం అనే అంచనాలు ఉన్నాయి. దీంతో కుల్దీప్ కీలక పాత్ర పోషించే ఛాన్స్ ఉంది. కుల్దీప్‌కు జట్టులో చోటు ఇస్తే సుందర్ పక్కన పెట్టాలా? లేదంటే బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దింపాలా అనేదానిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఇక ఎనిమిదేళ్ల తరువాత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. మూడు టెస్టుల్లో ఆరు ఇన్నింగ్స్‌లు ఆడి 131 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌లో అతడి అత్యధిక స్కోరు 40 పరుగులు. దీంతో అతడిని తప్పించి సాయి సుదర్శన్‌ను తీసుకుంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.



# లాంగ్ జంపర్ మురళీకి స్వర్ణం

**న్యూఢిల్లీ:** మీటింగ్ మైయా సిడాడ్ డో డెస్పోర్టోలో పురుషుల లాంగ్ జంప్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా భారత లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ అంతర్జాతీయ వేదికపై బలమైన పునరాగమనం చేశాడు. పోర్చుగల్‌లో చలి మరియు గాలులతో కూడిన పరిస్థితుల్లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి పోటీలో అతను 7.75 మీటర్ల అత్యుత్తమ జంప్‌ను నమోదు చేశాడు. 26 ఏళ్ల ఈ ఆటగాడు 7.63 మీటర్లతో ఆరంభించి రెండవ రౌండ్‌లో తన అత్యుత్తమ జంప్‌ను నమోదు చేశాడు. అతను 7.69 మీటర్లు, ఒక ఫౌల్ అటెంప్ట్, 6.12 మీటర్లు మరియు 7.58 మీటర్లు జంప్ చేసి టోర్నమెంట్‌ను అగ్రస్థానంలో ముగించాడు. పోలాండ్‌కు చెందిన పియోటర్ టార్కోవ్స్కీ మరియు ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిత్రెవ్స్కీ వరుసగా రెండు మరియు మూడవ స్థానాల్లో నిలిచారు. 2023లో ఆలస్యమైన హాంగ్‌జౌ ఆసియా క్రీడల తర్వాత శ్రీశంకర్ ఆడుతున్న తొలి అంతర్జాతీయ పోటీ పోర్చుగల్ మీట్. గత వారం, పూణేలో జరిగిన ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో శ్రీశంకర్ 8.05 మీటర్ల దూరం దూకి పోటీ లాంగ్ జంప్‌లోకి తిరిగి వచ్చాడు. గత ఏడాది ఏప్రిల్‌లో శిక్షణా సమయంలో శ్రీశంకర్ మోకాలిలోని పటెల్లార్ స్నాయువు పూర్తిగా చీలిపోయింది. దీని వల్ల అతను చాలా కాలం పాటు ఆటకు దూరంగా ఉన్నాడు. గాయం కారణంగా అతను 2024 పారిస్ ఒలింపిక్స్‌కు కూడా దూరమయ్యాడు. ఈ ఏడాది చివర్లో టోక్యోలో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లతో, +6శ్రీశంకర్ రాబోయే మీట్‌లకు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతని వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన 8.41 మీటర్లు ఇప్పటికీ భారత అథ్లెటిక్స్ చరిత్రలో అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది.

# ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్..

## క్వార్టర్ ఫైనల్స్‌కు భారత్

**న్యూఢిల్లీ:** గ్రూప్ డిలో వరుసగా రెండు విజయాలు సాధించిన తర్వాత, భారత్ హాంకాంగ్ చైనాతో అగ్రస్థానంలో తలపడింది. ఇండోనేషియాలో జరిగిన గ్రూప్ డి పోరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌పై 110-83 తేడాతో ఆధిపత్య విజయం సాధించిన తర్వాత భారత్ బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించింది. శ్రీలంకపై భారత్ తన తొలి రోజు అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత రెండో రోజు ఈ విజయం సాధించింది, అక్కడ వారు 110-69 తేడాతో తమ ప్రచారాన్ని అద్భుతంగా ప్రారంభించారు. ఆ మ్యాచ్‌లో, విష్ణు కోడె మరియు రేషిక యుల మిక్స్‌డ్ డబుల్స్ కలయిక 11-5 విజయంతో భారతదేశం యొక్క ప్రస్థానం ప్రారంభించింది, ఆ తర్వాత గాయత్రి, మాన్సా రావత్ జూనియర్ ప్రపంచ నంబర్ 1 తన్వి శర్మల ప్రభావవంతమైన ప్రదర్శనలు లభించాయి. ఆ ఓపెనర్‌లో ఒక్క భారత ఆటగాడు కూడా ఓడిపోలేదు. హాంకాంగ్ చైనా కూడా రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేయడంతో, రెండు జట్లు ఇప్పుడు నాకౌట్ దశకు చేరుకున్నాయని నిర్ధారించాయి. గ్రూప్ డి విజేతలను నిర్ణయించడానికి రెండు జట్లు నేడు పోటీపడతాయి. ఈ టోర్నమెంట్ రిలే స్కోరింగ్ ఫార్మాట్ కింద జరుగుతోంది, ఇక్కడ జట్లు 10 మ్యాచ్‌లలో 110 పాయింట్లకు పోటీపడతాయి. బాలికల సింగిల్స్ క్రీడాకారిణి రుజుల రాము 11-5 తేడాతో మైషా ఖాన్‌ను ఓడించడంతో భారతదేశం అద్భుతమైన ఆరంభాన్ని పొందింది, ఆ తర్వాత మిక్స్‌డ్ డబుల్స్‌లో సి లాల్రామ్‌సంగా మరియు తారిణి సూరి జోడీ ఆధిక్యాన్ని 22-11కి పెంచింది. కొన్ని మ్యాచ్‌ల్లో యుఎఇ నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదురైనప్పటికీ, పోటీ అంతటా భారతదేశం ఆధిక్యాన్ని కొనసాగించింది. ఆట సగం ముగిసే సమయానికి, స్కోరు బోర్డు 55-41తో భారతదేశం వైపు ఉంది. యుఎస్ ఓపెన్ ఫైనలిస్ట్ తన్వి శర్మ ఆ తర్వాత మధుమిత సుందరపాండ్యన్‌పై క్లినికల్ ప్రదర్శన ఇచ్చి ఆధిక్యాన్ని 66-46కి పెంచింది. లాల్రామ్‌సంగా తిరిగి కోర్టుకు చేరుకున్నాడు, ఈసారి రెండవ మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లో రేషికా యుతో జతకట్టాడు, అక్కడ వారు ఆదిత్య కిరణ్ మరియు మైషా ఖాన్‌లను 11-5 తేడాతో ఓడించి భారత్‌ను 77-51కి మరింత ముందుకు తీసుకెళ్లారు.

# కిలో వెండి రూ.1.15 లక్షలు!

**ముంబై, జూలై 20:** ఆర్నమెంట్ సెక్టార్‌లో పుత్తడికుండే ప్రయారిటీ ఎవర్‌గ్రీన్. కానీ.. ఇవాళారేపూ పసిడిమాతల్లి మధ్యతరగతికి దొరక్కుండా కొండెక్కి కూర్చుంది. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర బంగారం ధర 99 వేల 340 రూపాయలు. కొనబోతే కొరివిని తలపిస్తోంది. పర్వదినానికో కొనుక్కోవాలంటే వెండివైపే ఆశగా చూస్తున్నాడు సగటు కస్టమర్. కానీ.. ఆ వెండి కూడా అంత ఈజీగా దొరకనంటోంది. ఇప్పటికిప్పుడు వెండి కిలో అక్షరాలా లక్షా 15 వేల 136 రూపా



యలు. దేశీయ సానుకూల పరిస్థితుల కారణంగా లక్షా 14 వేల దగ్గర క్లోజైన వెండి.. తర్వాతి రోజు లక్షా పాతిక వేలను టచ్ చెయ్యడంతో బంగారమే బిత్తరచూపులు చూసింది. మళ్లీ దిగొచ్చి లక్షా పదహారు వేల దగ్గర నిలబడింది రజత మాయ. కానీ.. పెరుగుతున్న డిమాండ్‌తో పాటే ధరల్లో కూడా వెండి దూసుకుపోవడం ఖాయం. ఇదే దూకుడు కంటిన్యూ ఐతే, కిలో వెండి ధర లక్షా 40 వేల టచ్ చేసినా ఆశ్చర్యం లేదని, 2026 నాటికి కిలో వెండి రెండు లక్షలకు చేరుతుందని అంచనా కడుతోంది బులియన్ మార్కెట్. వెండి ధరలు ఈ స్థాయిలో పెరగడం చరిత్రలో ఇదే మొదటిసారి. గత ఏడాదితో పోల్చి చూస్తే వెండి ధర దాదాపు 30 నుంచి 40 శాతం పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి బంగారానికి దీటుగా వెండి ధరలు కూడా పైపైకే చూస్తున్నాయి. వెండికి ఆభరణాల మార్కెట్‌తో పాటు పారిశ్రామిక ఉత్పత్తిలో కూడా డిమాండెక్కువ. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానల్స్, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ లోనూ వెండిని వాడతారు. ఒక్క గ్రీన్ కార్ తయారవ్వాలంటే కనీసం 80 గ్రాములు వెండి కావాలి. మామూలు కారుకు 40 గ్రాముల సిల్వర్ అవసరం. పైగా వెండి ప్రొడక్షన్ తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణం. మొదట్లో వెండి మీద ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఎగబడ్డారు. సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్గంలో డిజిటల్ పెట్టుబడులు కూడా వెల్లువెత్తాయి. వెండిని పెట్టుబడి మార్గంగా భావించని కొందరైతే ప్లాన్‌బీ వైపు చూస్తున్నారు. లాంగ్‌రన్‌లో లాభాలొస్తాయన్న గ్యారంటీ లేకపోవడంతో వెండివైపు చూడ్డం లేదు. అటు డొమెస్టిక్ యూజర్లు ఇంట్లో ఉండే పాత వెండిని బైటికి తీస్తున్నారు. వెండి చెంబులు, గిన్నెలు, కంచాలు, పూజా సామాగ్రి.. దేన్నీ ఉపేక్షించడం లేదు. 80 శాతం ధర వచ్చినా చాలంటూ తెగనమ్ముకోడానికి సిద్ధమౌతున్నారుకన్జ్యూమర్లు. మరీముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి పాత వెండి అమ్మకం చక్కటి ఆప్షన్ అవుతోంది. గుర్తింపు పొందిన జువెలరీ షాపుల్లో అమ్మడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

# పసిడి 6 నెలల్లో 26% జంప్

**ముంబై, జూలై 20:** ఈ యేడాది మొదటి అర్ధభాగంలో బంగారంపై పెట్టు బడి పెట్టిన వారు హ్యాపీగా ఉండి ఉంటారు. ఎందుకంటే ఈ ఆరు నెలల్లో బంగారం ధర 26శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ గత సంవత్సరంలో 40 కొత్త రికార్డులను బద్దలు కొట్టిన తర్వాత మొదటి ఆరు నెలల్లో 26 కొత్త ఆల్-టైమ్ గరిష్టాలను నమోదు చేసింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం, బలహీన మైన యుఎస్ డాలర్ల, రేంజ్‌బౌండ్ రేట్లు, అత్యంత అనిశ్చిత భౌగోళిక -ఆర్థిక వాతావరణం కలయిక బల మైన పెట్టుబడి డిమాండ్‌కు దారి తీసింది.'ఆర్థికవేత్తలు, మార్కెట్ భాగ స్వాములు తమ స్థూల అంచనాలలో సరైనవారైతే, బంగారం ధర ఇంకొంచెం పెరుగుతుందని మా విశ్లేషణ సూచి స్తుంది. రెండవ అర్ధభాగంలో అద నంగా 0-5శాతం పెరుగుతుంది' అని డబ్ల్యూజిసి ఒక నివేదికలో తెలి పింది. ఆర్థిక పరిస్థితులు క్షీణించి, ద్రవ్యో ల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక ఆర్థిక ఉద్రికత్తలు తీవ్ర తరం అయితే బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుత ధరకు 10-15 శాతం పెరుగుతుంది. మరోవైపు విస్తృతమైన, స్థిరమైన సంఘర్షణ పరిష్కారం-ప్రస్తుత వాతావరణం లో అసంభవంగా కనిపించేది-బంగారం ఈ సంవత్సరం లాభాలలో 12-17 శాతం తిరిగి ఇస్తుంది అని నివేదిక తెలిపింది. నిపుణులు పోర్ట్ ఫోలియోలో వెండితోపాటు బంగారంపై కొద్ది భాగాన్ని మాత్రమే కేటాయించాలని సిఫార్సు చేస్తున్నారు. లిస్టెడ్ ఎస్‌జిబి లు, 2015 నుంచి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 67 సావరిన్ గోల్డ్ బాండ్స్ ట్రాన్చెస్‌లను ప్రారంభిం చింది. 14.7కోట్ల యూనిట్లను జారీచేసింది. అవి బిఎస్‌ఇ, ఎన్ఎస్ఇలగడు విభాగంలో లిస్ట్‌అయ్యాయి. రిటైల్ పెట్టుబడిదారులు



వాటిని డీమ్యాట్ ఖాతాల ద్వారా కొను గోలు చేయవచ్చు. విక్రయించవచ్చు. సావరిన్ గోల్డ్ బాండ్లు అనువైనవి కానీ కొత్త బాండ్లు జారీ కావడం లేదు. ఎస్‌జిబిలు అనేవి ఎనిమిది సంవ త్సరాల సాధనాలు, ఇవి ఐదు సంవత్సరాల లాక్-ఇక్ కాలం కలిగి ఉంటాయి. అవి స్టాక్ ఎక్చేంజీలలో జాబితా చేయబడినప్ప టికీ, చాలా వరకు తక్కువగా వర్తకం చేయ బడతాయి. అయితే ఆర్‌బిఐ ఐదవ, ఆరవ, ఏడవ సంవత్సరాల ముగింపులో బైబ్యాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.

# వాణిజ్యం

# సేవింగ్స్ అకౌంట్‌కి ఎఫ్‌డి లింక్ చేస్తే అధిక వడ్డీ..

**న్యూఢిల్లీ, జూన్ 20:** కొన్ని బ్యాంకులు అందుబాటులోకి తెచ్చిన ఆ ఫీచర్ వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. మన సేవింగ్ అకౌంట్‌లోని మిగులు డబ్బును అలా వదిలేయటం వల్ల ఎలాంటి వడ్డీ రాదు. అలాగని ఎఫ్‌డి చేద్దామా అంటే, ఎప్పుడు ఏ అవసరం పడుతుందో తెలీదు. తీరా ఎఫ్‌డి చేశాక, ఏదైనా ఎమర్జెన్సీ వస్తే.. ఎఫ్‌డి రద్దు చేయాలి. దీనివల్ల వడ్డీ నష్టపోతున్నామనే బాధ తప్పదు. అందుకే.. సేవింగ్ అకౌంట్‌ను ఎఫ్‌డితో అనుసంధానం చేస్తూ.. ఆర్బీఐ.. స్వీప్ ఇన్ ఎఫ్‌డి అనే ఆప్షన్‌ను అందిస్తోంది. దీనివల్ల సాధారణ పొదుపు ఖాతాతో పోలిస్తే మీకు మెరుగైన వడ్డీ రావటమే గాక.. అత్యవసర అవసరాలకు అవసరమైన డబ్బును సేవింగ్ అకౌంట్ లోకి మళ్లించుకుని వాడుకోవచ్చు. సేవింగ్స్ ఖాతా ఉన్న బ్యాంకు బ్రాంచ్ లోనే స్వీప్‌ఇన్ ఎఫ్‌డిని చేసుకోవచ్చు. స్వీప్‌ఇన్ ఎఫ్‌డి కాలపరిమితి ఒక సంవత్సరం నుండి 5 ఆర్థిక సంవత్సరాల వరకు ఉంటుంది. సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ మీద వచ్చే దాని కంటే ఎక్కువ వడ్డీ రేటు వస్తుంది. మీ డిపాజిట్లు గడువు ముగిసినప్పుడు, బ్యాంక్ ఆటోమెటిక్‌గా అసలు మొత్తాన్ని, పెరిగిన వడ్డీని మీకు అందిస్తుంది. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, మీరు ఈ ఎఫ్‌డి నుంచి డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు, తర్వాత దాన్ని తిరిగి ఫిల్ చేయవచ్చు. నిర్ణీత గడువులోగా ఆ డబ్బును తిరిగి డిపాజిట్ చేయాలి. దీనివల్ల మీకు ఎలాంటి ఫైన్ పడదు. ఉదాహరణకి మీరు మీ సేవింగ్ అకౌంట్‌లో ఇప్పుడు ఒక లక్షరూపాయలున్నాయి. అయితే, మీ నెల వారీ ఖర్చుకు రూ.50 వేలుంటే చాలు అనుకుంటే.. ఆ మిగిలిన 50 వేలు స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలో మార్చుకోవచ్చు. ఇప్పుడు.. సేవింగ్ ఖాతాలోని 50 వేల మీద



మీకు 2.5 శాతం నుంచి 2.75 శాతం వడ్డీ, స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలోని 50 వేల మీద 5.5 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ లభిస్తుంది. ఒకవేళ.. మీరు ఏదైనా అవసరమై.. సేవింగ్ ఖాతాలోని 50 వేలలో ఓ 30 వేలు తీసి వాడుకున్నారని అనుకుందాం. అప్పుడు.. ఆటోమేటిక్‌గా మీ స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలో నుంచి రూ. 20 వేలు సేవింగ్‌లోకి మారతాయి. దీనివల్ల మీ కుటుంబ అవసరాలకి తగిన మినిమం ఎమోంట్ సేవింగ్స్‌లో రెడీ గా ఉంటుంది. ఒకవేళ.. ఏదైనా ఆదాయం వచ్చి.. మీరు బ్యాంకులో మరో 50 వేలు డిపాజిట్ చేస్తే.. వెంటనే ఆటోమేటిక్‌గా మీ సేవింగ్స్ నుంచి రూ. 50వేలకు పైన ఉన్న మొత్తమంతా స్వీప్‌ఇన్ ఎఫ్‌డిలోకి వెళ్లి ఎక్కువ వడ్డీ వస్తుంది.

# ఇప్పుడు 9 క్యారెట్ల బంగారంపై కూడా హాల్‌మార్క్..

**ముంబై, జూలై 20:** బంగానికి మన దేశంలో మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే ముందు హాల్‌మార్క్‌ను గమనించడం తప్పనిసరి. ఇప్పుడు 9 క్యారెట్ల బంగారం కూడా హాల్‌మార్కింగ్ పరిధిలోకి వచ్చింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) జులై 2025నుంచి తప్పనిసరి హాల్‌మార్కింగ్ జాబితాలో 9 క్యారెట్లు అంటే 375 పాయింట్ల చక్కని బంగారాన్ని చేర్చింది. ఇది వినియోగ దారులకు మరింత పారదర్శకతను ఇస్తుంది. చౌకైన ఎంపికలలో కూడా నాణ్యతకు హామీ ఇస్తుంది.




ఇప్పటి వరకు 24కెఎఫ్, 24కెఎస్, 23కె, 22కె, 18కె, 14కె గ్రేడ్‌ల వరకు బంగారంపై హాల్‌మార్కింగ్ వర్తించేది. బిఐఎస్ సవరణ తర్వాత ఈ జాబితాలో 9కె కూడా చేర్చింది. 9 క్యారెట్ల హాల్‌మార్కింగ్ నిర్ణయం వినియోగదారులకు చౌకగా, అధునాతన డిజైన్‌లను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇది వజ్రం, రత్నాల ఆభరణాలను మరింత సరసమైనదిగా చేస్తుంది. భారతదేశ ఎగుమతులను కూడా పెంచుతుంది. బంగారు గడియారాలు, పెన్నులు ఇకపై కళాఖండాలు వర్గంలోకి రావని బిఐఎస్ సవరణ స్పష్టం చేస్తుంది. అదే సమయంలో 24కెఎఫ్ లేదా 24కెఎస్ బంగారు నాణేలను మింట్, రిఫైనరీ నుంచి మాత్రమే జారీ చేయవచ్చు.

# రియాల్టీ మార్కెట్‌పై కెకెఆర్ నజర్

**న్యూఢిల్లీ, జూలై 20:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ కెకెఆర్ అండ్ కో ఇంక్ భారతదేశ రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టిసారించింది. అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్లో భారత్‌ను వ్యూహాత్మక పెట్టుబడికి గమ్యస్థానంగా గుర్తించినట్లు కెకెఆర్ తెలిపింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న స్థిరాస్తి రంగంలో పెరుగుతున్న ఆసక్తిని ఇది హైలైట్ చేస్తుంది. ప్రస్తుత అస్థిరతల మధ్య కూడా దేశ ఆర్థిక అభివృద్ధి, విధానాలు, వినియోగదారుల ఆసక్తి మెరుగ్గా ఉందని ఎత్తిచూపుతూ, ఎమర్జింగ్ మార్కెట్లలో భారత్ వ్యూహాత్మకంగా నిలుస్తుందని సంస్థ పేర్కొంది. రూపాయిలో స్వల్ప క్షీణతను కెకెఆర్ అంచనా వేసినప్పటికీ, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపింది. మార్చి 2025 నాటికి ప్రపంచ వ్యాప్తంగా కెకెఆర్ 664 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహిస్తోంది. రియాల్టీ పరంగా చైనాలో కల్లోల పరిస్థితులున్నాయని, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో స్తబ్దత నెలకొందని కంపెనీ చెప్పింది. భారత్‌లో పరిస్థితులు అందు కు భిన్నంగా ఉన్నాయని తెలిపింది. భారత దేశం, జపాన్, ఆగ్నేయాసియాతో సహా ఆసియా రియల్ ఎస్టేట్ మార్కెట్లలో అభివృద్ధికి అవకాశాలను చూస్తున్నామని కెకెఆర్ తాజా సమీక్షలో పేర్కొంది. నిర్మాణాత్మక వృద్ధి, మార్కెట్ ఒడుదు దుకులు కలిసే ఆసియా రియల్ ఎస్టేట్‌ను అధిక రాబడికి అవకాశంగా చూస్తున్నట్లు తెలిపింది. ఇ-కామర్స్ వృద్ధి, డేటా సెంటర్ల విస్తరణ, సప్లై చెయిన్ ఆధునీకరణ వంటి విస్తృత అంశాలకు అనుగుణంగా లాజిస్టిక్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను భారత్‌లో ఆకర్షణీయ విభాగాలుగా గుర్తించినట్లు కూడా పేర్కొంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14